THE ANDHRA PATRIKA, MADRAS.



పంచమ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO.

తెలుగు వెలుగు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

311 530

Regd. No. M. 1118 | సంపుటం 37, సంచిక నెం. 108 | వికృతి సం॥ నిజాషాఢ శు॥ ద్వితీయ సోమవారం 17-7-1950 | విడిప్రతిక వెల 1 అణా.

పండిట్ నెహ్రూ ప్రతిపాదనకు మార్షల్ స్టాలిన్ సమాధానం

'ప్రపంచపరిస్థితి తీవ్రతను రష్యాకు తెలియజెప్పాలి'

కమ్యూనిస్టులకు నాజీలకు తేడాలేదని పశ్చిమరాజ్యాలకు చర్చిల్ హెచ్చరిక

ప్లైమూత్, జులై 15 : 'ప్రపంచ పరిస్థితులు ఎంత తీవ్రంగావుంది రష్యాకు తెలియజెప్పే నిమిత్తం పశ్చిమరాజ్యాలు ఇంకొ కొత్త ప్రయత్నం చెయ్యాలి' అని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ నేడు ఇచ్చట ఉపన్యసిస్తూ అన్నారు.

రష్యాను ప్రస్తుతం పాలిస్తున్నది అధికార వ్యామోహ దూషితులైన కొద్దిమంది దుష్టులు మాత్రమేనని చర్చిల్ ఈ సందర్భంలో అన్నారు. ప్రపంచంలో దురాక్రమణ, ఉపద్రవం వారి విధానాలకు ప్రాణంపలె వున్నదన్నారు.

రెండో ప్రపంచయుద్ధానికి పూర్వం తాను హిట్లరునుగూర్చి ఇచ్చిన హెచ్చరికలను జ్ఞప్తికితెస్తూ, ఇవ్వాళ్ళ తిరిగి తాను అప్పుడు ఆ సందర్భంలో చేసిన హెచ్చరికలనే పునరుద్ఘాటిస్తున్నానని చర్చిల్ అంటూ, కమ్యూనిస్టు ఉపద్రవానికీ, నాజీ ఉపద్రవానికి ఏమీ భేదంలేదని చెప్పారు.

కొరియాలో అమెరికన్లు సాగిస్తున్న పోరాటాన్ని, అచ్చట వారు చూపుతున్న ధైర్యసాహసాలను మెచ్చుకుంటూ, హిట్లరుతో ఏ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆపాలి చామో అదే ఇప్పుడు తిరిగి కొనసాగింపబడుతున్నది అని చర్చిల్ స్పష్టంచేసారు.

కమ్యూనిస్టులకు వెనక బలిష్ఠమైన సైన్యం వున్నదని చర్చిల్ చెప్పారు. చైనాలో వారికి విజయం లభించినఅనంతరం,వారు తమసైన్యాలను టిబెట్ మీదకు నడిపేప్రయత్నం చేస్తున్నారనీ, అందువల్ల పర్షియాకు ముప్పువాటిల్లేఅవకాశం వున్నదని అంటూ, ఈ కమ్యూనిస్టులు యుగోస్లావియానూ నాశనం చెయ్యాలని, ఫిన్‌లాండు, స్వీడనులను భయపెట్టాలని చూస్తున్నారని ఆయన హెచ్చరించారు.

కమ్యూనిస్టులు ఇంతచేస్తున్నా మూడో ప్రపంచయుద్ధం తప్పదని అనుకోవసరం లేదని చర్చిల్ నల్లడిస్తూ, కొలం మాత్రం మనకు అనుకూలంగావున్నదని భావించవద్దని స్పష్టం చేసారు. కొరియాలో ఇప్పుడు ఏవిజరుగుతున్న

2 వ పేజీ చూడుడు

ఆక్రమిత దక్షిణకొరియాలో ఎన్నికలట

లండన్, జులై 16 : దక్షిణ కొరియాలో జయించబడిన ప్రాంతాలలో రాష్ట్రీయ మండల గ్రామ సంఘాలకు ఎన్నికలు జరిపించవలసిందని ఉత్తర కొరియా ఏర్పాటు చేసినదనీ, దీనికొరకై ఒక ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నదనీ తెలుస్తున్న దని రష్యా వార్తాసంస్థ ప్రకటించింది.

మాస్కోలోని భారత రాయబారి ద్వారా ఢిల్లీ చేరిందని వార్త

అలహాబాద్‌లో వున్న నెహ్రూకు విదేశాంగ శాఖ అర్జంట్ బట్వాడా

రష్యన్ ప్రభుత్వం శ్రద్ధాసక్తితో పరిశీలిస్తుందని రాధాకృష్ణ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 16: కొరియా సమస్యపై ప్రధాని నెహ్రూ వ్రాసిన లేఖకు మార్షల్ స్టాలిన్ సమాధానం భారతప్రభుత్వ విదేశాంగ శాఖకు నేడు అందినట్లు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

మాస్కోలోని భారతరాయబారిద్వారా పంపబడిన ఈ లేఖను ప్రస్తుతం అలహాబాదులోవున్న భారతప్రధాని నెహ్రూకు నేడే అందజేస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

నెహ్రూ రేపు కాశీకివెళ్లి ఒకరోజువుండి మంగళవారం ఉదయానికి ఢిల్లీ చేరుతారు.

రాధాకృష్ణన్‌కు గ్రోమికోపిలుపు

మాస్కో, జులై 15 : కొరియా సమస్యను పురస్కరించుకొని పండిట్ నెహ్రూ పంపిన సందేశానికి మార్షల్ స్టాలిన్ ప్రత్యుత్తరం ఇచ్చాడని ఈవేళ రాత్రి ఇక్కడ ప్రకటించబడింది.

ఈవేళ మధ్యాహ్నం 3.30 గం.కు విదేశాంగ కార్యాలయానికి రావలసిందని భారతీయ రాయబారి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌గారికి రష్యా సహాయ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో కబురు పెట్టాడు. రాధాకృష్ణన్‌గారు కార్యాలయానికి వచ్చినమీదట వెంటనే గ్రోమికో ఆయన్ను కలుసుకొని స్టాలిన్ వ్రాసిన ప్రత్యుత్తరాన్ని స్వయంగా ఆయన చేతికిచ్చాడు.

స్టాలిన్ ప్రత్యుత్తరాన్ని న్యూఢిల్లీకి వెన్వెంటనే కేబుల్‌ద్వారా పంపటం అయిందని మాస్కోలోని భారతీయ రాయబార కార్యాలయం ప్రకటించింది.

పండిట్ నెహ్రూ సందేశంగ్రోమికోకు గురువారం రాత్రి అందజేయబడింది.దానికిది సమాధానం.

డా॥ రాధాకృష్ణన్‌గారు ఇంతకు ముందు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ భారతప్రధాని ప్రతిపాదనను ప్రపంచంఅంతా హర్షించిందనీ, రష్యన్ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను శ్రద్ధగా పరిశీలించగలదనే తమ దృఢ విశ్వాసమనీ చెప్పారు.

ప్రతిపాదనపట్ల సంతృప్తి: రాధాకృష్ణ ప్రకటన

స్టాలిన్‌కు పండిట్ నెహ్రూ పంపిన సందేశాన్ని పురస్కరించుకొని వివిధ దేశాలలోను వెలువడిన వ్యాఖ్యానాలు మొత్తంమీద సంతృప్తి జనకంగానే ఉన్నాయని మాస్కోలోని భారతీయ రాయబారి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌గారు ఈవేళ ఇక్కడఅన్నారు.

భారత ప్రభుత్వ ప్రతిపాదనను రష్యన్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందనే నమ్మకం తమకున్నదనీ రాధాకృష్ణన్‌గారు చెప్పారు.

"పండిత నెహ్రూ స్టాలిన్‌కు ఈ సందేశాన్ని పంపినదే తిరవాయిగా,బ్రిటిష్ కార్మిక పక్షసభ్యులు కొందరు, ఇండియా అగ్రరాజ్యాలూ కలిసి సంప్రతింపులు జరపాలనీ, చైనా ప్రజా రిపబ్లిక్‌కు భద్రతామండలిలో ప్రవేశం ఇప్పించే పద్ధతిపై సమస్యా పరిష్కారానికి ప్రయత్నించాలనీ తీర్మానం ప్రతిపాదించటం ప్రోత్సాహకరంగా ఉంది. ఫ్రెంచి పత్రికలు కూడా పండిట్ నెహ్రూ ప్రతిపాదనను ప్రశంసించినై ; ఈ ప్రతిపాదన

2 వ పేజీ చూడుడు

'ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలు సేనను వృద్ధిచేయాలి'

న్యూయార్కు, జులై 15: ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలన్నీ, తమ సైన్యాలను, ఆయుధాలను ఇతోధికంగా పెంచవలసిందని అమెరికా ఆ రాజ్యాలను కోరుతుందని న్యూయార్కు టైమ్సు రాజకీయ విలేఖరి వాషింగ్టన్ నుంచి తన పత్రికకు ఒకవార్తను పంపించాడు.

స్వయంగా అమెరికా తన సైన్యాలను ఆయుధాలను అభివృద్ధి చేసుకుంటూ, ఇతర అట్లాంటిక్ రాజ్యాలకుగూడా ఇతోధికంగా సహాయం చేయాలని జాతీయ భద్రతాసంఘం వారు సిఫార్సుచేసివున్నారని, దానిని ప్రెసిడెంటు ట్రూమన్ ఆమోదించివున్నారని గూడా ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ సమావేశం గూడా ఈ నెలలో జరగాలని అమెరికా నిశ్చయించింది. ఈ నిశ్చయాన్ని వెల్లడి చేస్తూ అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డీన్‌అచిసన్ ఈ సమావేశం జులై 25 వ తేదీ వాడులండన్‌లో జరుగుతుందని ప్రకటించారు.

84 కోట్లమంది ప్రజలపై నేటి రష్యా ఆధ్వర్యం

సోవియెట్ దురాక్రమణ సమీక్ష

న్యూయార్కు, జులై 16 : ప్రపంచంలో వున్న దాదాపు 200 కోట్ల జనాభాలోనూ నూటికి 40 వంతులమంది ప్రజలు ఈ నాడు సోవియెట్ రష్యాకు పాదాక్రాంతులై వున్నారు. క్రెమ్లిన్ బోధనలను శిరసావహిస్తున్నారు. ఇది రష్యా గత పది సంవత్సరాలలో సాధించిన విజయ మేనని చెప్పాలి.

విష ప్రచారం ద్వారానూ, తన బ్రహ్మాండమైన ఆయుధసైనిక బలాలను చూపించి అదిరించి బెదిరించడం ద్వారానూ ప్రస్తుతం రష్యా ఈ నాడు ప్రపంచంలో ఒకకోటి చదరపు మైళ్ళను మించిన భూభాగంపై నిరంకుశాధ్యర్యం చెలాయించగలుగుతున్నది.

ఇవి ప్రపంచంలోని ఇతర భూభాగాలలో వున్న లక్షలాది కమ్యూనిస్టు బలగాన్ని చేర్చి చెబుతున్న అంకెలుకావు. రష్యా ఆధిపత్యం కిందికిపోని దేశాలలో ఇంకా అనేకమంది కమ్యూనిస్టులు లేక పోలేదు.

1939 లో రష్యా జనాభా 17 కోట్ల, 4 లక్షల, 67 వేలు వుండేది. ఆనాడు దాని విస్తీర్ణం 81 లక్షల 73 వేల 550 చదరపు మైళ్లు. 1950 జనపరిమాణం వచ్చేసరికల్లా కమ్యూనిస్టు పరిపాలన క్రిందికి 83 కోట్ల 4 లక్షల, 28 వేలమంది ప్రజలు చేరిపోయారు. కమ్యూనిస్టు ఆక్రమిత భూభాగం ఉత్తర, ఆగ్నేయ, పశ్చిమ దిశలకు మహాప్రవాహంలాగా విస్తరించింది.

సోవియెట్ రష్యా ప్రభుత్వం ఈ దుష్ట దురాక్రమణ విధానాన్ని 1939 అక్టోబరులోనే ప్రారంభించింది. బాల్టిక్ రిపబ్లిక్ రాజ్యాలైన లాట్వియా, లిథువేనియా; ఎస్టోనియాలను బలవంతాన స్వాధీన పరుచుకొని,

(2-వ పేజీ చూడుడు)

పొంగిపొరలిన ఆజీనదికి రాజకోట యువరాజు రక్తాహుతి!

రాజకోట, జులై 15 : ఇంచుమించుగా వంతెనదాకా పొంగిన ఆజీనది మొన్న గురువారంనాడు హఠాత్తుగా ఆరు అడుగులు తగ్గిపోయింది.

రాజకోట యువరాజు తమ చిటికెన వ్రేలి రక్తంబొట్టు కొన్ని ఈ నదికి సమర్పించి, కొబ్బరికాయతోను, చీరతోను ఈ నదిని పూజించిన తరవాత ఈ సంఘటన జరిగింది.

ఇది రాజకోటలో చాలా అనుశ్రుతంగా వస్తున్న ఆచారము. రాజకోట యువరాజు చిటికెన వ్రేలిరక్తపు బొట్టు సమర్పించగానే ఈ నది వరద తగ్గిపోతూ ఉంటుంది.

25 సంవత్సరాలకు పూర్వం ఈ యువరాజు పితామహులొకరు ఈ నది వరద తగ్గించడానికై ఇలాగే రక్తకణాలు సమర్పించారట.

ఫార్మోజా దీవికి అమెరికన్ సప్తమ నౌకాదళ రక్షణ

ట్రూమన్ ఆదేశానుసారంగా ప్రారంభమైనట్లు మెకార్థర్ ప్రకటన

టోకియో, జులై 16 : జనరల్ డగ్లస్ మెకార్థర్ ఈ వేళ ఒక ప్రకటన చేస్తూ ఫార్మోజా సింధుశాఖను అమెరికా సప్తమ నౌకాదళ విమానాలు సంరక్షిస్తున్నాయనీ, ఫార్మోజామీద దండయాత్ర జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోబడుతున్నదనీ ప్రెసిడెంటు ట్రూమన్ జూన్ 27 వ తేదీని చేసిన ప్రకటనను అనుసరించే ఈ చర్య తీసుకోబడినవని అన్నారు. ఈ విషయంలో ఈయన ఇంకా ఇల్లాగ ప్రకటించారు.

"కమ్యూనిజము భద్రతాసంఘపు ఆజ్ఞలను తిరస్కరించినదనీ, అందుచేత అమెరికాసేనల భద్రతకై ఫార్మోజాను సంరక్షించాలనీ అగ్రజులు ఆదేశించారు. ట్రూమను అగ్రజుని ఆదేశానుసారం నేను ఫార్మోజాపై దండయాత్ర జరగకుండా చూడవలసినదని సప్తమ నౌకాదళానికి ఆజ్ఞాపించాను. చైనా భూభాగంపై ఏవిధమైన దండయాత్రలు చెయ్యవద్దని కూడా నేను ఫార్మోజాలోని చైనా ప్రభుత్వానికి ఆజ్ఞాపించాను. సప్తమ నౌకాదళం నేను ఆజ్ఞాపించినట్లే ప్రవర్తిస్తున్నది. చైనా ఫార్మోజా భూభాగాలకు సంబంధంలేని సముద్రంలోనే సప్తమ నౌకాదళం నౌకలు తిరుగుతూవాలనికూడా నేను ఆజ్ఞాపించాను."

స్వీడన్ పాలకవర్గం అమెరికాతో చేరి ప్రాచ్య దేశాలపై యుద్ధానికి సన్నద్ధ మౌతున్నదని సోవియట్ పత్రిక ఆరోపణ

లండన్, జులై 15: స్వీడెన్‌మీద గాని మరే దేశంమీద గాని దురాక్రమణజరిపే ఉద్దేశం రష్యాకులేదని సోవియట్ సైనిక పత్రిక రెడ్ స్టార్ ఈ వేళ వ్రాసినట్లుగా సోవియట్ వార్తాసంస్థ టాస్ ఈ వేళ వెల్లడించింది.

ఈ పత్రిక ఈవిధంగా వ్యాఖ్యానించిందట:— "స్వీడెన్ ఏ దేశంతోను మిలిటరీ ఒడంబడికలు చేసుకోదనీ, అందరితోడ శాంతియుత విధానాన్ని అవలంబిస్తుందనీ, అనేక ఏళ్ళనుంచి స్వీడిష్ పరిపాలకవర్గాలు ప్రచారం చేస్తున్నవి.

ఈ మాటే నిజమైతే, సైనిక సజ్జీకరణ కార్యక్రమంతో ప్రజలను దేశాన్ని వారు ఎంగుకు పీల్చి పిప్పిచేస్తున్నారో బోధపడటం లేదు. అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆదేశాన్ని శిరసావహించి మరో ప్రపంచసంగ్రామానికి స్వీడిష్ పరిపాలకులు సన్నద్ధమవుతున్నారని విస్పష్టం. స్వీడెన్‌లోని మిలిటరీ నియంతలు ప్రాచ్యదేశాలమీద దండయాత్రకై తమ సైన్యాలను సంసిద్ధంచేస్తున్నారు. స్కాండినేవియాలో అమెరికన్లు చేస్తున్న మిలిటరీ ప్లానుకు స్వీడన్ ప్లాన్లు అనుసంధానబడుతున్నాయ్.

అమెరికన్ సేనల పశ్చిమ పార్శ్వంపై ముట్టడికి కమ్యూనిస్టుల యత్నం

మధ్యరంగంలో కుంచాన్‌కు ప్రమాదపరిస్థితి

టోకియో, జులై 16 : ఉ. కొరియా కమ్యూనిస్టుసేనలు, యివాళ, కుంవదీతీరాన అమెరికన్ రక్షణశ్రేణి పడమటి పార్శ్వంపై పు మరలుతున్నవని, జనరల్ మెకార్థర్ ప్రకటించాడు.

కమ్యూనిస్టుసేనలు నాన్నాన్‌కు ఉత్తర, దక్షిణదిశలలో ఉన్న రహదారీమీదుగా పురోగమనం సాగిస్తునే ఉన్నవని, మెకార్థర్ యీ ప్రకటనలో తెలియపర్చాడు.

ఈ రహదారీ కుంవది మలుపుకు సమీపంలోనే ఉన్నది. ఇది టేజాన్‌కు ఉత్తరంగా 20 మైళ్లలోఉన్న కొంగ్జూకు వెళ్లే రహదారి. నాన్నాన్ గూడా, టేజాన్‌కు వైఋతి దిక్కుగా 25 మైళ్లు దూరంలోనే ఉన్నది.

63 వ ఫిరంగిదళాన్ని ఉపసంహరించుకోవలసి వచ్చిందని, మెకార్థర్ తన ప్రకటనలో చెప్పినదాన్ని బట్టిచూస్తే, కుంవది మలుపులో, అవసరమైనంతగా, సైన్యాన్ని ఉంచారియన్లు సమాయత్తపరచగలిగారని భావించవచ్చు.

టేజాన్ ఖాళీ

టేజాన్‌తో రేడియో టెలిఫోన్ సంబంధం యింకా తెగిపోలేదు. పట్టణం చాలా భాగం ఖాళీఅయింది. కొందిశీకులతో వైఋతి ఆగ్నేయంగా కుంచాన్ టేగూలకు వెనక ఉన్న ప్రాంతాలకు వెడుతున్నవి. ఈ ప్రాంతాలలోనే అమెరికన్లు, కొత్తరక్షణ స్థావరాలను నిర్మించుకొంటున్నారు.

24 వ అమెరికన్‌దళము, కుంవదికి దిగువగా, యిక వ్యవధికోసం పోరాడుతూ ఉంటుంది. క్రమంగా వెనకడుగు వేసుకుంటూ యూపంగ్‌కు రావచ్చు. యూపంగం వాయువ్యదిశగా టేజాన్‌కు 45 మైళ్ళ దూరంలో ఉన్నది.

[కొరియా యుద్ధస్థితిపై తొలివార్తలు —3-వ పేజీలో]

ఈ రంగంలో పరిస్థితి యిలాఉండగా, అటు కుంచాన్‌కు ప్రమాదం ముంచుకొని వచ్చేటట్లు కన్పిస్తున్నది. ఇది టేజాన్‌కు, టేగూకు మధ్యఉన్న ప్రధాన రైలురోడ్డు కూడలి. వివిధ రంగాలలో యింతవరకు అనుసరిస్తున్న వ్యూహాలూ చూస్తే, అమెరికన్లను, కొరియా ద్వీపకల్పం ఆగ్నేయపు కొనకు నెట్టి నొక్కివేయాలని కమ్యూనిస్టుల సంకల్పమైనట్లు తెలుస్తున్నది.

కొత్తరాజధాని

దక్షిణకొరియా ప్రభుత్వం టేజాన్‌నదలి వైఋతికు వెళ్ళింది. ఇది టేజాన్‌కుఆగ్నేయంగా 70 మైళ్లదూరంలో ఉన్నది.

ఇక్కడనుంచి విమాన శ్రేయం కూడ ఉన్నది.

కుమ్ దక్షిణతీర రక్షణశ్రేణులనుంచి అమెరికన్ల ఖాళీ

టోకియో, జులై 16 : ఉత్తర కొరియన్ సేనల చక్రబంధ ప్రమాదంలో చిక్కుబడకుండా కుమ్ నది దక్షిణతీర రక్షణశ్రేణుల నుంచి అమెరికన్ సేనలు ఖాళీచేస్తున్నట్టు కనబడుతున్నదని తాజావార్తలు తెలుపుతున్నవి.

దక్షిణ కొరియా తాత్కాలిక రాజధాని టేజాన్‌మీదుగా వీరు వెనకకు మళ్లిపారట.

కొంగ్జూవద్ద కుంవదినిదాటే యత్నంలో ఉత్తరకొరియన్‌లు అపారంగా నష్టపడ్డారని ఒకముస్తాంగ్ విమానచోదకుడు చెప్పాడు. నదికి ఉత్తరంగా, కమ్యూనిస్టులు టాంకులను, సైనికులను దాచిపెట్టి ఉంచిన గ్రామాలన్నింటిని తమ విమానాలు తగులబెడుతున్నవని, ఒకసారిగా పన్నెండు గ్రామాలు తగులబడుతుండడం తాము చూచామని అమెరికన్ సైమానికులు చెబుతున్నారు.

కమ్యూనిస్టుకు అపారనష్టం

జనరల్ మెకార్థర్ ప్రకటన

టోకియో, జులై 16 : అమెరికన్ సేనలు కుంవదీతీర రంగంలో, తమ రక్షణశ్రేణిపై దాడి చేస్తున్న ఉత్తరకొరియా సేనలను, చికాకుపరచి అపారనష్టం కల్గించాయని టోకియోనుండి మెకార్థర్ కార్యాలయం యీ వేళ ప్రకటించింది. దక్షిణపుగట్టున, తాము సెలకొల్పుకొన్న పురోగమన స్థావరాలను, కమ్యూనిస్టుసేనలు యింకా కాపాడుకోగలుగుతున్నవా లేదా అనే విషయం యీ ప్రకటనలో పేర్కొనబడలేదు.

"రెండు అమెరికన్ దళాలకు చెందిన సైనికులు, ఎగురుముట్టడి ప్రారంభించి, దక్షిణపుగట్టున ఉన్నకొరియన్ సేనలునిర్మించుకొన్న పురోగమన స్థావరాలలో రెండింటిని ధ్వంసం చేశారని యీ ప్రకటన నెబుతున్నది.

నదిమీదుగా టాంకులను తెస్తున్న మూడు నావలలో రెండు మంచివే కుబడినవి.

63 వ ఫిరంగిదళము, శత్రువులకు విశేష నష్టం కల్గించినమీదట కొత్తి స్థావరానికి ఉపసంహరింప బడినదని ప్రకటనలో ఉన్నది.

(2 వ పేజీ చూడుడు)

అల్పసంఖ్యాకుల విశ్వాస సాధనకు తొలి కృషి తూర్పు బెంగాలులోనే ప్రారంభం కావలెనని సురవర్ధి

ఢాకా, జులై 15: మైనారిటీలకు విశ్వాసము కలిగించుటకు మన మెక్కడో పని ప్రారంభించవలసియున్నది. తూ. బెంగాలులోనే మనమీ పని ప్రారంభించుకొనవలెను' అని నిఖిల పాకిస్థాన్ అవామీ ముస్లిమ్‌లీగ్ అధ్యక్షుడు హస్సన్ షాహీద్ సుహూర్వర్ధీగారు నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగించుచు యిట్టుట చెప్పిరి.

'ప. బెంగాలులో జరుగుచున్న ప్రచారమువల్ల రాబోవు ఈద్ సమయమునకో లేక బక్రీద్ సమయమునకో తమపై దాడులు జరుగునని యిచ్చటి హిందూజనము భయభ్రాంతులై యున్నారు. ఇందువల్లనే వారు అధిక సంఖ్యాకులుగా వెళ్లిపోవుచున్నారు. మైనారిటీలకు విశ్వాసము కలిగించుటకు మన మిచ్చట కృషి ప్రారంభించుట యిందుకు సమాధానముగా నుండును' అని సుహూర్వర్ధీగారనిరి.

పాకిస్థానువందలి యే పక్షమువారును తూర్పుబెంగాలునుండి హిందువులను తరిమివేయగోరుట లేదని వాస్తవమునకు హిందువులు తమలో నుండవలెనని ముస్లిములు గాఢముగా వాంఛించుచున్నారని అవి భక్త బెంగాలు ప్రధానిగానుండిన సుహూర్వర్ధీగారు చెప్పిరి.

ఢిల్లీ ఒడంబడిక సాఫల్యము ఉభయ ప్రభుత్వముల చిత్తశుద్ధిపైనను, ప్రజల మనస్తత్వముపైనను మూర్చుటకు వారికి గల శక్తిసామర్థ్యములపైనను ఆధారపడియుండునని సుహూర్వర్ధీ గారనిరి.

తూ. బెంగాలు మంత్రివర్గములోనికి కాంగ్రెసు నందలి సవర్ణ హిందువులను తీసికొనవలెనను వాంఛను రద్దయిపోయిన ముస్లిములీగు నుండి ప. బెంగాలు మంత్రివర్గములోనికి ముస్లిములను తీసికొనవలెనను వాంఛను సుహూర్వర్ధీగారు వెలిబుచ్చిరి.

పాకిస్థాన్ ప్రభుత్వ నియంతృత్వధోరణి

సందర్భవశమున సుహూర్వర్ధీగారు పాకిస్థాన్ ప్రభుత్వనియంతృత్వ ధోరణినిగూర్చి ప్రస్తావించిరి. 'శాసనసభలో ప్రతిపక్షవర్గములేదు. రాజ్యాంగపరిషత్ సభ్యులలో విశేషభాగము మంత్రులులేక పార్లమెంటరీ కార్యదర్శులు. సరిహద్దు రాష్ట్రములోను, తూ. బెంగాలులోను ప్రజలస్వేచ్ఛ అణచివేయబడుచున్నది. ఉప ఎన్నికలను జరుపుట లేదు. ఇది నిజమైన ప్రజా సత్తాకంకాదని వేరుగాచెప్పనవసరములేదు. ఈ కారణములచేత అవామీ ముస్లిమ్ లీగు స్థాపన అవసరమగుచున్నది. ఈ సంస్థ ద్వారా ప్రజల కష్టములను ప్రభుత్వమువారికి తెలుపవచ్చును. త్వరలో రాజ్యాంగ విధానమును నిర్మించవలసినదని ప్రేరేపించవచ్చును' అని సుహూర్వర్ధీ గారు చెప్పిరి.

హిందువులును మహమ్మదీయులును సఖ్యభావమునను ఉండుటపాకిస్థాను భారతదేశములకు మానవకోటికంతటికి క్షేమకరమని, లాభదాయకమని సుహూర్వర్ధీగారు చెప్పుచు పాకిస్థానులో హిందువులను, భారతదేశములో ముస్లిములను పరాయివారుగా చూడకుండా చేయుటకును, అనుమానముతో చూడకుండా చేయుటకును తీవ్రకృషి జరుగవలెననిరి. గవర్నర్లు మంత్రులుమాత్రమేగాక యితర అధికారులుగూడ పర్యటనలు గావించి మైనారిటీలకు విశ్వాసము కలిగించవలెననిరి. ప. బెంగాలులో యేమి జరుగుచున్నదను విషయముతో ప్రమేయములేకుండా ఈపని జరుగవలెననిరి. మైనారిటీల దుస్థితిని రాజకీయాధిక్యతకు ఉపయోగించుకొనగూడదని సుహూర్వర్ధీ గారు హెచ్చరించిరి.

ఉభయ దేశములమధ్య సఖ్య భావమును పెంపొందించుటకు ఢాకా పత్రికలు చేయుచున్న కృషిని సుహూర్వర్ధీగారు ప్రశంసించి కలకత్తా పత్రికలుగూడ యిట్లే చేయవలెనని కోరిరి. మైనారిటీలు విపరీతమైన కోర్కెలు కోరరాదనిరి.

రాజాజీకి ఏ ఒక ప్రత్యేక శాఖలేని మంత్రిపదవి

న్యూఢిల్లీ, జులై 15: శ్రీ సి. రాజగోపాలాచారి గారు పార్లుపోలియో (శాఖ) లేని మంత్రి పదవిని స్వీకరించనని నేటిమధ్యాహ్నము మంత్రివర్గ కార్యాలయమువారు ప్రకటన గానించిరి.

ప్రభుత్వ భవన ప్రకటన

ప్రభుత్వ భవనమునుండి నలుపడిన ఒక పత్రికా ప్రకటన యిట్లున్నది. "శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి గారు మంత్రిగా నియమింపబడినట్లు గత మే 16 తేదీన ప్రకటింపబడియుండెను. శ్రీ రాజగోపాలాచారి గారి చేత అగ్రగణ్యుడు డా॥ రాజేంద్రప్రసాదు ఉద్యోగ నిర్వహణమునకు సంబంధించిన ప్రమాణమును, ప్రభుత్వ వ్యవహారములను రహస్యముగా నుంచుటకు సంబంధించి ప్రమాణమును చేయించిరి. నేడు మధ్యాహ్నము 12 గంటలకు ప్రభుత్వ భవనములో జరిగిన ఈ తన్నియమునకు ప్రధాని, ఉపప్రధాని ఇప్పుడు లోనున్న యితరమంత్రులు హాజరైరి.

'మార్కెట్‌లో నూలు కొరత కంట్రోలు ఫలితమే'

నూలువర్తకుల వార్షిక సభలో విమర్శ

మదరాసు, జులై 16: "కంట్రోళ్ల వలన బజారులో నూలు లేకుండా పోయింది. కంట్రోళ్లు తీసివేయుట వలన కంట్రోళ్ల వల్ల వచ్చే దుష్ఫలితములకు మించి ఏమీ సంభవించదు. కేంద్రప్రభుత్వము వారి ఎగుమతి దిగుమతి విధానము వల్ల స్థానిక సప్లయిలు చెడిపోయినవని నిన్న సాయంత్రం పెమెరియల్ హాలులో మదరాసు నూలు వర్తకుల 12 వ వార్షిక సమావేశమునకు అధ్యక్షతవహించిన శ్రీ టి. యన్. కె. గోవింద రాజు చెట్టియార్ చెప్పిరి.

కార్యదర్శి, శ్రీ ప్రాణజీవన్ దాస్ వార్షిక నివేదిక సమర్పించిరి.

శ్రీ గోవింద రాజులు చెట్టియార్ మట్లాడుచు సప్లయిలను పెంచిన గాని ధరలు తగ్గవనిరి. దేశము, విదేశ నూళ్ల ధరలలో చాల వ్యత్యాసము లున్నవి. ప్రభుత్వము వారు నిర్ణయించిన గరిష్టధరలు అమలు జరిగేవి కావు. కంట్రోలు ధరల నిర్ణయము, పంపిణీ విధానము సరిగా లేనందున అవకాశము లున్నా ఉత్పత్తి సరిగా జరుగుట లేదనిరి.

ఈ క్రింది వారు కార్యనిర్వాహకులుగ ఎన్నికైరి.

శ్రీ టి. యన్. కె. గోవింద రాజుల చెట్టియార్ (అధ్యక్షుడు) సి. కన్నయ్య చెట్టియార్ బి. యస్. చిన్నస్వామి అయ్యర్ (ఉపాధ్యక్షులు) ప్రాణజీవన్ దాస్ యస్. పటేలు కార్యదర్శి.

పశ్చిమ రాజ్యాలకు చర్చిల్ హెచ్చరిక

1-వ పేజీ తరువాయి

దో దానివల్ల యుద్ధభయం యెక్కువైంది అని చర్చిల్ చెప్పారు. ఈ సంఘటనతో ప్రపంచ రాజ్యాలన్నింటికి, అసలుస్థితిగతులు ఎట్లావున్నాయో అవగతమైనదని అన్నారు.

మూడు సంవత్సరాలనుంచి ఐక్యరాజ్య సమితి పనిచేస్తున్నది.

ఎప్పటికప్పుడు ఏదో మంచి జరుగుతుందన్న ఆశాభావంతో ఇది ఈ మూడు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నది. అంతా సక్యమైన మార్గాలకు రాగలదన్న ఆశతో, పరిస్థితులను వాటి ఇష్టం వచ్చినట్లు పోనిచ్చింది.

ఈరకమైన విధానానికి ఫలితంగా కొరియాలో కమ్యూనిస్టులకు, ఐక్యరాజ్యసమితికి మధ్య పోరాటం సంప్రాప్తమైంది. అమెరికా ఇక్కడ ఈ దురాక్రమణను ఎదిరించి ధైర్యంగా పోరాడుతున్నది. ఈ పోరాటం అసలు స్వరూపం చెప్పాలంటే హిట్లరుతో జరిపిన పోరాటం తిరిగి ప్రారంభమైనదని అనాలి. ఈ నవస్వాతంత్ర్యం కోసం ఇప్పుడు అమెరికా కొరియాలో దురాక్రమణకు వ్యతిరేకంగా తలపడింది.

స్వతంత్రరాజ్యాలలో అభిప్రాయభేదాలంటూ వుండటం మంచిది కాదని కొద్ది కాలంగా నాకు గట్టినమ్మకం కుదిరింది. ఒక మూలప్రపంచంలో కమ్యూనిస్టు ఉపద్రవం చెక్కు చెదరకుండా వ్యాపిస్తూ వున్నది. క్రెమ్లిన్‌లో కూర్చున్న కమ్యూనిస్టు అధినేతలు ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా తమదురాక్రమణ కార్యక్రమాన్ని కొనసాగించుకు పోతున్నారు. ఒక లెక్కప్రకారం, ఒక పథకం ప్రకారం వారు నడుస్తున్నారు. ఇందులో వారి ఆశయం ఏమిటో మనకు స్పష్టంగా తెలుస్తూనేవుంది. కాని దాన్ని వారు ఎట్లా, ఎప్పుడు అమలు జరుపుతారన్నది మాత్రం మన బుద్ధికి అగోచరంగా కన్పిస్తున్నది. ఈసందర్భంలో పశ్చిమ యూరప్ రాజ్యాల ఐక్యతను ఉద్దేశించి బయలుదేరిన ఉద్యమానికి అనరోధాలు కల్పించడం కార్మికప్రభుత్వం చేయవలసిన పనికాదు. అదీకాక బ్రిటనకు ప్రస్తుతం విదేశాంగమంత్రిగా పని చేస్తున్న వ్యక్తి సామర్థ్యాన్ని గూడా శంకించవలసిన అవసరం కల్గుతున్నది. ఇంతవరకు ఆయన విధానాలను మనం సమర్థిస్తూ వచ్చాము. కాని ఇప్పుడు దేశం అంతరంగిక విషయాలలో ద్విధావిభక్తమై వుంది.

ఐదు సంవత్సరాల క్రింద మన దేశం ఎట్లావుందో వూహించి, ఇప్పటిపరిస్థితులతో పోలిస్తే ఎంతో అంతరం, కనిపిస్తుంది. అంతా ఐక్యంగా వుండవలసిన పరిస్థితులు ఏర్పడినప్పుడు అట్టి ఐక్యభావం కన్పించడం లేదు.

ఇట్లా ఈపరిస్థితి ఎంతకాలమో కొనసాగేంగుకు వీలులేదు. త్వరలోనే కొత్తఎన్నికలు జరగాలి. అవి ఎప్పుడు జరుగుతాయి అన్నది అధికారంలో వున్న పోలిటిక్సుల నివాద ఆధారపడివుంది. అయినా ఇప్పుడు పెద్దపెద్ద శాసనాలు అమలుజరుగ సావకాశం ఈప్రభుత్వానికి లేకుండాపోయినందుకు సంతోషించవలసిందే.

ఇప్పుడు దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి. అందుకు కన్సర్వేటివ్ లంతా కృషిచెయ్యాలి. తక్కిన మితవాదపక్షీయులను కూడకట్టుకు రావాలి.

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్థాన్ ప్రధానుల సమావేశం

జూలై 20 న డిక్సన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 15: ఇండియాలో కాశ్మీర్ మధ్యవర్తిగా పనిచేస్తున్న సర్ ఓవెన్ డిక్సన్ రేపు జూలై 20 న ఇండియా పాకిస్థాన్ ప్రధానమంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తున్నది. ఈ సమావేశములో సర్ ఓవెన్ డిక్సన్ కూడా పాల్గొంటారు. లార్డ్ మౌంట్ బాటెన్ గవర్నర్ జనరల్ గా ఉన్నప్పుడు ఇండియా పాకిస్థాన్ ఒడంబడిక జరిగినప్పుడు ఇండియా పాకిస్థాన్ ప్రధానమంత్రులు కలుసుకొని కాశ్మీర్ సమస్య చర్చించుకున్నారు.

ఈ సారి వీరు సమావేశం అయ్యేటప్పుడు అల్పసంఖ్యాకుల సమస్యలు మొదలైనవి చర్చించగిలరని తెలుస్తున్నది.

'కమ్యూనిస్టు చైనా ప్రాతినిధ్య సమస్యను కొరియాతో ముడిపెట్టడానికి వీల్లేదు'

ఉత్తర కొరియన్లు యుద్ధం విరమిస్తేనే రాయబారాలు సాధ్యమని బ్రిటిష్ విదేశాంగ శాఖోద్యోగి వివరణ

లండన్, జులై 15: ఉత్తర కొరియన్లు యుద్ధాన్ని విరమించి తమ సరిహద్దులోపలికి మరలిపోయిన తర్వాతనే రాయబారాలు ప్రారంభిస్తామనీ, అంతవరకు రాయబారాల మాట ఎత్తటానికి వీల్లేదనీ అమెరికా గనక పట్టుపడితే బ్రిటన్ దానికి తప్పకుండా మద్దతు ఇస్తుందని, బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు ఈవేళ సూచించాడు. దేనికైనా ముందు ఉత్తర కొరియన్లు 38 వ అక్షాంశరేఖ వెనుకకు ఉపసంహరించుకోవాలి; ఇది జరిగినతర్వాతనే మిగతా విషయాలు ఆలోచించటం.

కమ్యూనిస్టు చైనా ప్రాతినిధ్య సమస్యను కొరియా సమస్యతో ముడిపెట్టడానికి వీల్లేదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాడు. "అన్నిటికంటె ముందుగా యుద్ధవిరమణను సాధించాలి" అని అతడు అన్నాడు.

బ్రిటిష్ ప్రధానికి నెహ్రూ లేఖ

లండన్, జులై 15: ఈ వారాంతం బ్రిటిష్ ప్రధానమంత్రి క్లెమెంటు ఆట్లీ ఆస్ట్రేలియా ప్రధానమంత్రి రాబర్ట్ మెంజీస్‌తో కలిసి ఛెకర్స్‌లో మకాము చేస్తున్నందున, భారత ప్రధాని పండిట్ నెహ్రూవద్దనుంచి ఆట్లీ కింత ముందువచ్చిన ఒక సత్యోత్తరాన్ని భారతీయ రాయబార కార్యాలయంవారు ప్రత్యేక వార్తాహరుని చేతికిచ్చి లండన్ నుంచి ఆ 40 మైళ్ళ దూరం నిముషాల మీద ఉరికించాలిసి వచ్చింది.

రష్యన్ అమెరికాలకు పండిట్ నెహ్రూచేసిన ప్రతిపాదనమీద బ్రిటిష్ ప్రభుత్వం ఏవిధంగా అభిప్రాయపడుతోందో వివరిస్తూ ఆట్లీ ఇంతికు పూర్వం పండిట్ నెహ్రూకు లేఖవ్రాశాడనీ, ఆలేఖకు సమాధానంగా పండిట్ నెహ్రూ ఈ ప్రత్యుత్తరంపంపి వుంటాడనీ ఊహించబడుతున్నది. లండన్‌లోని భారతీయ రాయబార కార్యాలయోద్యోగులు ఈవిషయమై సంపూర్ణంగా మౌనంవహించారు. నెహ్రూ ఉత్తరాన్ని చూసుకున్నమీదట ఛెకర్స్‌కువచ్చి తనకు కలుసుకోవలసిందని బ్రిటిష్ ప్రధాని ఒక దేశీతనకు కబురుపెడితే, తిక్కణమే బయలు దేరి వెళ్ళడానికి వీలుగా హైకమిషనర్ కృష్ణమీనన్ గారు ముందుగానే సన్నాహాలు చేసుకుంటున్నారు.

బ్రిటిష్ మంత్రితో అమెరికా రాయబారి చర్చలు

లండన్, జులై 15: బ్రిటిష్ స్టేట్ మంత్రి కెన్నెత్ యంగర్, లండన్‌లోని మాస్కో రాయబారి లూయిస్ డౌగ్లాస్ ఈ వేళ సమావేశమై కొరియా పరిస్థితి గురించీ, భారత ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ప్రతిపాదన గురించీ సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంలో, బ్రిటిషు రాయబారి కెల్లీ విషిన్స్కీతోనడుపుతున్న రాయబారాల విషయంకూడా చర్చకువస్తుంది. విదేశాంగ కార్యాలయాధిపతి సర్ విలియమ్ స్ట్రాంగ్ దూరప్రాచ్యశాఖ అధిపతి డెనింగ్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు.

84 కోట్ల ప్రజలపై రష్యా అధ్వర్యం

(1-వ పేజీ తరువాయి)

వాటిచేత పరస్పర సహాయ ఒప్పందాలకు ఒప్పించడంతోనే ఈ కార్యక్రమం ప్రారంభమైంది. చూస్తూ చూస్తూ వుండగానే రష్యా వాటిని ఇట్టే కబళించివేసి 1940 గ్రీష్మంలో వాటిలో సోవియెట్ రిపబ్లికులను స్థాపించింది. అమెరికా ఈ ఆక్రమణను ఆమోదించనేలేదు. రుమేనియా తన అంతర్భాగమైన బస్సరేబియా మండలాన్ని రష్యాకు ధారాదత్తం చేయవలసివచ్చింది కూడా అప్పుడే. ఉత్తరబుకోవినాకూడా అప్పగించాడు. బెస్సరేబియా ఒకొకప్పుడు రష్యాలో ఒక రాష్ట్రమే.

1945 లో ద్వితీయప్రపంచ సంగ్రామ సమాప్తితో సోవియట్ రష్యా ఫిన్లాండులో కొన్నిభాగాలను, జెకోస్లావేకియాలో, భాగాలను, విస్తీనియాను, పోలెండును, తూర్పు ప్రష్యాను కూడా చేర్చివేసుకున్నది.

హ్యూగైల్ దీవుల ఆక్రమణ, సఖాలిన్ దీవి దక్షిణభాగం యాల్టాఒప్పందానుసారం రష్యాకు సంక్రమించినవి.

1948 ఫిబ్రవరిలో జెకోస్లావాకియా రుమేనియా, హంగరీ, ఆల్బేనియా, బల్గేరియా, తూర్పుజర్మనీ, ఉత్తరకొరియాలలో కమ్యూనిస్టుపరిపాలనా వ్యవస్థలను రష్యన్లు ఏర్పాటు చేసి, తమఉపగ్రహరాజ్య కూటాన్ని ఏర్పాటు చేసుకోగలిగారు. ఆనాడు యుగోస్లావియా కూడా రష్యాఉపగ్రహరాజ్య కూటమిలో ఒకటిగా వున్నదే.

తర్వాత మార్క్సిస్టు సిద్ధాంతాచరణవిషయంలోరష్యాకు మార్షల్ టిటోతో అభ్యర్థానవున్నయుగోస్లావియాకు భేదాభిప్రాయం రావడం, యుగోస్లావియా తప్పుకోవడం జరిగింది.

1950 జనవరి నెల వచ్చేసరికి కమ్యూనిస్టులు మంచూరియాను, 45 కోట్ల జనాభాగల చైనాను వశపరచుకోగలిగారు. ఒక్కఫార్మోజా దీవిమాత్రమే చైనాజాతీయ వాదులకు మిగిలిపోయింది.

ఇండోచైనాలో డా॥ హోచిమిన్ ఒక ప్రభుత్వాన్ని స్థాపించాడు. దీన్ని రష్యా పరిగణించింది. ఫ్రెంచివారు హోచిమిన్ ప్రభుత్వంతోను హోరాహోరీ యుద్ధానికి నికి ఉపక్రమించి అపరిమితమైన సైనిక వ్యయాన్ని భరించవలసివస్తున్నది. ఈ కమ్యూనిస్టు 'అష్టపది' ఇంకా ఎక్కడెక్కడ విజృంభిస్తుందో అని సైనికులరాజకీయవేత్తలు నిరంతరజాగరూకులై వుండవలసివస్తున్నది.

బ్రిటను మలయాలో కమ్యూనిస్టు అరాచక శక్తులపై ప్రత్యక్షయుద్ధమే చేస్తున్నది. అమెరికన్ నౌకాబలం ఫార్మోజాను కాపలా కాస్తున్నది. యూరపులో మార్షల్ టిటో యుగోస్లావియాను ఏకక్షణంలో ఏమి ముసిస్తుందోనని చెయ్యికళ్ళతో కనిపెట్టి చూస్తున్నాడు. బల్గేరియా సరిహద్దులో కమ్యూనిస్టు శిక్షిత సైనికసంరంభం వార్తలు వచ్చిన కొద్దీ యుగోస్లావియాలో స్థితి ఆందోళన కలిగిస్తున్నది. ఇంతేగాక, పర్షియా తన ఉత్తర సరిహద్దు విషయంలో మెళుకువతో ప్రవర్తిస్తున్నది.

యూరప్ ఆసియా ఖండాలలో అనేక విశాలప్రాంతాలపై సోవియెట్ దౌర్జన్య దృక్కులు ప్రసరిస్తున్నవి. క్రెమ్లిన్ ఉత్తర్వు అయితే చాలు కమ్యూనిస్టులు దూకేటట్లున్నారు.

ఈ క్లిష్టస్థితిలో క్రెమ్లిన్ ఈ సారి దెబ్బ ఎక్కడ తీస్తుందో మరి? —గ్లోబ్

యూరపులో స్టాలిన్ పన్నాగాలు

డెయిలీ హెరాల్డ్ వ్యాఖ్య

లండన్, జులై 15: "స్టాలిన్ కొరియాలో పాశ్చాత్యరాజ్యాల దృష్టిని కేంద్రీకరింపజేశాడు. ఈ సమయంలో యూరపులో ఇంకొక ఎత్తుఎత్తాలని చూస్తున్నాడు" అని ఈ వేళ డెయిలీ హెరాల్డు 'బాల్కన్స్' అనే సంపాదకీయంలో వ్రాసినది. ఈ పత్రిక ఈ విషయంలో ఇంకా ఇలాగ అన్నది. "బాల్కను రాష్ట్రాలనుంచివచ్చే వార్తలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి. యుగోస్లావియా గ్రీసులపై కోమన్‌ఫారమ్ ప్రచారం నానాటికి తీవ్రతరం అవుతున్నది. యుగోస్లావియా ట్రూమన్ చర్చిలులకు తొత్తనీ, బల్గేరియా సరిహద్దులను భంగపరుస్తున్నాడనీ, యుగోస్లావియా మైనారిటీలను బాధిస్తున్నదనీ, ఆరోపణలు బయలుదేరుతున్నాయి. ఆల్బేనియా ప్రధాని ఆంగ్లో అమెరికా సామ్రాజ్యవాదుల ఎత్తులను భగ్నపరచాలని తన సైనికులకు హెచ్చరిక చేశాడు. హంగరీ, బల్గేరియా, రుమేనియాల్లో సైనికసంచలనం బాగా ఉన్నదనే వార్తలు వస్తున్నాయి. ఇలాంటివిజరగడం ఒక అలవాటే.

ఆకాశం బాగా అంధకార బంధురంగా ఉన్నది. కోమిన్‌ఫారమ్ ఏదో ఒకసారితో యూరపులో యుద్ధం లేవదీయాలని పన్నాగాలు పన్నుతున్నది." —గ్లోబ్

నెహ్రూ ప్రతిపాదనలకు స్టాలిన్ సమాధానం

(1-వ పేజీ తరువాయి)

వల్ల సంఘర్షణ రంగం పరిమితమయే అవకాశం ఉందని అవన్నీ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డవి. పండిట్ నెహ్రూ సందేశానికి అమెరికా రష్యాల వద్దనుంచి ప్రత్యుత్తరాలు వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం భవిష్యత్కర్తవ్యాన్ని నిర్ణయిస్తుంది. కొరియా సంఘర్షణ విపరీత పర్యవసానాలకు దారితీసేదిగా కనిపిస్తోందనీ, కాబట్టి వెంటనే నిష్పక్షపాతమైన తటస్థ రాజ్యం ఒకటి చెయ్యి చేసుకొని సంఘర్షణను తుదముట్టించడానికి గటిగా ప్రయత్నించడం అవసరమనీ, సార్వజనీనంగా ఒక ఆందోళన బయలుదేరినట్లు కనపడుతోంది."

నెహ్రూ ప్రతిపాదన: అమెరికా పత్రిక వ్యాఖ్య

న్యూయార్కు, జులై 15: మాస్కో వాషింగ్టన్‌లకు పండిట్ నెహ్రూ సందేశాలు పంపటంలో అంతరార్థం ఏమిటి అన్న ధాని మీద న్యూయార్కు పోస్టు ఈ విధంగా వాఖ్యానించింది:

తృతీయ ప్రపంచ సంగ్రామం అనివార్య అనే సిద్ధాంతాన్ని నమ్మనివారిలో పండిట్ నెహ్రూ ఒకడు. ప్రపంచయుద్ధం నివార్యం అనే విశ్వాసంఉండబట్టే, ఐక్యరాజ్యసమితిని బలపరిచి ప్రస్తుత విషమస్థితిని తరించడానికి పండిట్ నెహ్రూ ఈ ఉపాయం యెత్తాడు:

ఐక్యరాజ్య సమితిలో నమ్మకంలేదనే ఈ ప్రతిపాదనను వ్యక్తిగతంగా ఆయన చేయటం జరిగిందని ఎవరైనా వ్యాఖ్యానిస్తే అది చాలా శోచనీయమైన విషయం. అంతకన్న దురభిప్రాయం మరోటి ఉండబోదు. కొరియా యుద్ధాన్ని పరిష్కారం కానివ్వకుండా అరికట్టాలని ఇండియా చేసిన ఈ విజ్ఞప్తిమీదనే మానవజాతి ఆశా నిరాశాలన్నీ ఆధారపడి ఉన్నయ్. భారతప్రభుత్వపు సందేశాన్ని ఒక్కదాన్నీ విడిగా చూసినట్లయితే, నెహ్రూ ఏదో అతీత వ్యక్తిగా కొరియా యుద్ధాన్ని పైన ఉండి పర్యవేక్షిస్తున్న దూరస్థుడుగా మనకు గోచరించవచ్చును. కాని దురాక్రమణను ఖండించి ప్రతిఘటించే విషయంలో తాను ఐక్యరాజ్య సమితితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నానని ఇండియా ముక్తంగానే విస్పష్టపరిచింది.

పండిట్ నెహ్రూ ఇప్పుడు పంపిన ఈ సందేశాలవల్ల ఆఖరి మారిందనటానికి ఎంతమాత్రం అవకాశంలేదు. అయితే మరి ఈ సందేశాలు పంపటంలో అంతరార్థం ఏమిటి? దీనికి సమాధానం అనేక విషయాలతో సమ్మిళితమై ఉంది. ప్రచ్ఛన్నయుద్ధంలో పాల్గొనటానికి పండిట్ నెహ్రూ మొదట్నుంచీ అనిచ్ఛ ప్రదర్శిస్తూనే వస్తున్నాడు. భారత దేశంలో అంతరంగిక పరిస్థితుల ఒత్తిడివల్ల పండిట్ నెహ్రూ ఈ తటస్థ వైఖరి అవలంబించి ఉండవచ్చును; ఏకాకిత్వాన్ని తాట స్థాన్ని కోరేవర్గాలు ప్రపంచంలో సర్వత్ర ఉంటాయి. అందులో కొత్తగా స్వాతంత్ర్యం ఆర్జించిన దేశంలో ఇటువంటి వర్గాలకు ప్రాబల్యం లభించడం ఒక ఆశ్చర్యంలోదికాదు. అదీగాక ఆసియాలో పాశ్చాత్య రాజ్యాలు పెనకటికి చేసిన తప్పిదాలను మనసులో పెట్టుకొని పాశ్చాత్యరాజ్యాలుఅంటే అందుకు స్వతస్సిద్ధంగా కొంత అవిశ్వాసం కలిగిఉండవచ్చును. ఏది ఏమయినా, ఈవింత దుస్థితిలో ఐక్యరాజ్యసమితిని బలపరచాలని నెహ్రూ తాపత్రయపడుతున్నాడన్నమాట నిస్సంశయం."

కుంచాన్‌కు ప్రమాదస్థితి

(1-వ పేజి తరువాయి)

సైనికులను, టాంకులను నదినిదాటిస్తున్న నావలు నాల్గింటిలో మూడింటిని అమెరికనులు ముంచివేశారు. కుంచన్ కొన్ని ప్రాంతాలలో 20 అడుగుల లోతున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో 4 అడుగుల లోతే ఉన్నది. అందువల్ల యీ లోతులేని ప్రదేశాలలో కమ్యూనిస్టులు విశేషంగా సైన్యాన్ని దాటించగలిగారు. నదికి దక్షిణపుగట్టున సర్వసన్నద్ధంగా వున్న అమెరికన్ సేనలు, శత్రువును నదిని దాటనిచ్చారు. 2, 3 వందల శిబిరాలను నెలకొల్పనిచ్చినవి. ఆ మిమ్మట, అమెరికన్ సేనలు, శిఖరాలలోనూ, విమానాల సహాయంతోనూ, ఒక్కుమ్మడిగా దాడిచేసి వీటన్నిటిని తుడిచిపెట్టి శత్రువు నదికి అడ్డంపడి పలాయనమయ్యేట్లు చేశాయి. ఈ సందర్భంలో శత్రువుకు కల్గిననష్టం అపారం. 24 అమెరికన్‌దళం ప్రశంసా పాత్రంగా పని చేస్తున్నది. ఒకవంక కమ్యూనిస్టులపై చావుదెబ్బ తీస్తూ, మరోవంక, అమెరికా సేనలు బలయుతంగా సన్నద్ధమవడానికి తోడ్పడుతున్నది. 88 వ ఫిరంగి దళం శత్రువుకు విపరీతంగా నష్టం కల్గించిన మిమ్మట, కొత్త స్థావరానికి ఉపసంహరింపబడింది.

గుడివాడ సమీపంలో పలుగురు కమ్యూనిస్టుల అరెస్టు

బిళ్ళపాడులో తుపాకులు, చేతి బాంబులు పోలీసుల స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

మచిలీపట్నం, జులై 15: గుడివాడ పోలీసు ఇన్‌స్పెక్టర్ జె. సత్యనారాయణగారు గత రాత్రి, ఆ తాలూకా అల్లీపురంపై దాడిచేసి, 4 రు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. వారి పేర్లు - కొల్లి సూర్యనారాయణ, అన్నే జగన్నాథం, గూడవల్లి బల్లియ్య, వుయ్యూరు నాగయ్య, కైకలూరు తాలూకా కొండంగి, బందరు తాలూకా ఆముదాలపల్లి గ్రామాలలో జరిగిన దాడులు, దోపిడీలలో వీరు పాల్గొన్నట్టు ఆరోపించారు. దోపిడిలో పోయిన వెండి వస్తువులు, బట్టలు కొన్ని దొరికినట్లు తెలిసింది.

గడ్డివామిలో ఆయుధాలు

స్పెషల్ బ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. జె. పద్మనాభన్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావుగార్లు సిబ్బందితో గుడివాడ సమీపంలోని బిళ్ళపాడులో నేడుదయం కొన్ని ఆయుధాలు పట్టుకొన్నారు.

నేడు తెల్లవారకట్ల వారావూరు నవ్విళ్ళసోదాలుజరిపారు. ఉపద్రష్ట అప్పయ్యశాస్త్రి అనే మిరాసీదారుగారి గడ్డివామిలో 2 తుపాకులు, 9 చేతి బాంబులు, 29 రు పాకిస్తుండ్లు, ఒక బస్తాడు ప్రేలుడుపదార్థాలు కనిపించినవని తెలిసింది. ఇవన్నీ గుడివాడ కమ్యూనిస్టుదళంవి అయి వుంటాయనుకొంటున్నారు. గుడివాడ పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

కమ్యూనిస్టు నిర్మూలన చర్యలు

ఆంధ్ర, హైదరాబాద్ ముస్లిముల సహకార ప్రయత్నాలు

ఏలూరు, జులై 14: ఆంధ్రజిల్లాలలోనూ, వాని సరిహద్దునయున్న హైదరాబాదు ప్రాంతంలోనూ జరుగుచున్న కమ్యూనిస్టు చర్యల సరికట్టేందుకు, ఆంధ్ర హైదరాబాదు ప్రాంతాల మహమ్మదీయు లేవిధంగా తోడ్పడగలరో విచారించేనిమిత్తం, హైదరాబాదు జమియత్ ఉల్ ఉలేమా, హైదరాబాదు జాతీయ ముస్లిమ్ సమితులతో సంప్రతించే నిమిత్తం ఆంధ్రప్రాంతీయ జమియత్ ఉల్ ఉలేమా, ఆంధ్రజాతీయ ముస్లిమ్ సమితుల తరఫున రాయబార మొకటి త్వరలో హైదరాబాదు వెళ్ళనున్నదనీ, జనాబ్-ఎం. ఎం. అదోనీగారు దానికి నాయకత్వం వహిస్తారనీ తెలుస్తోంది. (స్వ. వి)

కమ్యూనిస్టులకు శిక్షలు

సర్సాపురం, జులై 18: స్థానిక సబ్ మేజస్ట్రేటు, నిన్న ఈ దిగువ కమ్యూనిస్టులకు క్రిమినల్ లా ఎమెండుమెంటు ఆక్టు క్రింద సెక్షన్ 17 (1) విచారణలపిపి ఒక్కొక్కరికి 6 నెలలు విడిశిక్షలు విధించారు. చెల్లబోయిన పరశురాముడు, కవురు సత్యనారాయణ, గెద్దాడపద్దాలు, గుత్తుల సముద్రుడు, గుబ్బలగాలెబు, చెల్లబోయినజాజులు, అల్లు నారాయణమూర్తి, కొమన హనుమంతరావు వీరవల్లి వెంకట సత్యనారాయణ, పాలపర్తి వంకట నారాయణ, వీరందరినీ రాజమండ్రి సెంట్రలుజైలుకు పంపుచున్నారు.

కమ్యూనిస్టుల సొమ్ము 2 వేల రూ. పోలీసుల వశం

నూర్యాపేట, జులై 12: నూర్యాపేట తాలూకాకు చెందిన రామన్న గూడెం గ్రామంలో బొమ్మిడి చంద్రయ్య అనే అతనివద్ద కమ్యూనిస్టులు రహస్యంగా దాచిన రూ 2000/- లు ఈతాలూకా పోలీసు అధికారులు ఆచూకీతీసి పట్టుకున్నట్లు, చంద్రయ్యను జామీనుపై విడుదలచేసినట్లు విశ్వసనీయులబ్వారా తెలుస్తున్నది. స్వ. వి.

నెల్లూరులో 9 మంది కమ్యూనిస్టులఇళ్ళసోదాలు

పార్టీ తాజా కరపత్రాలు స్వాధీనం

(స్వకీయ విలేఖర

జిల్లా వార్తలు

నర్సారావుపేట

స్థానిక స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు యస్. గురునాథరావుగారికి బదలీయైన సందర్భమున స్థానిక న్యాయవాది సంఘసభ్యులు వారికి అల్పాహారవిందుచేశారు. సబ్‌జడ్జి, ప్రిన్సిపల్, యెడిషనల్ జిల్లామునసబు, డిప్యూటీ కలెక్టరు హెచ్. సాంబమూర్తి, యస్. రంగారావు, యస్. వి. ఆర్. చౌదరి మొదలగువారు పాల్గొన్నారు.

ఈ వూరి పెద్దచెరువు పూడిక తీయించేందుకు స్థానిక పెద్దలవద్ద రూ 21,060/-లు వసూలుచేశారు. సందర్భమున రావిపాటి నేతాజి నాట్యమండలివారు 'నేతాజీ' నాటకము, విజయవాడ నటరాజ సంగీతమండలి వారి భరతనాట్యము ప్రదర్శింపబడినవి.

గుడివాడ

ఈవూరి కాలేజికి కరిపినేని వెంకటకృష్ణయ్య రూ 2000/-, అడుసుమిల్లి వెంకటసుబ్బయ్య రూ 1500/-, అడుసుమిల్లి సత్యనారాయణ రూ 2000/-, పర్వతినేని బసవశంకరరావు రూ 1000/-, పర్వతినేని రామకృష్ణయ్య రు 1000 లు కర్రెడ్ల రామయ్య రూ 2000/-, విరాళం ఇచ్చారు.

స్థానిక మేజస్ట్రేటు యమ్. వి. రాఘవయ్యగారు, పాపుల చట్టముక్రింద తలారి చంద్రరావుకు రూ 4/, బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావుకు రూ 4/-, కూరాళ్ల సోమసుందరమునకు రూ 8/- లు జుల్మానా విధించారు.

చీరాల

స్థానిక డిప్యూటీ తహశీల్దారు కె. లక్ష్మయ్య నాయుడుగారు చిన్నగంజాంలో కొన్నియిండ్లు తనిఖీచేసి 80 బస్తాలవడ్లు, ఈపూరి పాలెం, బోయినవారి పాలెం గ్రామములలో 200 బస్తాల ధాన్యము మొత్తం 280 బస్తాలను సేకరించి చీరాల మిల్లువారికి ఇచ్చారు.

పేండ్రలూకా అనుసతనిపై 4 డ్రామాల సారాయిని ఉంచుకొన్నాడని చీరాల ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు పెట్టినకేసును మేజస్ట్రేటుగారు విచారించి ముద్దాయికి 2 నెలలు కఠినశిక్ష విధించారు.

చెన్నూరు

మంత్రి గోపాలరెడ్డిగారు ఈ వూళ్ళో జూలై 12-న బోర్డుమిడిలుస్కూలు ప్రారంభోత్సవంచేశారు. ఈ స్కూలుకు గుంపెర్ల సుబ్బయ్య శ్రేష్ఠిగారు రూ. 5000/- లు విరాళమిచ్చారు.

నిడుబ్రోలు

స్థానిక పి. యన్. ట్రెయినింగు స్కూలు సీనియర్ విద్యార్థి, గద్దె పున్నయ్యగారికుమార్తె భారతీదేవి(19) గుండూరు గవర్నమెంటు ఆసుపత్రిలో జూలై 13-న చనిపోయింది. స్కూలుఉపాధ్యాయులు విద్యార్థులు సంతాపమును వెల్లడించారు.

మంగళగిరి

ఇక్కడికి 4 మైళ్ల దూరములోనున్న పెనుమాకలో నూతనముగాజిల్లా బోర్డు మిడిల్ స్కూలుస్థాపించారు. పాఠశాలప్రారంభోత్సవమును జిల్లాబోర్డు అధ్యక్షుడు నల్లూరి రాజమను అధ్యక్షుడు లక్ష్మణమూర్తి, రామారావు, ఎడిక్లిగో, సత్యనారాయణగార్లు పంచుకున్నవి విషయమై మాట్లాడారు. రేంజిలో స్కూలు జిల్లాబోర్డు ఎయిడెడ్ గవర్నమెంటుబోర్డు స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు ఆంధ్రకాలేజి అనుమతి బడసి నరసీపట్టణం తిన్నేరెంజి ప్రధానోపాధ్యాయ సంఘము స్థాపించుటకు తీర్మానించారు. శ్రీ యెమ్మూర్తిగారు సంఘమునకు రు 100/- పారితోషికముగా నిచ్చుటకు వాగ్దానం చేశారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణాదేవిపేట కొండ ఎయిడెడ్ స్కూళ్ళ టీచరు మాదేజల్లి నట్టయ్య గారు, సత్యనారాయణగారి సలహా ప్రకారముతో సభ ముగిసింది.

విజయనగరం

పి. ఎల్. ఎస్. రాజు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతను జూలై 8 న స్థానిక మునిసిపల్ మిడిల్ స్కూలులో 4 వ ఫారం ప్రారంభించారు. పురపాలక సంఘ తాత్కాలికాధ్యక్షుడు శ్రీ బి. రామసింగుగారు ప్రారంభోత్సవం జరిపారు.

నిడమర్తి సత్యనారాయణ మూర్తిగారు నిర్మించిన 'ప్రభాత్ టాకీస్' ప్రారంభోత్సవం జూలై 8 న జరిగింది. సుమారు 500 మందికి టీ పార్టీ చేశారు.

ఈ పురపాలక సంఘంవారు ఈ మధ్య సమీపకాలమై గాంధిజీ, రాజేంద్రప్రసాద్‌ల తైలవర్ణ చిత్రాలను కొన్నిలుహాలులో ఆవిష్కరించుటకు, ఒక్కొక్క చిత్రాన్ని రూ. 375/-లకు కొనుటకూ తీర్మానించారు. పురపాలక సంఘం విద్యాలయాలలో విద్యార్థులకు విద్యాప్రాధాన్యంగల చిత్రాలను ప్రదర్శించుటకుగాను ఒక 16. ఎం. ఎం. సినిమా ప్రొజెక్టరును పురపాలక సంఘానికి బహుకరించ దలచినందుకు స్థానిక "మినర్వా టాకీస్" వారిని అభినందిస్తూకూడా తీర్మానించారు.

విజయనగరానికి మంచినీళ్ళ సరఫరా విషయంలో ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అర్థించడాన్కి ఈ మధ్య మద్రాసువెళ్ళిన రాయబార వర్గం కృషిగురించి బి. రామసింగుగారు రిపోర్టు సమర్పించారు.

వెంకటగిరి

మంత్రి కల్లూరి చంద్రమౌళిగారు జూలై 8-న ఈ వూళ్ళో హరిజన బాలికల వసతి గృహ ప్రారంభోత్సవము జరిపారు. బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డి (యం. యల్. ఏ.) గారు అధ్యక్షత వహించారు. తరువాతి మంత్రిగారు బంగారుపేటలో రేడియో - గాంధి విగ్రహస్థాపన తగాదా ప్రదేశమును పరిశీలించారు.

పిమ్మట వెంకటగిరిలో తహశీల్దారు ఎ. కృష్ణమాచారిగారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు.

ఈ వూళ్ళో జూలై 13 న నెల్లూరుజిల్లా బోర్డు అధ్యక్షుడు యన్. చెంచురామానాయుడుగారు గరల్స్ హైస్కూలుకు ప్రారంభోత్సవం జరిపారు. కందుకూరు సుందరమ్మగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షురాలు, నాయుడు, టి. సరోజని, పి. సుబ్రామయ్యనాయుడు, కె. కళ్యాణరావు, ఎ. శంకరశాస్త్రి, కె. పణుమ్మగం (ఎం. ఎల్. ఎ.) గార్లు స్త్రీ విద్యావసక్యతను గురించి ప్రసంగించారు. తర్వాత సభలోనే కె. ఎల్. నారాయణరావు, కె. రామకృష్ణయ్యనాయుడు, కె. మునిరత్నంశెట్టి, పి. నారాయణస్వామిగారు తలా ఒక రూ. 500/-లు, డాక్టర్. పి. సుబ్బారావుగారు రూ. 116/-లు, యిం. తిరువెంగడం నాయుడుగారు రూ. 50/-లు, యస్. మారయ్యగారు రూ. 25/-లు విరాళ మిచ్చారు.

బాలికల ప్రదర్శనములు, కె. రుక్మణమ్మగారి వందనములతో సభ ముగిసింది.

వడ్లరామాపురము

ఈ గ్రామములో, శివభాష్యముగారి అధ్యక్షతన, గ్రామజనసభ జరిపి, నిర్మాణ కార్యక్రమము దీక్షతో కొనసాగించుటకు "గ్రామ సేవా సంఘము"ను స్థాపించడమైనది. దానికి శివభాష్యముగారు అధ్యక్షుడుగ, సి. శివారెడ్డిగారు ఉపాధ్యక్షుడుగ, సి. హెచ్. కేశవరెడ్డి, చెన్నారెడ్డిగార్లు కార్యదర్శులుగ, పి. రామచంద్రారెడ్డిగారు కోశాధికారిగ కె. ఎస్. శేషయ్య, గొల్ల మంతయ్య చిన్న చెంచన్న, కాలిపరు వెంకటస్వామి, నాగోజిరావుగార్లు కార్యవర్గ సభ్యులుగ ఎన్నికయారు. సభలో పి. హెచ్. రామసుబ్బారెడ్డి, జి. సి. గోవిందప్పగార్లు ఉపన్యసించారు. సదరు సకలు రాష్ట్రీ కాంగ్రెసుకుజిల్లాకాంగ్రెసుకుపంపడమైనది.

సూర్యాపేట

ఇటీవల స్థానిక డిప్యూటి పౌరపరిపాలకుడు వెంకటరత్నం నాయుడుగారి అధ్యక్షతన, హైదరాబాద్ ముఖ్యమంత్రి వెల్లోడీగారిచే స్థాపింపబడి, నడుపబడుతున్న సంఘ సేవాసమితి సమావేశం జరిగింది.

అధ్యక్షులు, సంఘ సేవాసమితిని గూర్చి విపులీకరిస్తూ, సూర్యాపేటలో నెలకొల్పబడే సంఘసేవాసమితి, పైదానికి, అనుబంధంగా ఉంటుందనిచెప్పి, దాని నిర్వహణ, నియమ నిబంధనలగూర్చి, విద్యా, ఆరోగ్య, క్షితిగతుల గూర్చి, మాట్లాడారు. చర్చా సంతరంజి. అమృతరెడ్డిగారు అధ్యక్షులుగానూ, జి. రామానుజరావు, వి. బాస్కరరావు, గార్లు ఉపాధ్యక్షులుగానూ, యం. సత్యనారాయణరావుగారు కార్యదర్శిగానూ, మరి 18 మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

హుజూర్‌నగర్

స్థానిక దివ్యజ్ఞాన సమాజసభ్యులు జూలై 11-న సమావేశమై, ఏ. రంగనాథం మొదలియారుగారు ఈ జిల్లాకు గావించిన అపార సేవలను గుర్తిస్తూ వారి మరణమునకు సంతాపము ప్రకటిస్తూ వారి జ్ఞాపకచిహ్నమును సమాజమందిరపు నిర్మాణానికి తీర్మానించారు. మరియు వారిగారు ఈ యిటీవల తిరుపతిలో వ్యాసంగించి యున్నట్లుగా ఇటీవలే కొన్నిలేఖలు కూడా అత్యవసర సమావేశము జరిపి, సంతాపము ప్రకటించారు.

కొరియా యుద్ధంవల్ల బొంబైలో హెచ్చుధరలు

బొంబాయి, జులై 16: గతమాసము కొరియాయుద్ధము ప్రారంభమైనప్పుడు పెరుగనారంభించిన ముఖ్య పదార్థముల ధరలు యుద్ధము యింకను సాగుచుండుటచేత మరింతి హెచ్చినవని బొంబాయి నగరమార్కెట్లకు వెళ్లి ధరలవిషయమై విచారణ గావించిన భారతప్రెస్ ట్రస్టు విలేఖరి తెలుపుచున్నాడు. చాలావస్తువుల దిగుమతిధరలు పెరుగకపోయినప్పటికి స్థానిక అమ్మకపు ధరలు మాత్రము 100 కి 10 నుండి 75 వంతుల వరకు పెరిగినవి. కంట్రోలులేని ఆహార పదార్థముల ధరలు పెరిగినవి. దిగుమతియైన ఆహార పదార్థముల ధరలు 5 నుండి 10 వంతులవరకు పెరిగినవి. కాయధాన్యములు 15 నుండి 40 వంతుల వరకు, ఉర్లగడ్డలు 100 కి 50 వంతులు, సుగంధద్రవ్యములు పెరుగుటకు రెండు నుండి 6 రూపాయలవరకు పెరిగినవి. వర్షాగమనము ఆలస్యమగుటచేత కాయధాన్యముల ధరలు పెరిగినవని రాష్ట్రీయ ప్రభుత్వమువారు చెప్పుచున్నారు. ఇనుము, ఉక్కు ధరలు పెరుగకపోయినప్పటికి గాల్వనైజ్డు పైపుల ధర 100 కి 25 వంతులు పెరిగినవి. యంత్రపనిముట్ల ధర 100 కి 25 వంతులు, కందులు, రంగులు 12½ వంతులనుండి 20 వంతులవరకు పెరిగినవి. లోహములధర, తొలుతో చేసిన వస్తువులధర చాలా పెరిగినవి.

మోటారు కారులధర పెరగకపోయినప్పటికి మోటారు భాగములధర పెరిగినది. యంత్రములకు, ఎలెక్ట్రికల్ సామాన్లకు వ్యవసాయ పనిముట్లకు గిరాకీ అతిశయించినది. నూనెగింజలధరలు హెచ్చినవి. సైకిళ్లు సైకిల్ భాగముల, దిగుమతియైన బొమ్మలుధరలు హెచ్చినవి. ముడిపట్టు ధర హెచ్చినది. ధరల పెరుగుదలకు అరుద్దాగానున్న అధికారులు వాని పెరుగుదలను అరికట్ట ప్రయత్నించుచున్నారు. వాయిదా వ్యాపారములో ఒడుదుడుకు లేమియులేవు.

దూదివ్యాపారానికి లైసెన్సులు

మదరాసు, జులై 16: ఖాయిదా వస్తువుల డైరెక్టరు ఈ క్రింది ప్రకటన చేయుచున్నారు.

దూది కంట్రోలు వుత్తర్వు క్రింద జారీ చేయబడిన లైసెన్సులకు ఆగస్టు 31 తో గడువు తీరిపోతుంది. ఆ తేదీ దరిమిలా దూదివ్యాపారము చేయగోరు వారు ఆగస్టు 31 తేదీలోగ లైసెన్సులను పునరుద్ధరించుకొనవలెను. దరఖాస్తులను నిర్ణీత ఫారములో ట్రజరీలో రు 25 లు చెల్లించినట్లు రసీదు పాతలైసెన్సుతో చేర్చి ఖాయిదా వస్తువుల డైరెక్టరుకు పంపుకోవలెనని పకటించిరి.

చెన్నరాష్ట్రములో ఎడ్ల ధరలు

మదరాసు, జులై 16: చెన్నరాష్ట్రములో జులై 8 వ తేదీన జత ఎడ్ల ధరలు ఈ విధముగా యున్నవి.

విజయనగరం: మొదటి రకం 2 నుండి 4 పళ్ళు చేశినవి రు 800 లు, 4 నుండి 6 పళ్లు చేశినవి రు 850 లు, పూర్తి పళ్లుచేశినవి రు 900 లు, రెండవ రకం, 2 నుండి నాలుగు పళ్లు రు 700 లు, 4 నుండి 6 పళ్లు చేశినవి రు 750 లు పళ్లన్నీ చేశినవి రు 800లు

హిందూపురం, ద్రాక్షారామములనుండి వేదిక లేదు.

ఆరబిక్ కాలేజి మౌల్వీపై దౌర్జన్యం

రాయగుర్గం, జులై 15: స్థానిక అరబిక్ కాలేజి వైస్ ప్రిన్సిపాలు మౌల్వీ అబ్బాస్‌ను నేడు ఈవూరి రైల్వేస్టేషను ప్లాట్‌ఫారం మీద ఇద్దరు ముస్లింలు కొట్టారు. కాలేజి మేనేజిమెంటు విషయంలోగల పూర్వవైరముచే ఇందుకు గతమని అంటున్నారు. (స్వ. వి.)

నిడదవోలు హైస్కూలు హెడ్మాస్టరుకు వీడ్కోలు

నిడదవోలు, జులై 14: స్థానికబోర్డు హైస్కూలు హెడ్మాస్టరు మేడిచర్ల జగన్నాథం అసిస్టెంటు టీచరు వి. వెంకటరామశాస్త్రిగార్లు, పదవీవిరమణచేసే సందర్భంలో పూర్వ విద్యార్థిసంఘం, ప్రస్తుత విద్యార్థులు పురజనులు వారికి ఘనమైన వీడ్కోలు ఇచ్చారు. ఈ సందర్భమున భమిడిపాటి కామేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సన్మానసంఘం తరపున గోపరాజు వెంకటానందంగారు సభికులకు స్వాగతమిచ్చారు. షేక్ మీరా మొహిద్దీన్, అనశింగరాజు సత్యనారాయణగార్లు మేస్టర్లకు వీడ్కోలుపత్రం సమర్పించారు.

మద్దూరి గణేశ్వరం, వారణాసి గంగాధరశాస్త్రి, దేవరకొండ సూర్యనారాయణ, టి. ఎస్. కుటుంబశాస్త్రి, కె. శాంతయ్య, విశాల కోనేశ్వరరావు, కందికొండ భానుమూర్తి, గూడా నరసింహంగారు ప్రభృతులు సభలో పాల్గొన్నారు. అందరూ జగన్నాథంగారిని, భవనిర్మాణమునుగూర్చి కృషిచేయవలసినదిగా కోరారు. అనంతరం అధ్యక్షుడు సన్మానసంఘం తరపున భాగవతములను మరికొన్ని యితర గ్రంథములను వారిరువురికి బహూకరించారు.

జగన్నాథం, వెంకటరామశాస్త్రిగార్లు కృతజ్ఞతలు తెల్పుతూ ఉపన్యసించిన సమాధానమిచ్చారు. కామేశ్వరరావుగారి ప్రసంగానంతరం వెంకటరామశాస్త్రిగారి వందనములతో సభ ముగిసింది. అల్పాహారవిందు జరిగింది.

దక్షిణ కొరియా తాత్కాలిక రాజధాని

టేజాన్‌కు ప్రమాద పరిస్థితి

ఫిరంగి వేటుదూరంలో కమ్యూనిస్టు దళాలచేరిక: విమానాశ్రయంపైగుండ్లు

ధైర్యస్థయిర్యాలతో అమెరికన్ల ప్రతిఘటన

కొరియా యుద్ధరంగం, జులై 15: ఉత్తర కొరియా సేనలు, టెజాన్ నగరానికి ఫిరంగి వేటుదూరంలోకి వచ్చాయని, యీసరికే భారీ ఫిరంగుల తాలూకు కొన్ని గుండ్లు, టెజాన్ విమానాశ్రయంలో పడినవని, యుద్ధరంగంనుంచి యీ రాత్రి అందిన వార్తలద్వారా తెలియవచ్చినట్లు ట్రూమన్ రేడియోప్రెస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అమెరికన్ల ప్రతిఘటన: కమ్యూనిస్టుల పురోగమనం

అమెరికన్ శతఘ్నులు, విమానాలు కురిపించే అగ్నివర్షానికి గురియై విశేషంగా నష్టపడుతున్నప్పటికీ, తమ పురోగమన స్థావరాన్ని ఒకవంక కాపాడుకొంటూ, మరోవంక కమ్యూనిస్టుసేనలు, అనేకచోట్ల కుంనదికి అడ్డంపడి శరవేగంతో సాగివస్తున్నవట. పరిస్థితి చాలా సందిగ్ధంగా ఉన్నది. కుంనది మలుపులో ఇక భయంకర పోరాటం ప్రజ్వలించేటట్లు కన్పిస్తున్నది.

అనేకచోట్ల కుంనదికి అడ్డంపడి శతసహస్రాధికంగా వస్తున్న కమ్యూనిస్టు టాంకులు పదాతిసేనలు, అమెరికన్ సేనలను ఉరిపాశంలో బంధించుటకు భయానకపోరాటం సాగిస్తున్నారు.

టెగాన్‌కు వాయవ్యంనుంచి ఉత్తరదిక్కుగా అర్ధచంద్రాకృతిగా వున్న యుద్ధరంగంలో, మూడుచోట్ల ఉ. కొరియా సేనలు పురోగమన స్థావరాలు నెలకొల్పుకొన్నవి. నది దక్షిణపు గట్టున కమ్యూనిస్టు లేర్పరుచుకొన్న పురోగమస్థావరంపై అమెరికా శతఘ్నులు,విమానాలుయింత తీవ్రంగాకొట్టులు జరిపినప్పటికీ, అది చెక్కుచెదరకుండానే ఉన్నదని, జనరల్ మెకార్థర్ తాజా ప్రకటనలో తెలియజేశాడు.

కుంనది మలుపులో, అమెరికన్ సేనలునిర్మించుకొన్న రక్షణ స్థావరాలపై ప్రక్కవాటుగా దెబ్బతీయాలనే సంకల్పంతో కమ్యూనిస్టులు ప్రచండంగా దాడి ప్రారంభించారు. ఈ ప్రదేశం, టేజాన్‌కు 20 మైళ్ల దూరంలో ఉన్నది.

ఇక్కడ వామపార్శ్వంలో ఉన్న అమెరికన్ సేన యావత్తు కొత్త స్థావరాలకు నెట్టివేయబడిందని, అమెరికన్ సైనికోద్యోగి ఒకరు చెప్పారు. కమ్యూనిస్టు సేనలు విపరీతంగా వత్తిడిచేసి దెబ్బకొడుతున్న నదిమలుపు మధ్యలోఉన్న అమెరికన్ సేనలు నిలవద్రొక్కుకొని యింకా పోరాటం సాగిస్తునే ఉన్నవని యీయన చెప్పారు.

సాన్గ్యావద్ద నెలకొల్పుకొన్న తమ పురోగమన స్థావరాలపై అమెరికన్ శతఘ్నులు భీషణంగా కొట్టులుసాగించినా లక్ష్యంచేయక, కమ్యూనిస్టు సేనలు ట్రక్కులలోనూ, జీపులలోనూ బయలుదేరి దక్షిణాభిముఖంగా తోసుకొనివస్తున్నట్లు యుద్ధరంగంనుంచి వచ్చిన మరికొన్ని వార్తలవల్ల తెలుస్తున్నది. ఉత్తర కొరియన్ సేనలు ఒకవంక అమెరికన్ సేనల పార్శ్వాలపై కమ్ముకొని వస్తుంటే, మరోవంక అమెరికన్ విమానాలు తమకొట్టలానికి ఇచ్ఛాదంగా పైన విహరిస్తూ, కమ్యూనిస్టులపై దెబ్బ తీస్తూనేఉన్నవి.

ప్రధాన యుద్ధరంగానికి కొంచెం పడమరగా, ఉత్తర కొరియన్ ఆరవదళము, ఎదిరి సైన్యాన్ని సమూలంగా తుడిచివేయడానికి బ్రహ్మాండమైన వ్యూహం పన్నుతున్నది. ఈ వ్యూహం ఫలించినట్లయితే, సైరుతి దిక్కునుంచి, యీ దళం టెజాన్ చేరుకోగలదు.

టెజాన్‌కు ఉత్తరంగా 22 మైళ్ళ దూరంలోఉన్న చోంగ్జూనుంచి, కమ్యూనిస్టుసేనలు ముందునసాగి వస్తున్నందున అమెరికన్ సేనలు వెనకడుగు వేశాయి. ఈ సేనలిలా పురోగమించగలిగితే, కుంనది వంపులో అమెరికన్ రక్షణ శ్రేణికి వెనుకవాటుగా టెజాన్ నగరాన్ని చేరుకొంటవి.

మధ్య రంగంలో, దక్షిణ కొరియా సేనలను నెట్టుకొని వస్తున్న కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యం, టెజాన్‌కు ఆగ్నేయంగా 45 మైళ్ల లోవున్న ప్రధాన రైలురోడ్డు కూడలి పట్టణం కుంచాన్‌ను ఆక్రమించుకొనుటే.

ఆందోళనపడ నవసరంలేదు

వివిధ రంగాలలో కమ్యూనిస్టుసేనల పురోగమంవల్ల, అమెరికన్లకు పరిస్థితి యెదురుతిరిగినప్పటికీ, ఆందోళనపడ నవసరంలేదని, జనరల్ మెకార్థర్ టోకియోనుండి ప్రకటించాడు.

ఈ తెల్లవారుఝామున వెలువడిన ప్రకటనలో యిలా ఉన్నది.

"అమెరికన్ శతఘ్నులు విమానాలు తీవ్రంగా జరిపిన కొట్టులకు గురియై విశేషంగా నష్టపడ్డప్పటికీ గూడా, దక్షిణపు గట్టున కమ్యూనిస్టు లేర్పరుచుకొన్న పురోగమ స్థావరం చెక్కుచెదరకుండా ఉన్నది. ప్రస్తుత పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నది. కమ్యూనిస్టుసేనల సంఖ్య ఎంతో తెలియరాలేదు. ఎన్నోచోట్ల తీవ్రగమించవలసివచ్చినప్పటికీ అమెరికన్ సేనల మనస్థైర్యము, ప్రతిఘటనాశక్తి అద్భుతంగా ఉన్నది. కుంనదిని దాటే కమ్యూనిస్టులపై విపరీతంగా దెబ్బకొడుతూ, అమెరికన్ విమానాలు తమ కొట్టలాలకు మంచి అండగారి పనిచేస్తున్నవట. మధ్యరంగంలో, దక్షిణకొరియన్ సేనలు పరిమితంగా కొన్ని ఉన్నత ప్రదేశాలకు తిరోగమింపబడినవి.

తూర్పు రంగంలో టాన్‌గ్యాంగ్ యోంగ్జూ మార్గం వెంబడిగా ఆగ్నేయదిశగా, ఉ. కొరియన్ విదవదళము ముందుకు సాగివస్తూనే ఉన్నది. చోంగ్జూముంగ్యాంగ్ రంగంలో కమ్యూనిస్టుల 15 వ దళం గూడా పురోగమిస్తున్నది. తూర్పురంగంలో కమ్యూనిస్టుసైనిక సంచలనం కొద్ది యెత్తు నేఉన్నా, మిత్రమండలి నాకలు ఉత్తరకొరియా తీరంపై భీషణంగా కొట్టులు చేశాయి. ఈ రంగంలోని కమ్యూనిస్టుసైనికులు, సరిహద్దు రక్షకదళానికి చెందినవారలు."

ఉత్తరకొరియన్లు,కింపోవిమానాశ్రయాన్ని మరమ్మత్తుచేసి, విమాన విధ్వంసకశతఘ్నులను యేర్పాటుచేశారని తెలియవచ్చింది. విమానాశ్రయంలో విమానాలు, సైనికులు కన్పించారట.

అమెరికన్ యుద్ధ విమానాలు, బాంబర్ విమానాలు, శత్రు స్థావరాలపై, రవాణా మార్గాలపై దెబ్బతీస్తూనే ఉన్నవి. కమ్యూనిస్టు, బాంబర్ విమానాలపైనే ఎంచి కొట్టులుచేయడంచూస్తే, బాంబర్లు కమ్యూనిస్టులపై ఎంత గట్టిగా దెబ్బకొడుతున్నదీ గ్రహించవచ్చు.

ఉత్తర కొరియా రేడియో ప్రకటన

అమెరికన్ నాకలు, భారీ శతఘ్నులతో, చుంమిచిన్ పట్టణంపై తీవ్రంగా కొట్టులు జరిపాయని, తత్ఫలితంగా అనేకమంది స్త్రీలు, శిశువులు మరణించారని, ఉత్తర కొరియా రేడియోను ఉదహరిస్తు మాస్కో రేడియో ప్రకటించింది.

8 వేల కమ్యూనిస్టు సేనల హతం

వాషింగ్టన్, జులై 15: మూడు వారాల క్రితం యుద్ధం ప్రారంభమైనది లగాయతు, ఇంతవరకూ ఉత్తర కొరియా సైన్యం లోని 8 లేక 9 వేల మంది సైనికులు హతమవడమో గాయపడడమో సంభవించిందని అమెరికన్ రక్షణ శాఖ ప్రకటించింది.

అమెరికన్లలో 500 మంది నిహతులైనారు. దక్షిణ కొరియా సేనలో ఎంతమంది నష్టపడింది తెలియదు.

ఉత్తర కొరియన్ సైన్యానికి దాదాపు 800 టాంకులు ఉండవచ్చునని రక్షణ శాఖ అంచనా వేసింది. ఇదివరకు అంచనా ప్రకారం, ఉ. కొరియన్లకు 100 రష్యన్ టాంకులే వున్నవని చెప్పింది. అమెరికన్ సైన్యం నష్టపరచిన టాంకులే 100 పైగా ఉండడం వల్ల యిప్పుడీ కొత్త అంచనా వేసి చెప్పింది.

ఉ. కొరియన్లకు 85 టన్నుల ప్రమాణం కంటె యెక్కువ ప్రమాణం గల టాంకులు ఉన్నట్లుసమాచార మేమీ తెలియలేదని అమెరికన్ సైనికోద్యోగి ఒకడన్నాడు.

మాస్కో రేడియో ప్రకటన

లండన్, జూలై 16: ఉత్తర కొరియా సేనలు అన్ని రంగాలలోను విశేషంగా పురోగమించినవని, ఉ. కొరియా సైనిక కార్యాలయ ప్రకటనను ఉదహరిస్తూ మాస్కో రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

"ఉ. కొరియన్ నౌకలు, అమెరికన్ ఫిరంగినౌకపై కొట్టులు జరిపినవి. ఫిరంగినౌక అనేక దెబ్బలుతిని, పొగ తెరను మాటుచేసుకొని తప్పించుకొని పోయింది. ప్రజాసైన్యం జూలై 14 చోంగ్జూరంగంలో శత్రువును పంటాడుతూ పురోగమించి, చోంగ్జూ, చోసాంగ్ యంఘుం అనే పట్టణాలను విముక్తంచేసి అమెరికన్ విమానాలు ఉ. కొరియన్ పట్టణాలనేకంపై దాడి చేసినవి. వాటిలో రెండు బాంబర్ విమానాలు పడగొట్ట బడినవి." అని యీ ప్రకటనలో ఉన్నది.

టెజాన్ ప్రాధాన్యం

కొరియాలో కెల్లా పెద్ద పట్టణాలైన పదింటిలోనూ టెజాన్ ఒకటి. దీని జనాభా యుద్ధానికి పూర్వం 135000, ఒక రాష్ట్రానికి రాజధానిగాను, ఆ ప్రాంతంలోని వ్యాపారానికి పరిశ్రమలకు కేంద్రంగాను ఉన్నది. పట్టణంలో యిండ్లు చాలా భాగం మట్టితో నిర్మింపబడినవి. దాదాపు అన్నియిండ్లకు పైకప్పు గడ్డితో వేయబడింది. జపానువాళ్లు నిర్మించిన ప్రభుత్వభవనాలలో కొన్నిమాత్రం సిమెంటుతో నిర్మింపబడినవి. వీధులు విశాలమైనవి. ఈ పట్టణంలో ముఖ్య పరిశ్రమ కొద్దిఎత్తున బట్టలు నేయడం. పట్టణ పరిసర ప్రాంతాలలో, వరి, పత్తిపంట విశేషంగా ఉన్నది. పట్టణాన్ని కలిసే రోడ్లన్నీ చాలా చిన్నవి. అట్టే మంచివిగావు.

72 గంటల్లోనే అమెరికా కొరియాను ఖాళీచేస్తుంది

హారిస్‌బర్గ్ (పెన్సిల్వేనియా), జూలై 15: "ఇక 72 గంటల్లోనే కొరియానుండి అమెరికన్లు వైదొలగడం సంభవించవచ్చు" అని ప్రజాప్రతినిధి సభలో రిపబ్లికన్ పార్టీ సభ్యుడు జేమ్స్ వాన్‌జన్డ్ అన్నాడు. ఈయన, ప్రజాప్రతినిధిసభ సాయుధబలాల సంఘంలోనూ, అణుశక్తి సంఘంలోనూ సభ్యుడు గూడా. విదేశీ యుద్ధాలలో కాకలుతీరినవారి సమావేశంలో ప్రసంగిస్తూ, యీయన పై విధంగా చెప్పాడు.

"పూసాన్ రేవుపట్టణంలోసంనిలబడిపోరాటం సాగించవలసి రావచ్చు. లేదా కొరియాను ఖాళీచేసి, గతయుద్ధంలో శత్రుసేనలు, తిరిగి నార్మండీలో స్థావరం చిక్కించుకొన్నట్లుగాని మళ్లీ కొరియాలోదిగి స్థావరం చిక్కించుకోవచ్చు." అని అన్నాడు.

ఇటీవల వాషింగ్టన్‌నుంచి తనకుఅందిన సమాచారాన్ని ఆధారంచేసుకొని, యీ విధంగా జోస్యం చెబుతున్నానని వాన్‌జండ్ చెప్పాడు.

కమ్యూనిస్టులు తగినంతబలంతో కుంనదిని దాటగలిగారంటే, మనం కొరియాను ఖాళీ చేయవలసి వస్తుందని క్రితంవారం వాషింగ్టన్‌లో సర్వసామాన్యంగా అంతా అభిప్రాయపడ్డారు" అని అన్నాడు.

పత్రికా విలేఖరుల బహిష్కారం

యునైటెడ్ ప్రెస్, అసోసియేటెడ్ ప్రెస్, వార్తాసంస్థలకు చెందిన యిద్దరు విలేఖరులను కొరియానుండి బహిష్కరిస్తు జనరల్ మెకార్థర్ ఉత్తర్వు చేశాడు. వీరు యిటీవలే జపానుకు వెళ్లారు. అక్కడనుండి తిరిగి కొరియారాకుండా చేయడానికి యీ ఉత్తర్వు చేయబడింది.

యునైటెడ్ ప్రెస్ విలేఖరిపంపువార్తలు, శత్రువులకు సహాయపడేటట్లుగా అమెరికన్ సైన్యంనైతి అధ్వాన్నంగా వర్ణించేటట్లుగాను ఉండడం వల్లనే, ఆయనపై యీ ఆజ్ఞ విధింపబడింది.

అమెరికన్ సైన్యాలకు తీర్పుదు క్రమశిక్షణ శూన్యం

చికాగోట్రిబ్యూన్ విమర్శ

కొరియారంగం, జులై 15: "కొరియా యుద్ధంలో 8 వ అమెరికన్ డివిజన్ సైనికులు కమ్యూనిస్టుల చేతుల్లో దెబ్బతినడం చూస్తే, శాంతికాలంలో, వాళ్ళకిచ్చే తర్ఫీదులో పెద్దలోపంఉండి ఉండాలని పరిశీలకులు భావిస్తున్నారు" అనిచికాగోట్రిబ్యూన్ విలేఖరి వ్రాశారు.

ఇప్పటికిసంవత్సరంపైగా జపానులోశిక్షణ యిస్తున్నట్లు కన్పిస్తున్నది. అయినా యుద్ధంలో ప్రవేశించవలసినవచ్చేసరికి. ఎక్కడలేని కంగారుభయం సైనికులకు ఆవహిస్తున్నది. చాలామంది శత్రుశతఘ్ని కాల్పులకు, మిత్రరాజ్యాల శతఘ్ని కాల్పులకు తేడాకనిపెట్టలేకుండా ఉన్నారు. క్రమశిక్షణ చాలా హీనంగా ఉన్నది.

"ద్వితీయప్రపంచ సంగ్రామంలో పోరాడిన అమెరికన్ సైనికులకు, యిప్పుడు కొరియాలో పోరాడుతున్న యువసైనికులకు ఎక్కడా పోలికలేదు. పారిపోవడానికి ఎప్పుడు అవకాశం దొరకుతుందా, ఎవరు తమపై సానుభూతి చూపుతారా అని నిరీక్షిస్తు ఉంటారు. జూనియర్ సైనికోద్యోగులు సైనికులకంటె గూడా అన్యాయం. జపాను క్లబ్బుల్లో జల్సాగా గడిపిన, యీ ఉద్యోగులు తమ సైనికుల్లో భయాన్ని పురికొల్పారు. కొంతమంది ఉద్యోగులు శతఘ్ని కాల్పులకు జడిసి పారిపోగా, వారిని ఉద్యోగాలనుండి తీసివేయడమైంది. ఎప్పుడు ఎంత త్వరగా జపానుకు పోగలుగుతాను అన్నదే వీళ్ళందరీ ఆలోచన. తజూనియర్ ఆఫీసర్లు, సైనికులు యిలా భయపడిపోవడంచేతి రెజిమెంట్, పటాలం సేనానులపని చాలా యిరుకున పడింది. ఒక కర్నల్ "నిన్నరోజంతా తాను తన పటాలంతో చిక్కుబడిపోయానని, తాను జాజరుగా లేకపోతే తన సైనికులు చాలా భయంతోపణికిపోతున్నారు; అని అన్నాడు.

కమ్యూనిస్టు సిద్ధాంతాలనూ- రిపోసీనందువల్ల ఉత్తర కొరియన

విద్యాసంస్థలు: కులంవారి నిష్పత్తి

హైకోర్టు ఫుల్ బెంచి విచారణ

మదరాసు, జులై 15: వైద్య విద్యా కళాశాలలందు విద్యార్థులను చేర్చుకొనుటకు కుల తత్వపు జి. ఒ. అనుసరింపకుండ చేయమని యిద్దరు విద్యార్థులు దాఖలు చేసిన దావా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యా ఎ. వి. విశ్వనాథ శాస్త్రి, న్యా॥ ఎస్. పోమసుందరం గార్లు జులయి 18 వ తే॥ న విచారింతురు. అల్లాడి కృష్ణ స్వామయ్య గారు ఒక విద్యార్థి తరఫున వాదం చెదరు.

భవనాలకై కళాశాలలనుంచి దరఖాస్తులు

చెన్నపట్నం, జులై 14: కళాశాలల వారు, బ్యాంకులూ, హాస్టల్సుకు, ఇతర ఉద్యోగుల సౌకర్యములకు తమకు భూమిని ఇచ్చించవలసినదిగా ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుకొన్నారనియు, గృహ నిర్మాణముల నిమిత్తము ఏర్పరచిన కోటి నిధినుంచి ఇచ్చుటకు వీలులేదనియు గృహనిర్మాణ మంత్రి నీలం సంజీవరెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి.

ప్రభుత్వోద్యోగుల నివాసము నిర్మాణమునకు ప్రభుత్వ యోచనలో ఉన్నదనియు, ఢిల్లీలో కేంద్రప్రభుత్వ గృహనిర్మాణ పథకఫలితములను మద్రాసు ప్రభుత్వంవారు పరించుచున్నారనియు మంత్రిగారు నుడిపిరి.

శ్రీ వారణాసి కృష్ణమూర్తిగారి గౌరవార్థం విందు

చెన్నపట్నం, జులై 14: ఆంధ్రబ్యాంకు జనరల్ మేనేజరుగా చాలాకాలము పనిచేసి బ్యాంకుశాఖలను వ్యాపారమ్ము విస్తృతమొనర్చుటకు కృషిచేసిన శ్రీ వారణాసి కృష్ణమూర్తిగారు రిజర్వుబ్యాంకు బ్యాంకు వ్యవహారము డెప్టీ ఛీఫ్ ఆఫీసరుగా నియమింపబడిన సందర్భమున నిన్న సాయంత్రము అతిథేయ వర్గము వారు ఉడ్ల్యాండ్సులో అల్పాహార విందు గావించిరి. విందునకు ప్రధాన న్యాయమూర్తి గౌ॥ రాజమన్నారు, న్యాయమూర్తులు ప్రత్తిపాటి సత్యనారాయణ, చంద్రారెడ్డి గారలు, పత్రికాధిపతులు, న్యాయవాదులు, వ్యాపారస్థులు పలువురు విందున కరుదెంచిరి. విందు అనంతరము వారణాశి వెంకటాచలం గారు అతిథులకు స్వాగతమిచ్చుచు, కృష్ణమూర్తిగారి ఎడల ఆదరము వెల్లడించుటకిందరు ప్రముఖులు అరుదెంచినందుకు కృతజ్ఞత తెలుపుచూ, కృష్ణమూర్తి ఇంకను ఉన్నతపదవులు అలంకరించవలెనని ఆశించుచున్నామనిరి.

శ్రీ వారణాశి కృష్ణమూర్తిగారు ఉచితరీతిన సమాధాన మిచ్చుచూ తమకు పిడ్కోలాసంగు సందర్భమున ఇందరు మిత్రుల కలుసుకొనుట భాగ్యము లభించినందుకు కృతజ్ఞత తెలిపిరి. తమతోపాటు మిత్రుల శుభాకాంక్షలు గొనిపోవుదున్నామనిరి.

మజూరీల చట్టపరిపాలనా నివేదిక

మదరాసు, జులై 14: మజూరీలు చెల్లింపు చట్టపరిపాలనా నివేదికలో 1949లో 10నుండి 19 మంది పనిచేసే పెద్దఫాక్టరీలు, ట్రాంవేలు బస్ సర్వీసులు, తోటలకు వర్తించునని ప్రభుత్వమువారు ప్రకటించిరి.

ఈచట్టముక్రింద వచ్చే 5,598 ఫ్యాక్టరీలకు వార్షికరిటర్న్లు పారములుపంపిరి, నివేదికసంవత్సరములో 5432 ఫాక్టరీలు పనిచేసెను. గాని 4504 ఫాక్టరీలుమాత్రము నివేదిక ఫారములను వాపసుపంపినవి. సంవత్సరములో 166ఫాక్టరీలు పనిచేయలేదు. 928 ఫాక్టరీలు రిటర్నులు పంపలేదు.

రిటర్నులుపంపిన అన్నిఫాక్టరీలలో మొత్తము 303,206 మందిన్ని ఇతర పరిశ్రమలలో 3989 పనిచేయుచుండిరి. ఈ పరిశ్రమలలో మినహాయింపులు పోగా మొత్తము రు 18, 68, 54, 309ల మజూరీలు చెల్లించిరి

బస్సులు, ట్రాంవేలు రు 31,84,750 లు చెల్లించెను. ఫాక్టరీలలో సగటున కార్మికునికి రు 51 – 5 – 9 ట్రాంవేబస్సులలో సగటున రు66– 8 –0 గిట్టెను.

మొత్తం 45 ప్రాసిక్యూషనులుజరుగుచున్నవనిని వేదికలో ప్రకటించిరి.

కోర్టు ముందర కత్తిపోటు

ఎగ్మూరు మేజిస్ట్రేటు కోర్టునకు పోవుచూ ఒక కేసులో ఫిర్యాదియగు మురుగేశం ముద్దాయి యగు చొక్కను అను వానిని పోలీసు కమిషనరు ఆఫీసు ఎదుట కత్తితో పొడిచి, కత్తి ఐసు ఫాక్టరీలో పారవేసి పారిపోయినట్లు ఫిర్యాదు చేయబడెను. చొక్కన్ను ఆస్పత్రిలో చేర్చబడెను.

కే॥ శే॥ శేషాద్రిశర్మగారు

చంద్రమౌళిగారి సంతాపం

స్థానికశాఖామాత్యులు కట్టూరి చంద్రమౌళిగారు ఆంధ్రపత్రికకు ఇటులు తెలుపుచున్నారు: శ్రీ శేషాద్రిశర్మ గారి పాండిత్యాన్ని గాని, వారి కావ్య ప్రతిభను గాని గురించి ఆంధ్రలోకమునకు ప్రత్యేకము మనము విశేషపరిచయములనివ్వ అగత్యములేదు. ఆంధ్ర సాహిత్యములోకానికి వారు చిరస్మరణీయులని చెప్పవచ్చును. మన ప్రాచీన సంస్కృతీ, సాంఘికతల నిజస్వరూపమును వారి గ్రంథములందు పదే పదే నొక్కి వక్కాణించినారు. అట్టివారి మరణము ఆంధ్రసాహిత్యానికి అపూరణీయమైన నష్టమని పేర్కొనుటకు సందేహింపవలసిన పనిగా నున్నదనుటలేదు.

వారి అస్థికలు శాంతికలుగుగాక! వారి కుటుంబానికి వారసులకు ఆత్మస్థైర్యమును నిత్యశాంతిని తెలుపుచున్నాను.

శాసనసభ కాంగ్రెసు పార్టీ

ఆగస్టు సమావేశం

మదరాసు, జులై. 15: మదరాసు శాసనసభ కాంగ్రెసుపార్టీ ప్రత్యేక సమావేశం ఆగస్టు 1 వ తేదీ మంగళవారం సా 5 గం. రాజాజీ హాలులో జరుగును. కేంద్ర శాసనసభిలో యేర్పడిన 3 ఖాళీ స్థానములకు అభ్యర్థులను ఎంచుట జరుగును. నామినేషనులు జూలయి 30 తే. లోగా ప్రతిరోజు 11–5గం మధ్య దాఖలు చేయవచ్చును. ఆ సభకు తమిళ, ఆంధ్ర కేరళ కర్నాట కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు ఆహ్వానింపబడిరి.

ఆ తరువాత పార్టీ సాధారణ సభలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబడు చట్టములు చర్చింపబడును.

కమ్యూనిష్టు డిటెన్యూవిడుదల

చెన్నపట్నం, జులై 15: కమ్యూనిష్టు పార్టీతో సర్వసంబంధము త్రెంచుకొనుచునట్లు వాగ్దానంచేసిన కారణముగా కమ్యూనిష్టు డిటెన్యూ పరదూరి హనుమంతరావును విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తరవు చేసినది.

కల్లు కేసులు

ముగ్గురుస్త్రీలు ఒకపురుషుడు ఆర్కాటు నుండి బస్సులో దిగి ఒంటెద్దుబండిలో తిరువళిక్కేణి పోవుచుండగ పోలీసులు బండి నిలిపి, వారి ట్రంకులోనున్న 280 డ్రాముల సారాయి పట్టుకొని వారిని అరెస్టుచేసిరి.

నిన్న తిరువలంగాడునుండి ఒక స్త్రీ 2 పురుషులు సీసాలు నడ్డికి చుట్టుకొని సారాయి తెస్తుండగ పోలీసులు అరెస్టు చేసిరి.

రాష్ట్రంలో మద్య నిషేధం

(o)

ఏప్రిల్ నెల నివేదిక

మదరాసు, జులై 14: రాష్ట్రములో ఏప్రియల్ నెలలో మొత్తము 6844 కేసులు పట్టుకొన బడినవని ప్రభుత్వము నేడొక ప్రకటన చేసెను.

గడచిన మాసము కన్న నేరములు తగ్గినా ఏప్రియల్‌లో అంతకు పూర్వము కన్న ఎక్కువగానే యున్నవి. చాలా జిల్లాలలో కేసులు తగ్గినా కర్నూలు, ఉ. ఆర్కాటు, నెల్లూరు, ద. కనరా, కృష్ణా, మదరాసు, చెంగల్‌పట్, తిరునేల్వేలి, జిల్లాలలో నేరముల సంఖ్య పెరిగింది. గుంటూరు జిల్లాలో నేరముల సంఖ్య 638 నుండి 417 కి తగ్గుటకు జిల్లాలోని పోలీసు లందరు కమ్యూనిష్టు దాడులలో నిమగ్నులై యుండుట కారణముగ చెప్పబడు చున్నది. కల్లు గీతగాండ్రకు ఇచ్చినవలె సెన్సులు దుర్వినియోగం ఎక్కువ గానే యున్నది.

మొత్తము కేసులలో 2502 దొంగ వంటకు సంబంధించినవిగ యున్నవి.

ఈ నెలలో 838 దొంగ గీతకు సంబంధించి కేసులు నమోదు అయినవి. గీత తరుణము అవుటవలన గతమాసంకన్న కేసుల సంఖ్య పెరిగెను.

హైద్రాబాద్ సరిహద్దులలో సాయుధ పోలీసు దళము యున్నందున దొంగతనముగ సారాయి చేరవేత అదుపులోకి వచ్చింది. సరిహద్దులలో కాపలా కట్టుదిట్టముగ యున్నది.

నివేదిక కాలములో జిల్లాలలో 11 చెల్లం పుత్పత్తి సహకారసంఘములు ఏర్పాటుచేయబడినవి. చెలం సంఘములు రు 18 లక్షల 52 వేల విలువగల 4 లక్షల 70 వేల మణుగుల చెల్లమును తయారుచేశినవి. 470 మందికి మాజీ గీతగాండ్రకు మేలుదికము చెల్లం పుత్పత్తి విధానములో శిక్షణ ఇచ్చిరి.

ఈ నెలలో జిల్లాలలో పది గ్రామ సంఘములు కొత్తగ ఏర్పరచబడెను. ఇంతవరకు 13, 129 సంఘములు ఏర్పాటు అయ్యెను.

జిల్లాలలో గ్రామాలలో ఈ నెలలో 20 టీ షాపులు తెరవబడెను. గ్రామాలలో పంచిన 2290 హుండీ పెట్టెలలో రు 39, 940 లు దాచుకొనిరని. ప్రభుత్వము నివేదికలో ప్రకటించెను.

జిల్లాలలో పెట్రోలుసప్లయి

మదరాసు, జులై 15: జిల్లాలందు మోటారు బండ్లకు జులయినుండి మూడు మాసాల వరకు యిచ్చే పెట్రోలు జేసికు కూపనులు ముందుగా యివ్వకపోయినా సప్లిమెంటరీ రేషను (అదనపు) కూపన్లు సెలవారీగాకాక ఒకేమారు యివ్వవచ్చునని పెట్రోలు రేషనింగు ఆఫీసరు ఉత్తరువు చేసిరి. జేసికు కూపనులు గవర్నమెంటు ప్రెసునుండి జిల్లాలకు పోవుట ఆలస్యమగుచున్నదని తెలియుచున్నది.

ఉత్తర ఆర్కాడు, ద. ఆర్కాడు, చిత్తూరు, నెల్లూరు జిల్లాలందు పెట్రోలు రేషను 15% కొరత జులయి 1 నుండి తీసివేయబడెను. ఇతర జిల్లాలలో కొరత 15% నుండి 5% వరకు తగ్గించబడెను.

పైన్నాల్గు జిల్లాలలో లారీలకు సరకు వెళాటారులకు 50% ఆదనంగా పెట్రోలు ఒసంగబడెను. ఇతర జిల్లాలలో కోత తగ్గించబడెను.

రాజమాత ఇంట్లో ప్రవేశించిన దొంగకు 8 ఏండ్ల శిక్ష

లండన్ జులై 13: రాజమాతయైన మేరీ రాణి ఇంట్లో దొంగతనానికి ప్రవేశించిన యువకునికి 8 ఏండ్ల కారాగార శిక్ష విధించబడింది.

జూలై 23 వ తేదీన చెన్నపట్నానికి శ్రీ పాటిల్ రాక ఏర్పాట్లు

చెన్నపట్నం, జులై 15: ఆంధ్రదేశ కాంగ్రెసు పంచాయతీల తగాదాల పరిష్కర్త ఎస్. కె. పాటిల్ గారు ఇప్పటి ఏర్పాటు ప్రకారము జూలై 23–25 తేదీల మధ్య మదరాసుకు రాగలరు. పాటిల్ గారు మద్రాసులోనే మకాము చేసి వ్యవహారమును పరిష్కరింతురు. ప్రభుత్వ అతిథిగృహములో బసచేయుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఒక వారం రోజులు వారు మద్రాసులోనే ఉండవచ్చును. మొదట్లో అఖిల భారత కాంగ్రెసు సంఘంవారు నియమించిన రిటర్నింగ్ ఆఫీసర్లే పని చూసుకొందురని తెలియుచున్నది.

రాష్ట్ర కాంగ్రెసుకు ఎన్నికలు పూరి అగువరకు, ఎన్నికల వ్యవహారకాండతో ఎట్టి సంబంధమూ ఉండదనియూ, అవసరమైన యావత్తు సిబ్బందినీ పాటిల్ గారే నియమించుకొందురనియు తెలియుచున్నది.

ఏ ఎన్నికను రద్దుచేయుటకుగాని, లేదా సక్రమమని చెప్పుటకుగాని, ఎన్నికలను జరిపించుటకుగాని సర్వాధికారములతో పాటిల్ గారు వచ్చుచున్నారు.

తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ నాడార్, అల్లూరి సత్యనారాయణరాజు, తిరుపతిరాయ, బ్రహ్మానంద రెడ్డిగారలు నేడు విమానంలో ఢిల్లీనుంచి వచ్చిరి.

పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గముల ఏర్పాటు జాబితా సందర్భమున రాష్ట్ర కాంగ్రెసు ఉద్యోగి చేసిన కృత్యమును, మద్రాసు ఓటర్ల జాబితాల గల్లంతునుగూర్చి ఎల్. ఎన్. కాళికోగారు తీవ్రముగా వ్రాయుమూ వర్కింగ్ కమిటివారి సందర్భమున తీవ్ర చర్య గైకొనవలెనని సూచించిరని తెలియుచున్నది.

గుంటూరు జిల్లాలో రాష్ట్ర కాంగ్రెసువారు రెండు లక్షల సభ్యులను, జిల్లా కాంగ్రెసువారు రెండు లక్షల సభ్యులను చేర్పించి ఉండిరి. అ. భా. ఉద్యోగి చక్రవర్తిగారు రాష్ట్ర కాంగ్రెసువారు కొంతవరకు అసలు ఫారములను ఇవ్వలేక పోయిరని అ. భా. కాంగ్రెసుకు నివేదిక పంపిరి. రాష్ట్రకాంగ్రెసువారు తమ దరఖాస్తులు పోయినవని పోలీసు రిపోర్టు ఇవ్వగా ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు. చక్రవర్తిగారి వాజ్మూలమును గూడా పోలీసులు పుచ్చుకొన్నటుల తెలియుచున్నది.

పాటిల్ గారి సంప్రదింపులు

శ్రీ పాటిల్ గారిని ఢిల్లీలో రంగాగారు, వారి బృందము దర్శించి సంప్రదించినటుల తెలియుచున్నది. పాటిల్ గారు కాంగ్రెస్ అధ్యక్షులు పట్టాభిసీతారామయ్యగారితోను, కార్యదర్శికళా వెంకట్రావుగారినిసందర్శించి సంప్రదింపులు జరిపిరి. కళా వెంకట్రావుగారు 22 ఉదయం మదరాసు వచ్చెదరు. పాటిల్ గారు 23 ఉదయం, తప్పితే 24 ఉదయం మద్రాసు వచ్చెదరు.

రాష్ట్రంలో శనగపంట తగ్గుదల

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, జులై 15: మదరాసు రాజ్యములో 1949/50 సం॥ ము లో 95 వేల యకరములలో శనగపంట వేశారని ప్రభుత్వము వారు పంట నివేదిక ప్రకటించిరి. ఈ పంట నిరుటికన్న 7. 4% తగ్గింది. అయిదు సం॥ ముల సగటుకు 19. 8% పెరిగింది. ఈ సంవత్సరం 19 వేల టన్నులు అంచనా వేశిరి. ఇది నిరుటికన్న 7. 8% తక్కువని ప్రభుత్వ నివేదిక తెలుపుచున్నది.

ధాన్య సేకరణలో తగ్గుదల

చెన్నపట్నం జులై 14: చెన్నరాజధానిలో 8–7–50 వ తేదీతో ముగిసిన వారంలో ధాన్య సేకరణ 9595 టన్నులు మాత్రమే జరిగినది. ఇది వెనుకటి వారంలో సేకరింపబడిన మొత్తం కంటే 1897 టన్నులు తక్కువ. తూ॥ గోదావరిలో 1199 (2265) పశ్చిమ గోదావరిలో 3534 (3384) గుంటూరు 482 (652) కృష్ణ 439 (382) నెల్లూరు 648 (719) తంజావూరు 939 (1235) టన్నుల ధాన్యం సేకరణ అయినది. బ్రాకెట్లలోని అంకెలు తత్పూర్వవారంలో సేకరణ అయిన మొత్తాలు.

రాజధాని మొత్తం మీద జులై 8 వ తేదీని 158580 టన్నుల ధాన్యం నిలవ యుండెను. అంతకు ముందు వారంలో 165259 టన్నులు యుండినవి. చెన్నపురిలో జులై 13 వ తేదీని 10750 టన్నుల బియ్యం నిలవ యున్నది. ఇది 34 రోజులకు సరిపోవును.

మంత్రసాని శిక్షణ

హెల్తువిజిటరుల శిక్షణతరగతిలో 2½ సం॥ లుయంత్రసానిపని శిక్షణకూడ నేర్పేయేర్పాటు 950 జులై 1 నుండి నిలిపివేసి, 1½ సం॥ లు హెల్తువిజిటింగు తరగతులుమాత్రం ఉంచెదరు. అదియు మదరాసు మెడికలు కాలేజీనుండి స్టాన్లీ మెడికలు కాలేజీకిమార్చ నిశ్చయించిరి.

సోమవారం పోస్టు సెలవు

17 వ తేదీ సోమవారం నాడు రంజాను ఉత్సవానికి గాను, పోస్టాఫీసు సెలవుదినంవలె పనిచేయును. ఉదయం మాత్రం ఉత్తరాల బట్వాడా యుండును. కౌంటరులు 8–10 గ. 3–5 గ. ముఖ్య విక్రయింతురు. మనియార్డర్లు టెలిగ్రాములు సాధారణ మయినవి పుచ్చుకొందురు.

ఎలమంచిలిలో సబ్ డివిజనల్ మేజస్ట్రీటు కోర్టు

మద్రాసు ప్రభుత్వ యోచన

చెన్నపట్నం, జులై 15: ఆగస్టు 15 తేది విశాఖజిల్లాలో న్యాయ, కార్యశాఖల విభజన అమలు జరుగుటతో ఎలమంచిలిలో ఉన్న సబ్ మేజస్ట్రీటు కోర్టు రద్దు అవనున్నది. చిరకాలముగా అక్కడ ఈ కోర్టు ఉన్నదనియు, దానిని యెత్తివేయ వలదనియు కొందరు శాసనసభ్యులు ఈ మధ్య లా శాఖామంత్రి వద్దకు రాయబారము వచ్చి ఉన్నారు. దానిపై ఎలమంచిలిలో సబ్ మేజస్ట్రీట్ కోర్టును రద్దుచేయుటకు నరసీపట్నంలో పెట్టదలచిన సబ్ డివిజనల్ మేజస్ట్రీటు కోర్టు ఎలమంచిలికి మార్చి, నర్సీపట్నంలో సబ్ మేజస్ట్రీటుకోర్టు పెట్టుటకును ప్రభుత్వంవారు యోచించుచున్నారు. న్యాయ కార్యశాఖ విభజనవల్ల శ్రీకాకుళం, పార్వతీపురం, సోంపేట, ఆర్. డి. ఓ. డివిజనులలో సోంపేట డివిజను రద్దగుచున్నది. నర్సీపట్నం, విశాఖపట్నం, విజయనగరము ఆర్. డి. ఓ. డివిజనులలో విశాఖపట్నం డివిజన్ రద్దగుచున్నది. నర్సీపట్నంలో ఇదివరకే సెకండ్ క్లాసు మేజస్ట్రీట్ కోర్టు ఉన్నదనీ, ఇపుడు సబ్ మేజస్ట్రీట్ కోర్టు అక్కడ పెట్టెదరనీ తెలియుచున్నది.

చోడవరం న్యాయవాదుల కోరిక

చోడవరం, జులై 16: నరసీపట్నం డివిజన్‌లో పెట్టదలిచే సబ్ డివిజనల్ మేజస్ట్రీటుకోర్టును ఈవూరిలో పెట్టవలసిందని కోరుతూ స్థానిక న్యాయవాదుల సంఘంవారు నేడు తీర్మానించారు.

ఈ డివిజన్‌లోవుండే నరసీపట్నం, యలమంచిలి, పీరవల్లి తాలూకాలలో చివరిదే పెద్దదనీ, జనాభాకూడా అక్కడే ఎక్కువనీ, కోర్టుపనికూడా ఈ ప్రాంతంలోనే అధికమనీ, కనుక ఈ తాలూకా కేంద్రమయిన చోడవరంలోనే సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు కోర్టు ఉండడము ఉచితము, ఉపయుక్తము అనీ వారు తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కోర్టును ఈ వూళ్ళో స్థిరంగావుంచి, మిగతా తాలూకా కేంద్రాలకు సంచార ఏర్పాటు చేయవచ్చునని వారు సూచించారు.

సమావేశానికి డి. సీతారామమూర్తి పంతులుగారు అధ్యక్షత వహించారు.

పరీక్షకారకు మందుల కొనుగోలు

ఉద్యోగులకు అధికారము.

మదరాసు, జులై 14: ప్రభుత్వమువారు నిర్ణయించిన గరిష్టధరలు పాటించబడు చున్నవో లేదో తెలుసుకొనుటకుమదరాసుజౌషధములకట్రోలుయాక్టు వర్తించేమందులను పరీక్షకుకొనుటకు జిల్లాసప్లయి ఆఫీసర్లకు, నగరములోని కమ్షరియల్ టాక్సు ఆఫీసర్లకు ప్రభుత్వము అధికారమిచ్చెను. ఈ ఉద్యోగులు సాదుఖర్చుల మొత్తమునుండి మందులనుకొని వానినివర్తకులకుఅమ్మి మరల డబ్బురాబట్టుకొనెదరు.

తిరిగి సెలక్షను పరీక్షలు

విద్యామంత్రిగారి హెచ్చరిక

హెడుమాస్టరుల కోర్కె మన్నించుట

మదరాసు, జులై 15: విద్యామంత్రి కె. మాధవమీనవనుగారు నిన్న సాయంకాలం ముత్యాలపేట సాహిత్యసంఘ ప్రారంభోత్సవము నొసంగుచు, "హెడుమాస్టర్లు తిరిగి సెలక్షను పరీక్షలుంచాలని పదేపదే కోరుచున్నారు గనుక వారి కోర్కెను యించుమించు అంగీకరించితి" నని చెప్పిరి. కాని యింకా సిసలయిన ఉత్తరువులు జారీ చేయలేదనిరి.

విద్యార్థులు క్రమశిక్షణకు లొంగియుండాలి. సాహిత్య సంఘాలలో చర్చలు చేసేముందు విషయం తెలుసుకొనుటకు కృషి చేయాలి. పాఠాలుబాగా చదవాలి. గవర్నర్లు మంత్రులు, అధ్యక్షులు అందరు పాఠశాలలందు తిరిఫీదయిన వారే. కనుక విద్యార్థులు నమ్రతతో చదువుకొని, దేశ చట్టములకు లొంగియుండాలి. అని మంత్రిగారు తెలిపిరి.

హెడుమాస్టరు అరుణాచలయ్యరు గారు స్వాగతమొసంగిరి. అరవం, తెలుగు, హిందీ, సంస్కృతములందు మంత్రిగారికి సన్మాన పత్రము లొసంగబడెను.

దేశీయవైద్య కళాశాల

చెన్నపట్నం, జులై 15: దేశీయవైద్య గౌరవడైరెక్టరు పలహోమీద దేశీయవైద్యకళాశాలలో యీయేడు జనరి. ఐయం. తరగతిలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను 50 నుండి 60 వరకు పెంచుటకు ప్రభుత్వం అనుమతించినది.

అమ్మకం పన్ను

రసాయనపు ఎరువులపైని ముఖ్యమయిన ప్రజ వాడుక వస్తువులపైని సేల్సు టాక్సు వసూలు చేయరాదను సూచనను మదరాసు ప్రభుత్వంవారు అంగీకరించలేదు.

కార్పొరేషన్‌లో ట్రాముపన్ను విభాగాలు

ట్రాముకారులపై పన్ను, చెరిఒకవానికి రూ 100 నుండి 900 వరకు ప్రభుత్వంవారు పెంచదలచిరి. అది పూర్తిగ కార్పొరేషనుకి చెందాలని కార్పొరేషనువారు కోరగా, రూ 500 కార్పొరేషనుకి యిచ్చి రూ 400 ప్రభుత్వం తీసుకొనుటకు నిశ్చయించినట్లు తెలిపెను.

శాసనసభ్యుల ప్రత్యేక హక్కులు

బొంబాయి, జులై 14: దేశంలోని శాసనసభలకు సభ్యులకు ఏయే ప్రత్యేక హక్కులను అధికారాలను ఇవ్వవలసిఉన్నదో ఆలోచించి, వాటినిగురించి ఒకబిల్లును తయారుచేయుటానికై బొంబాయిలో జరిగిన శాసనసభాధ్యక్షుల సమావేశం ఒక సబ్‌కమిటీని నియమించింది. ఈ సబ్‌కమిటీ నేడు సమావేశమై బిల్లుకు తొలిరూపుసాయిదా తయారు చేసింది. రేపటి సమావేశంలో బిల్లుస్వరూపం స్థిరీకరించబడుతుంది.

బిల్లుకు "పార్లమెంటరీహక్కుల బిల్లు" అని తాత్కాలికంగా నామకరణం చేశారు. బ్రిటిష్ కామన్సుసభ హక్కులూ, భారతీయ రాజ్యాంగాన్ని మనసులో పెట్టుకొని ఈ బిల్లు తయారు చేయబడింది. బిల్లులో కొన్ని హక్కులుమాత్రమే ప్రత్యేకంగా పేర్కొనబడుతివి; వాటికిమించి ఇతర హక్కులేమీ ఇవ్వకూడదనే నిషేధం ఏమీఉండదు. బిల్లు స్వరూపం స్థూలంగా ఇది:–సివిల్ నేరాలకింద అరెస్టు అయినటువంటిగాని నిర్బంధంలో ఉన్నటువంటిగాని శాసనసభ్యులను సభా కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం జైలునుండి రప్పించవచ్చును. స్పీకరు జారీ చేసిన సమన్సును నిర్లక్ష్య పెట్టినవారికి దండన విధించే అధికారం శాసనసభకు ఇవ్వబడుతుంది; ఇంకా అనేక ఇతర విధాలుగా చేసిన సభియొక్క దండనాధికారం విస్తృతపరచబడింది.

స్పీకర్ డిప్యూటీస్పీకరు, మంత్రులు శాసనసభ్యుల జీతాలను, సివిల్ రెవిన్యూకోర్టుల తాఖీదులను బట్టి జప్తుచేయడానికి వీలులేదు. శాసనసభ్యుల విధి నిర్వహణా స్వాతంత్ర్యము వాక్‌స్వాతంత్ర్యము, సంరక్షించబడుతుంది. శాసనసభా కార్యక్రమంలో ఏ అంశాలను వెల్లడించవచ్చునో వేటిని వెల్లడించకూడదో నిర్వచించబడింది.

ఏ శాసనసభ్యుణ్ణి అయినా అరెస్టుచేసినప్పుడు లేదా శిక్ష వేసినప్పుడు, ఆవైనం అంతా స్పీకరుకు తెలియజేయాలి. జామీను మీద విడుదల చేయదగిన కేసుల్లో ముద్దాయిలను అడిగిన వెంటనే విడుదలచేసి శాసనసభి సమావేశాలకు హాజరుకానివ్వాలి.

సభ్యులను బెదరించి వారి విధ్యుక్త ధర్మ నిర్వహణకు అడ్డువచ్చినా లేదా లంచాలు పట్టినా దండన విధించే అధికారం శాసనసభకు ఉంది. శాసనసభా గౌరవాన్ని సంరక్షించడానికని కొన్నిక్లాజులు ప్రత్యేకంగా చేర్చారు.

జీవితం

ఏవి. ఎమ్. ప్రొడక్షన్సువారి మొట్టమొదటి తెలుగుచిత్రం "జీవితం" 12 ముఖ్య ఆంధ్ర కేంద్రాలలో విడుదలైంది. ఈ చిత్రాన్ని ఏవి. మెయ్యప్ప శెట్టిగారు తమిళములో "వాళ్ళుకై" అను పేరుతో తయారుచేసి ఆ ప్రాంతమందంతటా జయభేరి వాయించారు. ఈ ఫిల్ములోని "పడడా" పాట ఆబాలగోపాలాన్నీ అలరించి తమిళనాడులోనూ, చెన్నపట్నంలోనూ పెద్దా, పిన్నా కూడా ఈ పాటనే ఈనిరాగంగానో, ఈలగానో ఆలపిస్తూ వున్నారు. ఇక ఈ పాట ఆంధ్ర ప్రేక్షకులను అలరించబోతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇది చాలా రంజకమైనచిత్రం.

శ్రీ జగన్నాథ మాహాత్మ్యం

రామచంద్రపురం వసంతా పిక్చర్సు వారు శ్రీ జగన్నాథ మాహాత్మ్యం ఫిల్ము తీస్తున్నారు. కలకత్తా, మద్రాసు స్టూడియోలలో తయారవుతూ ఉన్న ఈచిత్రం–దసరాకుగాని దీపావళికిగాని విడుదల చెయ్యాలని చూస్తున్నారు. ఈ సంవత్సరం ఆషాఢ శు॥ విదియనాడు ప్రారంభమై జరుగుతూ వున్న పూరీ జగన్నాథ రథయాత్ర, పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే నవకళేబర యాత్ర–డాక్యుమెంటరీలుగా తీసి వాటిని ఈ ఫిల్ములో చూపించడానికి బ్రహ్మాండమైన సన్నాహాలు చేశారు.

ఈ ఫిల్ములో శ్రీ జగన్నాథ దేవాలయానికి సంబంధించిన అన్ని కథలూ, రసవంతంగా పండితా పామర రంజకంగా చూడడానికి నిర్మాతలు ప్రయత్నం చేస్తున్నారు.

ఈ చిత్రంలో మరొక విశేషం ఉత్కళాంధ్ర దేశీయుల పరస్పర సహకారం.

సాబూ కొత్త ఫిలిం

సింగపూరు: మైసూరు మావటీని కుటుంబంలో పుట్టి, ఫిలిం ప్రపంచంలో ప్రసిద్ధి పొందిన సాబూ నటించే ఫిలిం ఒకటి మలయాలో తయారు కానున్నది. సాబూ, ఆ ఫిలిం నిర్మాతా, టెక్నీషియన్లూ ఆగస్టు ఆరంభంలో ఇక్కడికి రానున్నారు.

ఈ ఫిలింకోసం రెండు గున్న ఏనుగుల్ని సేకరించారు. ఇవి యిందులో చాలా ముఖ్యమైన పాత్రలు వహిస్తాయట. పెద్ద పెద్ద కొండ చిలువలు, కోతులు, ఎలుగుబంట్లు, నెమ్లుకూడా ఈ ఫిలింలో పాల్గొంటాయి. ఈ దేశీయుడు, జంతుశాస్త్రవేత్త అను హెర్బర్ట్‌డిసూజా ఈ ఫిలిం నిర్మాణంలో తోడ్పడుతున్నాడు. మొదట దీనిని జోహోర్‌లో తీదామనుకొన్నారు. కాని ఇప్పుడు ఫిలిం అంతా సింగపూరులోనే తయారవుతుందంటున్నారు.

ప్రపంచంలోకల్లా పెద్ద థియేటర్

ప్రపంచంలోకల్లా పెద్ద థియేటర్ క్యూబాలోని హవానానగరంలో వుంది. ఈ థియేటర్‌లో 6750 మంది కూర్చోవచ్చు. స్టేజి 120 × 60 అడుగులు. ఆవరణలో వయ్యికార్లు నిలుపుకోవచ్చు. దీని నిర్మాణానికి 28,50,000 డాలర్లు అయింది.

ఫిస్కలు కమిషను నివేదిక

అశోక మెహతా గారి విమర్శ

మదరాసు, జులై 14: ఫిస్కలు కమిషను వారు మంచి నివేదిక తయారుచేసేరు, కాని ఆస్తి హక్కులను గూర్చి పేర్కొనలేదు అని అశోక మెహతా గారు, సోషలిస్టు పార్టీ కార్యదర్శి నేడు తెలిపిరి. మన ఆర్థికాభివృద్ధి సమస్యల గూర్చి చర్చించి మంచి సూచనలు, అతిత్వరలోనే చేసిరి. వివిధ విషయాలను క్రోడీకరించి ఒకే పథకంలో కేంద్రీకరించిరి. కాని అందు రెండు లోపాలున్నాయి.

"ఆస్తి హక్కుల గూర్చి పేర్కొనలేదు. వ్యవసాయం సరిసమానంగా పంచాల్సి వుంటే ఉత్పత్తి యెక్కువ చేస్తే, జనులు యెక్కువ కష్టపడి ఎక్కువ సహకారం చేయవలసి వుంటే, ఆస్తిహక్కుల పంపిణీ గూడ మారవలసి యుండును.

ఇప్పుడున్న ఆస్తిపంపిణీ విధానం కొనసాగినచో ప్రజలకు పనిచేసి ఉత్పత్తి యెక్కువ చేయాలను ఉత్సాహం ఉండదు. ఫిస్కలు కమిషను నిరపాయకరమగు పథకం తయారు చేయదలచిరి. ధనికాధికారము నందుగాని, సోషలిస్టు అధికారమునందుగాని అది సాధ్యపడదు.

రాబడి పరిమితి నిర్ణయించాలి.

"పరిశ్రమల అభివృద్ధికి అనేక సూచనలు చేసిరి. కాని పెట్టుబడి ప్రాతిపదికతులలో రాకుండావుంది. కొద్దిమంది వద్ద ధనం పేరుకోపోతున్నది. భారతదేశ ఆర్థికాభివృద్ధికి సాలీనా రూ 330 కోట్ల ఖర్చుకావాలని సూచించిరి. కాని యిది ఎట్లు లభ్యమగును? ధనికులు గొప్పపలుకుబడి గలవారు తమ కథికంగా నున్నది యిస్తేనేగాని సామాన్య జనుల ద్రవ్యం యిందుకివ్వరు. వ్యక్తికి సాలీనా రాబడి ప్రమాణం రూ 10లేక 15 వేలకు నిర్ణయించినచో మిగిలినది దేశంపై పెట్టుబడికి మిగలగలదు. అట్టి పొదుపు విధానం నిర్ణయించినచో ప్రజల సహకారం బడయవచ్చును. కాని యీ కమిషను శిఫార్సులలో అట్టిదేమి అగుపడదు. "పరిశ్రమల అధికారులకు భయపడి ఇండస్ట్రీసు డెవలప్‌మెంటు బిల్లు ప్రభుత్వంవారు వదలు కొన్

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.

అడిటు చేయబడినవున్న లెక్కల ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్‌కు 1950 జూన్ 30 వ తేదీతో అంతమైన అర్ధసం. నకు, లాభనష్టాలు నుండి జమవచ్చిన రు. 4,18,146-12-10 లు కలుపుకు, రు. 17,40,380-8-11 ల లాభము కలిగినది. గాబడిపన్ను తగులకుండ సాలుసరి 10% రేటున మొత్తము రు. 5,00,000 లకు ఆడిటరు డివిడెండు ప్రకటించుటకును, మిగిలిన రు. 12,40,380-8-11 లు మరుసటి లెక్కకు చేర్చుటకును డైరెక్టర్లు తీర్మానించినారు.

ప్రకటన

మూనిక్ మోటార్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్డాఫీసు: నోబిల్ ఛేంబర్సు, హార్నీ బజారు వీధి, ఫోర్టు, బొంబాయి.

ఎనిమిది సంవత్సరముల వ్యాపారములో "ఆరు డివిడెండ్లు" డిక్లేరు చేసిన మొట్టమొదటి కంపెనీ ఇండియాలో ఇదియే. కంపెనీ ఫీల్డు ఆఫీసరు అయిన శ్రీ కే. కే. సంజీయార్ గారు కంపెనీకి ఆర్డరైజ్ చేయుటకుగాను నెల్లూరు, తెనాలి, గుంటూరు, బెజవాడ, ఏలూరు, మచిలీపట్నం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, కాకినాడ, పిఠాపురం, విశాఖపట్టణములందు యిప్పుడు పర్యటనమునర్చుచున్నారు.

మోటార్, నౌకా భీమా వ్యాపారమునకు చీఫ్ యేజన్సీ తీసుకొనదలచినవారు ఆయా స్థలములందలి C/o పోస్టు మాస్టరు అడ్రెసుతో పైవారికి వ్రాసుకొనవచ్చును.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఈ రైల్వే బ్రాడ్ గేజి సిస్టమ్

మీటర్ గేజి సిస్టమ్ యేరియాకు (గుంతకల్లునుండి బెజవాడకు- కొట్టాడీనుండి గూడూరుకు, పాకాలనుండి ధర్మవరమునకు) కొయ్య దుక్కలు (టేకు, అడవి) సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారిచే 1950-వ సం॥ ఆగస్టు 7-వ తేది సోమవారము పగలు 12 గంటలవరకు అంగీకరింపబడును.

సెట్టు 1-కి పది రూపాయల వంతున పన్నుము చెల్లించి టెండరు ఫారములు పొందవచ్చును. ఈ సొమ్ము వాపసుచేయబడదు. 1950-వ సం॥ ఆగస్టు 8-వ తేది శనివారము తరువాత టెండరు ఫారములు యివ్వబడవు.

కుర్రాయు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు, ముందుగా రు 2,000/-లు ధరావతు సొమ్ము చెల్లించవలెను.

నోటీసు

పెద్దాపురం డి॥ మునసబ్ కోర్టులో O.S 159 ఆఫ్ 1950. I.A 688 ఆఫ్ 1950

వాదులు: 1 పెద్దాపురంతాలూకా కాంగ్రెసు పంచాయతీ యలక్షనులో 23-5-50 తేదిని ఎన్నికబడిన అందరి కేండిడేట్సుతరపున రిప్రజంటుచేయు, 1 నల్లజర్ల కామేశ్వరావు. 2 బంగారు వీరాచార్యులు.

ప్రతివాదులు: 1 శ్రీ యార్లగడ్డ తిమ్మయ్యగారు 2. శ్రీ గోకులభాయి థిట్, రిప్రజెంటేటివ్ A. I. C. C. for ఆంధ్రా ఎలక్షన్ ఆబ్జర్వర్.

3. ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెసు కమిటీ, రిప్రజెంటెడ్ బై ది ప్రసిడెంటు, ప్రొఫెసర్ N. G. రంగా.

4. శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లు.

పెద్దాపురం తాలూకా కాంగ్రెసు గ్రామిక పంచాయతీ ఎన్నికలు జరుపుటకు, ఎఐ. సి. సి. వారు నియమించిన రిటర్నింగు ఆఫీసరు శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లుగారిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు 1-వ ప్రతివాది) గోకులభాయి థిట్, 2-వ ప్రతివాది) తొలగించి, వారి స్థానే శ్రీ యార్లగడ్డ తిమ్మయ్య (1-వ ప్రతివాది) గారిని నిలబెట్టిన సందర్భములో వెంకటేశ్వర్లుగారు (4-వ ప్రతివాది) జరిపిన ఎన్నికలు సక్రమమైన పని 1-వ ప్రతివాదిని పానగా యార్లగడ్డ తిమ్మయ్యగారిని నియమించే అధికారము రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారికి లేదని, కొన్ని ఎట్టి ఎన్నికలు తిమ్మయ్యగారు (1-వ ప్రతివాది) జరుపకుండా సంతకాలు పెట్టి అంజంక్షను జారీచేయించుమని, లోగడ పెద్దాపురం తాలూకా కాంగ్రెసు పంచాయతీ అభ్యర్థులు అందరి తరఫున యింజంక్షను కోరుచేటట్టుగా యీదావా నడిపించుటకు పట్టుదలతో రిటర్నింగు ఆఫీసరు యిప్పించవలసినదిగా సంతకములు, వేలిముద్రలు దాఖలుచేసి యున్నందున అందు విషయమై ఆక్షేపణ లున్నవారు ఈ నోటీసువారి కచ్చేరి 3-8-1950 సం॥ రం॥ తేదీ వుదయము 11 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేనిచో, పక్షపాతమందు విచారించి తీర్పు కొనబడును.

మీ గార్యాసులు వెంకటసుబ్బారావు, అడ్వకేటు, పెద్దాపురం.

13-7-50.

"విద్యాభివృద్ధికి ధనికులు సహాయం చెయ్యాలి"

ఖమ్మంమెట్టులో రామకృష్ణరావు ఉద్బోధ

వరంగల్ జిల్లాలో హైద్రాబాద్ మంత్రుల పర్యటన వివరాలు

ఖమ్మంమెట్టు, జులై 14: హైదరాబాద్ ప్రజా మంత్రులైన బూర్గుల రామకృష్ణారావు వల్లూరు బసవరాజు గార్లు, ప్రత్యేకముగా వరంగల్లు జిల్లాలో పర్యటించిన సందర్భంలో ప్రజలు పలుతావులందు మంత్రులకు ఘనమైన స్వాగతమిస్తూ వారియందు గౌరవ మరియాదలతో మెలగిరి. రెవిన్యూవిద్యాశాఖ మంత్రులైన బూర్గుల రామకృష్ణారావు, కార్మిక మంత్రియైన వల్లూరు బసవరాజు, శ్రీమతి బసవరాజు గార్లు వరంగల్లు నుండి రోడ్డు మార్గంగా ఖమ్మంమెట్టుకు 11 వ తేదీ సాయంత్రం గం 3 కు విచ్చేసిరి. మార్గమధ్యంలో వారు లోక్రూరు, మాటేడు, అబ్బాయపాలెం, పాతర్లపాడు, వెంకటాయిపాలెం మొదలగు గ్రామాలలో స్వాగతమీయవచ్చిన ప్రజలకు సందేశ మిచ్చిరి. వెంటాయపాలెంలో పాఠశాల ప్రారంభోత్సవము బూర్గుల రామకృష్ణారావు గారు జరిపిరి. భవనము నిమిత్తము కలపను యిప్పించుటకు వాగ్దానము చేస్తూ స్పెషల్ కమిషనర్ సంజప్ప గారు వేయి రూపాయలు స్పెషల్ నిధినుండి యిచ్చుటకు ఉత్తర్వు చేసిరి. అమాత్యుల వెంట ఆంధ్రరాష్ట్ర, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సర్దార్ జమలాపురం కేశవరావు, ప్రస్తుత అధ్యక్షులు కొండా వెంకటరంగా రెడ్డి, వరంగల్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకంటి సత్యనారాయణ రావు, కేప్టన్ సంజప్ప, వరంగల్లు జిల్లా పౌరపరిపాల నాధికారి టి. కె. పలనీఅప్పన్ వున్నారు.

అమాత్యులకు, వారివెంటవచ్చిన ప్రముఖులకు వరంగల్ జిల్లా కాంగ్రెసుకార్యాలయంలో భోజనవసతులు కల్పించబడెను. భోజనానంతరం, స్థానిక ఆంధ్రబాలికా పాఠశాలలో ఎనిమిదవతరగతి (వాల్లవఫారము) తెరువబడెను. ఉన్నతతరగతులకై ఈగా రాములు గారు నిర్మించిన భవనమునకు రెవిన్యూశాఖ మంత్రిగారు ప్రారంభోత్సవముజరిపిరి. ఆంధ్ర బాలికాపాఠశాల అధ్యక్షులు పరవ శ్రీనివాసరావుగారు మంత్రులకు స్వాగతపత్రము సమర్పించిరి. బూర్గులవారు ఈగా రాములు గారిని ప్రశంసించిరి.

తదనంతరం స్థానిక వున్నత పాఠశాలలో విద్యార్థుల సమావేశము జరిగినది. హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున ప్రధానోపాధ్యాయులు రామయ్యపంతులుగారు సన్మానపత్రము ఇచ్చిరి. ఆ సన్మానపత్రములో ఖమ్మంమెట్టు పట్టణమునకు రెండు ఉన్నతపాఠశాలలనూ, ఒక కళాశాలయూ అవసరమని నొక్కి చెప్పిరి. విద్యాశాఖామాత్యులు ప్రసంగిస్తూ ఖమ్మంమెట్టుయొక్క ప్రాధాన్యతను పొగడి యిక్కడివున్న ధనవంతులూ, జాగీరుదారులూ, పెద్దభూస్వాములు తలచుకొంటే కళాశాల ఒక పెద్దవిషయము కాదనియూ, ఇక్కడి కళాశాల అవసరమనియూ, అందుకుస్థానికులు పూనుకొని విరాళములు సేకరించి ప్రారంభిస్తే ప్రభుత్వమూ కొంత సహకారము చేయగల దనియూ సెలవిచ్చిరి.

ప్రసంగవళమున 'వర్తకసంఘము' ప్రస్తావించి ఇచ్చటివర్తకులవద్ద ధర్మాదాయనిధి వున్నదనీ, దానిని ఇటువంటి వుపయోగకరములైన పనులకు ఖర్చుచేయ వలయుననియూ హెచ్చరించిరి.

అనంతరం కార్మికుల సమావేశంలో వల్లూరు బసవరాజుగారు ఉపన్యసించిరి. కార్మికులకేమి మే తెమలక్కుంటుని తెల్పిరి. ప్రభుత్వంలో యేమార్పువచ్చినా కార్మికులకు మేలు జరుగునట్లే చూతుమని హామీ ఇచ్చిరి. కార్మికులను సడిపించు సరియైన నాయకత్వము కొరవలెనని తెల్పిరి. సమ్మెజేసి పొందదగు లాభము లేమియూ లేవనియూ, సమ్మెచేస్తామనే బెదిరింపుతో సంఘటితపడి మన కోర్కెల నెరవేర్పు కొనవలెనే గాని సమ్మెలుచేసి ఉత్పత్తికి దెబ్బగొట్టి దేశమును అరాజక పరిస్థితులకు దింపుట శ్రేయస్కరము కాదనియూ కార్మికులను ప్రబోధించిరి. స్థానికకార్యకర్తలైన కళారు అప్పారావు, పేరవల్లి వెంకట రమణయ్య, కొమరగిరి నారాయణరావు, బొమ్మకంటి సత్యనారాయణరావు గార్లను ప్రశంసించిరి.

రాత్రి గోకి నేపల్లి గ్రామంవెళ్ళి అక్కడ పొరులచే నెలకొల్పబడ్డ పాఠశాలకు ప్రారంభోత్సవము సల్పిరి. అద్భుత పట్వారీ స్థలమిచ్చియూ, పదేలు భవనము నిర్మించియూ పాఠశాలను నెలకొల్పిరి. మంత్రులు ప్రారంభోత్సవము సల్పిన అనంతరం చావా వెంకట కోటయ్యగారు మూడు వేల రూపాయిలు హరిజనవసతి గృహం నిమిత్తమిస్తామనియూ, చావా నర్సయ్యగారు గ్రంథాలయము కట్టించుమనియూ, మచ్చా మల్లయ్యగారు నూతిని త్రవ్వించుమనియూ, వాగ్దానము చేసిరి. దాతలను మంత్రులు ప్రశంసించిరి.

రాత్రి గం 9 లకు ఖమ్మంమెట్టు 'సుందర టాకీస్' లో బహిరంగసభ జరిగింది. వరంగల్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకంటి సత్యనారాయణరావుగారు సభ కధ్యక్షత వహించిరి. ఖమ్మంమెట్టు పురపాలక సంఘపక్షమున కె. కృష్ణమాచారి; జిల్లాకాంగ్రెస్ పక్షమున కా. రా. స్వామి, పట్టణ కాంగ్రెస్ పక్షమున గెల్లా కేశవరావు, తాలూకా కాంగ్రెస్ పక్షమున గంగవరపు లక్ష్మీనారాయణ, వర్తకసంఘ పక్షమున సుగ్గల అక్షయలింగంగుప్త, ఆంధ్రసారస్వత పరిషత్తుశాఖ పక్షమున ఇటికాల నీలకంఠరావు, ఖమ్మం తాలూకా గ్రామోద్యోగుల సంఘపక్షమున ఊటుకూరు శివరావు, హరిజనసేవక సంఘపక్షమున యల్లాప్రగడ కృష్ణమూర్తి, హరిజనహాస్టల్ పక్షమున సీతారాములు, ఆయుర్వేద వైద్యమండలి తరపున పి. టి. వెంకటాచారిగార్లు స్వాగతపత్రములు మంత్రులకు అర్పించిరి. స్వాగతపత్రములలో తమకోర్కెలను వైతము తెలుపుకొనిరి.

సన్మానపత్రములకు జవాబు నిస్తూ విద్యాశాఖామాత్యులు బూర్గుల రామకృష్ణారావు గారు "మీకోర్కెలను నెరవేరుస్తానని వాగ్దానంచేసి నెరవేర్చలేకపోతే యిప్పుడు మీరొసంగిన గౌరవ మర్యాదలను మేము నిల్పుకోలేము. మీరు వేసిన పుష్పమాలలకు బదులు మరొకదండ వేస్తారని నాకు తెలుసు, అందుకే ఏమివాగ్దానం చేయాలో చేయవద్దో ఆగమ్యగోచరంగావుంది. ప్రజా మంత్రులంకాగానే భూతలస్వర్గం నిర్మిస్తామని అనటం అనుచితం. రజాకారు ప్రభుత్వం వుండగా కాలాన్నిబట్టి ఆవశ్యకతనుబట్టి ఏమీవాగ్దానాలు చేశాం. ఆవాగ్దానాలతో ప్రజలను ఆకర్షించి నిరంకుశ ప్రభుత్వాన్ని మార్చకలిగాం. మేము ఏడెనిమిదిమా పాలేమంత్రులుగా వుంటే ఈ కొలదికాలంలో మీకు వాగ్దానాలు చేసి నెరవేర్చలేం. మీ ఆదేశాలను గమనించి, కాంగ్రెస్ ఉద్దేశాలను గమనించి మీ కోర్కెలను తీర్చటానికి ప్రయత్నిస్తాం. అందుకు మీరు సంపూర్ణ సహకారం యిస్తారని మీ సన్మానపత్రములలో మాకు హామీ యిచ్చారు. మీ రంతా అండగావుండగా మాకేమిభయం. సంపూర్ణంగా సహాయపడతామని మాత్రం హామీయిస్తున్నాను. అయితే ఫలానా సహకారంచేస్తానని ఎందుకు చెప్పటంలేదంటే పూర్తి మంత్రివర్గం ఎదుట చర్చించి అనుమతిపొందటం సాంప్రదాయం. సాంప్రదాయ విరుద్ధంగా నడచి మీకు హామీలనిస్తే ప్రయోజనం లేదుగదా!" అన్నారు.

ఉన్నత విద్యావ్యాప్తికి ప్రజాసంస్థలు పెద్ద భూస్వాములు, ధనవంతులే బాధ్యతి తీసుకోవలెననియూ, గ్రామీణ ప్రజలలో విద్యను పెంపొందించటంలో తాను ఎక్కువ శ్రద్ధతీసుకొంటున్నాననియూ తెల్పిరి.

సారస్వత పరిషత్తువారికి సమాధానమిస్తూ, ఆంధ్ర సారస్వతపరిషత్తు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారిని ఉపాధ్యాయులుగా నియమించవచ్చునని జిల్లాధికారులకు తెల్పితిమనియూ, పరీక్షల నుత్తీర్ణుపు విషయము మాత్రము యిప్పుడు హామీయివ్వలేమనియూ, ముందు ఆలోచింపబడుననియూ తెల్పిరి. హరిజన సేవకసంఘమునకు సమాధానంగా మూడు వయోజన విద్యాపాఠశాలలు నెలకొల్పుటకు ఉత్తర్వు చేసిరి.

అనంతరం కార్మిక శాఖామాత్యులు వల్లూరు బసవరాజుగారు ప్రసంగించిరి.

బొమ్మకంటి సత్యనారాయణ రావుగారు కృతజ్ఞత తెల్పగా బహిరంగసభ సమాప్తమైంది.

12 వ తేదీ ఉదయం పురపాలక కచ్చేరిలో మంత్రులకు విందు ఒసంగబడెను. అనంతరం మంత్రులు మధిరతాలూకా వైరా గ్రామాదులకు పయనమై వెళ్లిరి. (స్వ. వి.)

గుత్తి పరిసరాలలో కలరా

దాదాపు 30 మరణాలు

గుత్తి, జులై 14: ఈ చుట్టుపట్ల కొన్ని గ్రామములలో కలరా ఉధృతంగా ఉన్నట్లు తెలిసింది. మల్లెనపల్లెలో 24 గురికి తగిలి 17 మంది చనిపోయినట్లును, కజ్జేపల్లిలో ఇంతవరకు ఇద్దరికిమాత్రం తగిలినట్లును, ముప్పలగుత్తిలో 34 గురికి తగిలి 19 మంది చనిపోయినట్లును తెలిసింది. స్వైపలు స్టాపును వేసి, ఇనాక్యులేషనులు విరివిగావేసి వ్యాధి నివారణ చర్యలు జరుపుతున్నట్లు తెలిసింది.

గుత్తిలో ఇంతవరకు ముచ్చివీధిలో ఒకరికి తగిలి బాగయినట్లు తెలిసినది. వీధులందు, మొహల్లాలందు విరివిగ ఇనాక్యులేషన్లు వేస్తున్నారు. ఇప్పటికి గుత్తి పంచాయతీబోర్డువారు బావులందు రెండుతూర్లు క్లోరినేట్ వేయించిరి. వ్యాధి ఇకముందు అభివృద్ధి గాకుండ తగు కట్టుదిట్టములు చేస్తున్నారు. (స్వ. వి.)

హోసపేటలో కలరా: 51 మరణాలు

హోసపేట, జులై 12: ఇక్కడ ఇంతవరకు 140 మందికి కలరా తగిలి, 52 మంది చనిపోయినట్లు తెలిసింది. గత రెండు రోజులుగా కేసులు లేవు. 15 రోజులక్రిందట మూసిన హోటళ్లు నేడు తెరిచారు. (స్వ.వి.)

కలరా వ్యాధికి మందు

విజయవాడ: డాక్టరు ప్రకాశచంద్రశేత పథిగారిల్లా వ్రాశారు:

ఇప్పుడాంధ్రదేశంలో అనేకచోట్ల కలరా వ్యాధి ముమ్మరముగానున్నది. నూతన్మమైన యీ ప్రక్రియను చేసుకొని వ్యాధిబారినుండి కోలుకొనగోరుచున్నాను.

పుదీనాపువ్వు	1 తులం
వాముపువ్వు	1 తులం
హారతి కర్పూరం	1 తులం

వీటిని గాజుసీసాలో వేసిన కొలది వేడి నీరు గానమును. దానిని కలరావ్యాధితులకు పంచదారలోగాని, తేనెలోగాని 2 మొదలు 5 చుక్కలవరకు కలిపి మూడుగంటల కొకసారి, ఉధృతముగానున్న రెండుగంటల కొకసారి ఇవ్వవలెను. లభ్యపడినచో మంచు గడ్డను తినిపించవలయును.

సూర్యాపేట విద్యార్థుల పట్ల ప్రభుత్వ శ్రద్ధ

అదనంగా ఉపాధ్యాయులను పంపుటకు ఏర్పాటు

సూర్యాపేట, జులై 12: వరంగల్ జిల్లాలో పర్యటిస్తూ ఖమ్మం తాలూకాకు విచ్చేసిన హైద్రాబాద్ ప్రభుత్వ మంత్రులగు బూర్గుల రామకృష్ణరావు, వి. బసవరాజుగార్లను కలుసుకొనుటకు వెళ్ళివచ్చిన ఉమ్మెత్తల కేశవరావుగారు ఈ క్రింది విధంగా తెల్పారు.

"సూర్యాపేట విద్యార్థుల పరిస్థితులను గూర్చి విద్యాశాఖమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారితో తెలుపగా వారు హైస్కూలులో 2, 3 డెస్కులు వేయించుటకు, ఫర్నిచర్, హైస్కూలోధనకుపకరించు సాధన సామగ్రులు పంపుటకు, అదనంగా ఉపాధ్యాయులను పంపుటకు హైద్రాబాద్ ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరుకు ఉత్తరువులు పంపుతానని హామీయిచ్చారు." ఆగస్టునెల మొదటివారంలో నల్లగొండజిల్లాలో పై మంత్రులు పర్యటిస్తారని తెలుస్తున్నది.

పార్లమెంటులో హైదరాబాద్‌కు మొదటిసారిగా ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, జులై 14: జులై 31వ భారత పార్లమెంటు ప్రత్యేక సమావేశం ప్రారంభమయ్యేటప్పుడు హైదరాబాదు ప్రతినిధులు మొదటిసారిగా పాల్గొంటారు.

ఎన్నుకోబడిన శాసనసభ హైదరాబాదులో ఇప్పటివరకూ లేదు కనక పార్లమెంటు ప్రతినిధులుగా 16 గురిని నిజాం నామినేటు చేశారు.

ఆక్షేపణీయ సారస్వతం కలిగివున్న నేరం

గుడివాడ వర్తకునికి 6 మాసాలు కఠినశిక్ష

బందరు, జులై 11: ఆక్షేపణీయ సారస్వతం కలిగివున్న నేరానికి గుడివాడ వర్తకుడు అట్లూరి నారాయణ ప్రసాద్‌కు ఆవూరి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ఆదికేశయ్యగారు 6 నెలలు కఠినశిక్ష విధించారు. ముద్దాయివద్ద ఆక్షేపణీయమైన కమ్యూనిస్టు సారస్వతం ఉన్నదని పోలీసులు ఆరోపించారు. (స్వ. వి.)

కలకత్తాలో 40 మంది వర్తకుల నిర్బంధం

కలకత్తా, జులై 14: కలకత్తాపోలీసులీ వేళ ఒక్కసారి ఆయారుకొంజాలపై దాడులు జరిపి దొంగలాభాలు తీస్తున్నారనే నేరం మీద 40 మంది వర్తకులను నిర్బంధించారు. ఈ నిర్బంధింపబడినవారిలో పెద్దవర్తకులు కూడా వున్నారు.

కొరియాయుద్ధం ప్రారంభించినప్పటినుంచీ పైదేశాలనుంచి దిగుమతి అయ్యేకొన్ని వస్తువుల ధరలు నూటికి నూరువంతులు పెరిగిపోయాయి. మిరపకాయలు కూడా బాగా పెరిగాయి. కర్పూరము పౌను పాలుసున్నర నుంచి 7 రూపాయలదాకా పెరిగింది.

పడమటి బెంగాల్ ప్రభుత్వోద్యోగి ఒకరు ఈ విషయంలో ప్రసంగిస్తూ కొరియాయుద్ధంవల్ల ఎగుమతి దిగుమతులకు ఏమిఇబ్బంది కలగలేదని ఇదవర్తకులు లాభాలుతీదామనే దృష్టిలోనే పెంచారనీ అన్నారట.

వెంకటగిరితాలూకా వెనుకబడిన జాతుల చతుర్థ మహాసభ గొట్లగుంట గ్రామములో జులై 20 న ఉరిటి రామయ్యగారి అధ్యక్షతను జరుగుతుంది.

కాశ్మీర్‌లో భూస్వామ్య విధాన సంస్కరణలు భారత కాంగ్రెస్ లక్ష్యాను సారంగా జరిగినవేనని అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, జులై 14: కాశ్మీర్ ప్రధాన మంత్రి షేక్ మహ్మద్ అబ్దుల్లా నిన్న సాయంత్రం ఇక్కడ జేకానికై జీవితాలర్పించినవారి సమాధులవద్దగల ప్రసంగిస్తూ కాశ్మీర్‌లో భూస్వామ్యపు రద్దు ఇండియా జాతీయ కాంగ్రెసు ఆదర్శాల ననుసరించే జరిగినదని అన్నారు.

ఈవిషయంలో షేక్ అబ్దుల్లా ఇంకా ఇల్లాగ ఉద్బోధించారు. "8 ఏళ్లకు పూర్వం కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు దున్నేవాడికే భూమి చెందాలని ఒక తీర్మానం ఆమోదించింది. తరవాత నూతన కాశ్మీర్ అనే ప్రజాలికలో ఈ తీర్మానం వివరించబడినది. నేషనల్ కాన్ఫరెన్సు అధికారంలోకి రాగానే ఈ తీర్మానాన్ని అమలులో పెట్టగలనని అన్నది.

కాశ్మీర్‌లో నూటికి 90 మంది వ్యవసాయంమీద జీవిస్తున్నారు. నేడు ప్రకటించిన నియమాల భూమిని అందరికీ సమీపంగా పంచడానికి తోడ్పడతారు. అయితే నష్టపరిహారం ఇవ్వడమనేది ప్రభుత్వానికొక గడ్డు సమస్యగా పరిణమించింది. ఐతే ప్రభుత్వానికీ బీదలయితులకూ, నష్టపరిహారం ఇచ్చేశక్తి ఉన్నదా? లేదా? అని మీరూ ఆలోచించాలి. 125 ఎకరాలకంటె ఎక్కువ భూమిగలవారు కాశ్మీర్‌లో 4 వందలమంది మాత్రమే ఉన్నారు. పరిభూమిని దున్నే బీదరయితులు వేలాది వేలున్నారు. ఈ బీదరయితులను భూస్వాములు పీల్చి పిప్పి చేస్తున్నారు. కాశ్మీర్ ప్రభుత్వం ధనాగారంలో డబ్బు చాలా లోటుగా ఉన్నవి. అందుచేత ప్రభుత్వం నష్టపరిహారంఇవ్వలేదు.

125 ఎకరాలకు తక్కువ భూమి ఉన్నవారి విషయంలో ప్రభుత్వం బాగా పరిశీలిస్తున్నది. ప్రభుత్వం అందరిచే తనవల్లుగా జీవనాధారాలు కల్పించాలి. అందుకనే భూస్వాములు 20 ఎకరాలవరకు తమ స్వాధీనంలో ఉంచుకోవచ్చునని ప్రభుత్వం అనుమతిస్తున్నది. ఈ సూత్రాలు అమలులో పెట్టేటప్పుడు జాతిమతము మొదలైనవాటిని ఎంత మాత్రము ఆలోచించడం లేదు."

కాశ్మీర్ కొరియాసహాయ భద్రతామండలి ధోరణి

కాశ్మీర్ మంత్రి విమర్శ

జమ్ము, జులై 14: కాశ్మీర్ విషయంలో పట్టని దురాక్రమ వ్యతిరేక విధానం అమెరికాకు కొరియాలో పట్టిందని కాశ్మీర్ రెవెన్యూమంత్రి మీర్జామహమ్మద్ అఫ్జల్ అన్నారు.

కొరియాలో ఇప్పుడు అమెరికా చేస్తున్న పని పీడిత ప్రజానీకానికి సహాయం చేయడం కాదని, చచ్చిపోవడానికి సిద్ధంగావున్న తమ సిద్ధాంతాన్ని బ్రతికించుకోవడం కోసమేనని ఆయన అన్నారట.

బ్రిటిష్ రేవులో ఓడల ప్రేలుడు

గస్తీదళాలకు పిస్తోళ్ల సరఫరా

పోర్ట్స్‌మత్, జులై 15: పోర్ట్స్‌మత్ రేవులో మందుగుండు సామానులను చేరవేసే పడవలు అగ్నిప్రమాదానికి గురియైనాయి. కాని ఈ ప్రమాదం ఎట్లా కల్గింది మాత్రం తెలియలేదు.

అందుచేత అచ్చట గస్తీదళాల బందోబస్తు ఎక్కువ చేయబడింది. వారికి పిస్తోళ్లుకూడా ఇవ్వబడినాయి. ఇంతకు పూర్వం వారిదగ్గర ఇవి వుండేవికావు.

బ్రిటనులో కవులదురవస్థ

లండన్, జులై 14: ఇండియాలో కవులకు చాలా గౌరవం ఉన్నది. కవిత్వం మంచిదయితే ఇండియాలో కవులను గౌరవిస్తారు.

ప్రస్తుతం ఇంగ్లండులో కవుల రోజులు వెళ్లిపోయినట్లేకనిపిస్తున్నాయి. ఇంగ్లండులో ఒక అజ్ఞాతకవి కవిత్వ వ్యాసంగం చేసుకోడానికై తనకు తగిన అవకాశాలు కలిగించవలసిందని ఒక ప్రకటన చేశాడు. కాని ఈ యనకు సహాయం లభించేటట్లు కనబడదు.

హారైజన్ అనే సాహిత్యపత్రికను ఈ సంవత్సరం ప్రారంభం నించీ ప్రకటించడం మానివేశారు. ఈపత్రికాధిపతి కవిప్రకటనను గురించి వ్యాఖ్యానిస్తూ కవులను అదరించేరోజులు చాలాకాలం కిందే వెళ్ళిపోయాయని అన్నారు.

ఇంగ్లండులో చిన్నపత్రికలు సామాన్యముగా ఒక కవిత్వ రచనకు 6 రూపాయలే ఇస్తాయట. సుప్రసిద్ధ కవిరచనకు 60 రూపాయలు ఇస్తే అది చాలా గొప్ప. ఇంగ్లండులో కవిత్వంవల్ల జీవించేవారు చాలాతక్కువ ఉన్నారట. వీధినాటకరచనలు అమెరికాకుపంపించిరెట్టింపు ప్రతిఫలం సంపాదిస్తున్నారట.

యీ క్రొత్త టేబుల్ వాడు చన్నా మన్నా లోపలి వాటిలో మార్పు లేదు.

ఆర్థికముగా స్వయంకృషిమీదనే ఎత్తువ ఆధారపడియుండుటకు యీ సంవత్సరపు నిశ్చయములలో గోద్రెజ్ వారి ప్రఖ్యాతిగాంచిన వస్తుమండలిలో ప్రకాశించుచున్నది. గోద్రెజ్‌వారి వస్తుశ్రేష్ఠతకు పూర్వ సాంప్రదాయపు ప్రఖ్యాతితోను, అనుభవముతోను యీ క్రొత్త సుగంధ ద్రవ్యములు తయారైనవి.

ప్రత్యేకముగా ఎన్నబడిన టానిక్ వెజిటబుల్ నూనెలతోనే తయారై చర్మమునకు, కేశములకు సహజముగా అందమునిచ్చు యీ తల మానెను ప్రతిరోజు పెంట్రుకలలో కొన్ని చక్కలుపేసి రుద్దినచో ఆరోగ్యవంతముగా ప్రకాశించు కేశములను విరివిగా వృద్ధి చేయును. ఇందులో యిమిడియున్న సుగంధము మీ దుస్తులలోని ఆకర్షణమును, శ్రేష్ఠ ఆడంబరమును పెంపొందింపజేయును. నేడే దీనిని వాడిచూడుడు. దిగుమతియగుచున్న తదితర అన్నినూనెలలో ఇదిచవుక.

మీ కుటుంబమున కంతటికి ఆరోగ్యవంతమైన శిరస్సు మరియు చక్కని కేశములు.

Godrej గోద్రెజ్ వెజిటబుల్ హెయిర్ టానిక్

గోద్రెజ్‌వారి యితర వస్తువిశేషములు

టాయిలెట్ సబ్బులు • క్షౌర సబ్బులు
సోపెటాల్స్ • గుడ్డల సబ్బు
ఓ-డి-కోలన్

100% పరిశుద్ధమైన వెజిటబుల్ నూనెలకు గ్యారంటీ చేయబడినది.



గోద్రెజ్ సోప్పు లిమిటెడ్ – సేల్సుశాఖ: బొంబాయి: పోస్టు జేకబ్ సర్కిల్. మద్రాసు: 184. బ్రాంచ్: హైదరాబాద్: 1239 ఆలిజ్ రోడ్డు.

వెజిటబుల్ నూనెల సబ్బులు తయారుచేయుటలో మార్గదర్శకులు.

ప్రకటన

నర్సాపురంలో (పశ్చిమ గోదావరిజిల్లా) మా ఆంధ్ర దైనిక పచిత్రవార, భారతి మాసపత్రికలను విక్రయించుటకు శ్రీ P.S. ప్రకాశరావుగారిస్థానే శ్రీ G. బాబూరావుగారిని 17-7-50 నుండి నియమించడమైనది.

మేనేజరు.

కావలెను

దిగువ యెగ్జిక్యూటివు ఆఫీసర్ల ఉద్యోగములకు అభ్యర్థులు కావలెను.

(1) సింహాచలం ఆలయము — జీతము రు 250-5-350 లు పగదు సెక్యూరిటీ రు 4,000/-లు.

(2) విజయనగరం రాజావారి యితర ఆలయములు-జీతము రు 150-5-250 లు పగదు సెక్యూరిటీ రు 4,000/-లు.

కనీసపు విద్యార్హత బి. ఏ., గాని బి. ఎస్‌సి. గాని అయివుండవలెను. వయోపరిమితి 50 సంవత్సరములు. మద్రాసు హెచ్. ఆర్. ఇ. బోర్డువారి 1942 సం॥రపు బి. ఓ. నెం. 2001 నిబంధనలకు ఎగ్జిక్యూటివు ఆఫీసరు జీతము, సర్వీసు షరతులు లోబడియుండును. తెలుగు బాగ తెలిసి యుండుట అవసరము. దరఖాస్తులు 25-7-50 తేదీలోగా విజయనగరము ఫోర్టు, విజయనగరము రాజా సాహెబ్‌వారి దివానుకు చేరవలెను.

సంఖ్యాజ్యోతిషసారము Numerology

1/8 కాపీ గ్లేజ్. 200 పేజీలు వెల 2-12-0 ఎవరంతిట వారు సులువుగ జాతక ఫలములను తెలుసుకొను ఉత్తమ తెలుగుగ్రంథము.

మహేంద్రవాడ నారాయణమూర్తి, యూబాం. (తూర్పు గోదావరి జిల్లా)

మద్రాస్ అశోక్ థియేటరు

రోజూ 3 ఆటలు: మధ్యాహ్నము 3-0; సాయంత్రం 6-15; రాత్రి 9-30 గంటలకు.

మీ అభిమాన సినిమా జంట

అశోక్ కుమార్, సురయా

నటించిన

ఖిలారి

రు 2-8-0; రు 1-14-0 తరగతుల టిక్కెట్లకు ఉదయము 9-30 నుండి 11-30 గంటలవరకు ముందుగా రిజర్వు చేసుకొనవచ్చును.

సపత్ లోషన్

తామర, గజ్జి, ఎగ్జిమా మున్నగు చర్మవ్యాధులకు అమోఘమైనది. ప్రతి బాటిలు అమ్మబడును

SAPAT & CO.,
113, Cavel St. (98)
BOMBAY 2.

మోడరన్ రహట్టు



60, 70 అడుగులు లోతునుండి నీరుతోడగల సువాయాస యంత్రము.

తోడే అప్పారావు ఇంజనీరింగువర్క్సు, పోస్టు బాక్సు నెం. 8. కాకినాడ.



400,744 మంది కొరియాదీకులకు ఆశ్రయ మివ్వటానికి అమెరికా నిర్ణయించింది. ఆ శాసనంమీద అధ్యక్షుడు ట్రూమన్ చేవ్రాలు చేస్తున్నారు.

జర్మన్ ఖైదీల విషయంలో రష్యా అసంబద్ధ ప్రకటనలు

బ్రిటిష్ ప్రభుత్వ అధిక్షేపణ

లండన్, జూలై 14: రష్యాలో బంధింపబడిన జర్మనీ ఖైదీల విషయంలో రష్యా అసంబద్ధ ప్రకటనలు చేస్తున్నదనీ, ఇవి వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయనీ బ్రిటను ఈవేళ రష్యాకు తన అధిక్షేపణ తెలియజేసింది.

బ్రిటను రష్యాకు పంపించిన లేఖలో రష్యా మానవాదత్వాలన్నిటినీ మంటగలిపి వేస్తున్నదనీ, ఈమధ్యన పడుమటి జర్మనీలో జరిపిన జనాభా పరిగణను బట్టి ఇంకా వేలకొలది జర్మనులు రష్యాలోనే ఉన్నారనీ, వీరిని రష్యా ఇంకా విడుదల చెయ్యలేదనీ, వీరు ఇంకా నిర్బంధంలో మగ్గుతున్నారనీ ఉన్నది.

ఫ్రాన్సు అమెరికా ప్రభుత్వాలు రెండు కూడా రష్యాకు ఇలాంటి అధిక్షేపణ పంపించగలదని తెలుస్తున్నది.

ఈమధ్యన రష్యా ఒక ప్రకటన చేస్తూ దానిలో రష్యాలోని జర్మనీ ఖైదీల నందరినీ విడుదల చెయ్యడం జరిగిందని అన్నది. దీనిపై గత మేలో లండన్‌లో సమావేశమయిన అమెరికా ఇంగ్లండు ఫ్రాన్సు ప్రభుత్వాల విదేశాంగ మంత్రులు తమ ఆందోళన తెలియజేస్తూ ఒక ప్రత్యేక ప్రకటన చేశారు.

చైనాప్రభుత్వం దృఢంగా ఉన్నది

షాంఘేరాయబారి ప్రకటన

కలకత్తా, జూలై 14: షాంఘేలో రాయబారిగా ఉండి ఉద్యోగాన్నించి విరమిస్తున్న రాబర్ట్ విలియమ్ అర్కిహార్ట్ ఈవేళ ఇక్కడ ప్రసంగిస్తూ చైనాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం చాలాదృఢంగా ఉన్నదనీ చైనాలో ప్రజాక్షేమము, భద్రత చాలా బాగా ఉన్నాయనీ చెప్పారు. ఈయన హాంకాంగు నుంచి లండను వెడుతూ ఇక్కడ దిగారు. వీరు చైనా విషయాలు ఇంకా ప్రసంగిస్తూ వస్తువుల ఖరీదులు మొదలైనవి చైనాలోఖచ్చితంగా అమలులో పెడుతున్నారనీ, పెట్టుబడుదారులమీద బాగా పన్నులు పడుతున్నాయనీ, పెట్టుబడిదారీ విధానాన్ని నిలుచున్నపాటుగా అంతం చెయ్యకపోయినా క్రమంగా అంతం చెయ్యడమే చైనాప్రభుత్వ విధానమనీ అన్నారు.

ఫార్మోజాలోనిఅమెరికన్ సేనలసంఖ్య

బ్రిటిష్ కార్మికపక్ష శాసనసభ్యుల తీర్మానం

లండన్, జూలై 14: ఫార్మోజానుండి అమెరికన్ సైన్యాలను ఉపసంహరింపజేసి, భద్రతామండలిలో కమ్యూనిస్టు చైనాకు ప్రవేశ మిప్పించవలసిందిగా కోరుతూ 23 గురు కార్మికపక్ష శాసనసభ్యులు ఈ వేళ ఒక తీర్మానం దాఖలు చేశారు. వారా తీర్మానంలో కోరిన మిగతా అంశాలిని:—

1. కొరియాలో సంఘర్షణ రంగాన్ని పరిమితం జేయటానికి బ్రిటన్ ప్రయత్నించాలి.

2. సంఘర్షణను విరమింపజేసి, ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన మధ్యస్థత్వం జరిపించాలి.

3. ఇండియాను అగ్రరాజ్యాలను సమావేశపరచి, ట్రిగ్వీలీ శాంతి ప్రతిపాదనలపై సంప్రతింపులు జరపాలి. లేకపోతే సమితిని బలపరచి ప్రచ్ఛన్నయుద్ధాన్ని విరమింపజేయటానికి ఇంతకన్న మంచియార్గం ఇంకోటి ఏదన్నా ఉంటే దానినైనా అనుసరించాలి.

కార్మికపక్ష కార్యవర్గం పభ్యులైన టామ్ డ్రిబెర్గ్, జోసెఫ్‌లెన్స్ కూడా ఈతీర్మానంపై సంతకాలు చేశారు.

సెవులోవెళ్లే సైనికులకు రేషన్ పదార్థాలు

జిల్లాకలెక్టరులకు మదరాసు ప్రభుత్వ ఉత్తరువు

చెన్నపట్నం, జూలై 15: సెలవుమీద వెళ్లే సైనికులు వారికుటుంబాలు యితర ఊళ్లలో లేమను పదార్థాలు బడియుట కష్టమగుచున్నదని ఇండియా ప్రభుత్వానికి వారూ విన్నవించుకొన్నారు. కేంద్రప్రభుత్వము అంగతిని మదరాసు ప్రభుత్వమునకు తెలియజేయగా సైనికులకు కావలసిన ఆహారసప్లయిలు సక్రమముగా అందజేయుట అత్యావశ్యకమైన విషయముగావున జిల్లా కలెక్టరులు శాసనబద్ధమైన లేమను ప్రాంతాలలోను లేమను లేనట్టి ప్రాంతాలలోను అటి సైనికుల కవసరమైన లేమను పదార్థములు ఎట్టి యిబ్బందిలేకుండా దొరుకునట్లు ఏర్పాటుచేయవలెనని మదరాసు ప్రభుత్వం జిల్లాధికారులకు ఉత్తరువు చేసియున్నది.

హార్బరు నుండి సరకు రవానాకు వాగన్లు

మదరాసు, జూలై 15: గత ఆరు నెలల్లో యిచ్చిన వాగనుల కన్న రెండింతలు రైల్వే వాగనులు మదరాసు హార్బరులో పేరుకొనియున్న సరకు రవానాకు యికముందు ఒప్పగుటకు, నిన్న పోర్టు ట్రస్టు ఆఫీసులో జరిగిన ఉన్నతోద్యోగుల సభయందు నిర్ణయించబడెను. రైల్వేబోర్డు సభ్యుడు ఎస్. ఎస్. వశిష్ఠు గారు సభకు అధ్యక్షత వహించిరి. పోర్టు ట్రస్టు అధ్యక్షులు ఎం. ఎస్. వెంకట్రామన్, ఎం. ఎస్. ఎం. రైల్వే జనరలు మెనేజరు కీడు గారు, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు ఎస్, ఆర్. శర్మగారు, టి. ఎ. జోసెఫ్ (ఎస్. ఐ. ఆర్.) శేషవన్నాయగు, డిప్టి రీజియనలు ఫుడు కమిషనరు చర్చలలో పాల్గొనిరి. ఆహార ధాన్యాలు, ఎరువులు యిదివరకు కన్న చాల ఎక్కువగ హార్బరులో దిగినందున వాటిని త్వరగ జిల్లాలకు సంపుటకు వాగనులు చాలకుండెను. ఇప్పటికి 300 వ్యాగనులకు సరిపడు సరకు ఉన్నది. ఇది పరిహేను రోజుల లోగా పంపి వేయుటకు ఏర్పాటు చేసిరి.

వశిష్ఠు గారు సాయంకాలం సివిలు సప్లయిసు జాయింటు కార్యదర్శి సుబ్బారావు గారితో గోదావరి జిల్లానుండి బియ్యం దిగుమతికి వాగనుల గూర్చి గూడ చర్చించిరి.

దొంగతనాలు

సాహుకారుపేటలో రాంజీ గులాబ్జి అనువాడు రూ. 1800 ఇంసూరుకవగును ప్లవరు బజారు పోస్టాఫీసులో దాఖలు చేయుటకు రాగా యిద్దగు చేరి, అతనిచిల్లర క్రిందపడిందనిచెప్పిరి. వంగితీసుకొను చుండగా కవరు తీసుకొని పారిపోయిరి, ఒక పోలీసుజమాను వెంబడించి రామస్వామి (తిరుచునాపల్లి) అనువానిని కవరుతో పట్టుకొనెను. రెండవవాడు పారిపోయెను.

పార్కు టవునులో ఒకడు రూ. 2000 లు జేబులో ఉంచుకొని పోతుండగా, వేరొకడు వచ్చి వేడి మొగానవొట్టి, కడుపుకొనుచుండగా ఆ చొక్కాలో డబ్బుతీసుక పారిపోయెను.

ప్రభుత్వానికి బస్సుల రాబడి

మదరాసు ప్రభుత్వం వారికి గత వారంలో బస్సు రవానా సర్వీసునందు సుమారు రూ. 2 లక్షలు వసూలయింది. ఒకే రోజున రూ. 30000 వచ్చింది.

50 డీలక్సు బస్సులను క్రొత్తగా నగరంలో నిడిపిస్తారన్న వదంతి నిరాధారమని అధికారి లేఖ్యా తెలియుచున్నది.

రెండుసంవత్సరాలలో సోషలిస్టు లక్ష్యసాధన

డా॥ లోహియా ప్రకటన

పూనా, జులై 14: భారతదేశమునకు, ప్రపంచమునకు మేలుచేయగలది ఒక్క సోషలిస్టుదృక్పథము మాత్రమే. సోషలిస్టుల లక్ష్యము రెండు సంవత్సరములలో నెరవేరవలెను. నెరవేరని యెడల సోషలిజమే అపజయముగాంచి, కమ్యూనిజము లేక పెట్టుబడిదారీ విధానము విజృంభించును. సోషలిస్టుల లక్ష్యములు నెరవేరని యెడల భారతదేశములో పెట్టుబడిదారీ విధానము స్థిరపడును. అని సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహరలోహియా గారు నేడిచ్చట ప్రకటించిరి.

రెండు సంవత్సరములు హద్దు పెట్టినందుకు డా॥ లోహియా గారు రెండు కారణములు చెప్పిరి. ఒకటి దేశ ప్రజలు ఆకలితో నలమటించుచుండిరని. రెండు సంవత్సరములలోగా ప్రపంచ మహాసంగ్రామము రావచ్చునని ఆయన చెప్పెను. ఇప్పుడు కొరియాలో ప్రారంభమైన యుద్ధమువెంటనే ప్రపంచ యుద్ధము గామారు అవకాశము లేకపోయినను యుద్ధబీజములు కొరియాలో నాటబడినవి. ఒకటి రెండు సంవత్సరములలో ప్రపంచ యుద్ధము రావచ్చునని ఆయన చెప్పెను. ప్రపంచ యుద్ధము వచ్చినయెడల ఆహారసామాలు భారతదేశమునకు రాపలంపెడుగనుక ప్రజలు అన్నము లేక అవస్థ పడెదరనిరి. ప్రపంచయుద్ధమునకును ఆకలిబాధకును సన్నిహిత సంబంధమున్నదనిరి.

దేశము విషమస్థితి నెదుర్కొను చుండె దేశముయొక్క రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో సంపూర్ణమగు మార్పు తీసికొని వచ్చుటకు ప్రయత్నములు జరుగకుండెనని, ఆయన చెప్పెను. ఇట్టి పరిస్థితులలో స్వ వ సాయములో నూ, పరిశ్రమలలోను, ఆస్తిసంబంధములలోను ప్రస్తుతమేర్పాట్లను సంపూర్ణముగా మార్చి ఏకకుటుంబము క్రిందనున్న ఆస్తిప్పతిక్కిన ఆస్తి నంతటిని ప్రభుత్వ స్వామ్యము క్రిందికి తీసికొని వచ్చుటకు తిరుగుబాటు అవసరమైనది. అని ఆయన చెప్పెను. ఈపనిని ప్రభుత్వముచేయగోరని యెడల ప్రజలు, రాజకీయ పక్షములు యిట్టి మార్పుతీసికొని రావలెననిరి. ఈవిప్లవము శాంతియుతమైనదిగా నుండవలెననిరి. దౌర్జన్యముతో ప్రభుత్వమును మార్చు హక్కుయే మైనారిటీకిని లేదను అభిప్రాయమునకు తనకట్టుబడి యుండెనని, ఐనప్పటికి దేశమును దేశస్వరూపమును తమ అభిప్రాయముల ననుసరించి మార్చుటకు కష్టములు అనుభవించు హక్కు మైనారిటీలకు కలదని, దేశములో సర్వతోముఖమైన మార్పు తీసికొనివచ్చుటకు సోషలిస్టులు కష్టముల ననుభవింపవలసియుండునని ఆయన చెప్పెను. ఇట్టి కష్టముల ననుభవించినప్పుడే భారతదేశములో సోషలిజమునకు గొప్ప దశ కలుగుననిరి. ఇప్పుడు ప్రపంచములో సోషలిజము దుర్బలముగాను, పెట్టుబడిదారీ విధానము, కమ్యూనిజము బలపరిమైనవిగాను వున్నవని ఆయన చెప్పుచు ప్రపంచమునకు, భారతదేశమునకు మేలుచేయగలిగినది ఒక్క సోషలిస్టు దృక్పథమే ననిరి. రెండు సంవత్సరములలో సోషలిస్టుల ఆశయములు ఫలప్రదము కానియెడల కమ్యూనిజము, పెట్టుబడిదారీ విధానములతో జరుగుచున్న సంఘర్షణలో సోషలిజము చేయి క్రిందై, పెట్టుబడిదారీ విధానము లేక కమ్యూనిజము ప్రబలుననిరి.

ప్రజాసత్తాక రాజ్యములలో ఎన్నికల మూలమున దేశ వ్యవస్థను మార్చ వీలుగుచుండగా భారతదేశములో నిది సాధ్యముకాదని లోహియాగారనిరి. భారతదేశము ప్రస్తుత సమయమున ఒక్కని చెప్పచేతలలో నున్నదని, మనకు మానసిక దౌర్బల్యము పెండెనని, మనము గొర్రెలవంటివారమని డా॥ లోహియా గారనిరి.

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యత్వం

లోహియా నిరాకరణ

పూనా, జూలై 15: డాక్టరు రామమనోహర లోహియా ఈ వేళ ఇక్కడఒక ప్రకటన చేసూ సోషలిస్టుపార్టిజాతీయకార్యనిర్వాహక వర్గంలో అధికార నిర్వహణపదవి ఏదీ స్వీకరించ దలచుకోలేదని చెప్పారు.

మద్రాసులో జరిగిన సోషలిస్టుపార్టి వార్షికసమావేశంలో డాక్టరు రామమనోహర లోహియాను కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొన్నారు. అయితే మదరాసు సభకు డాక్టరు లోహియా హాజరుకాలేదు.

ఈ విషయంలో డాక్టర్ లోహియా ఇంకాఇల్లాగఅన్నారు. నాప్రకటనలు కొన్ని నా సహచరులకు ఇబ్బందికలిగించాయి. ఇప్పుడు సోషలిస్టుపార్టీలో కక్షలెక్కువయ్యాయి. నా అభిప్రాయాలు చర్చలు నేను వదులుకోదలచుకోలేదు. అందుచేత నే నేసూకార్యనిర్వాహక బాధ్యత వహించదలచుకోలేదు. ఈ విధంగా ప్రవర్తించడంవల్ల పార్టిప్రతిష్ఠ కాపాడగలనని నమ్ముకగాఉన్నది.

అయితే అవసరం వచ్చినప్పుడు పార్టీ నాయకులు నన్నే పనికైనా వినియోగించవచ్చును. నేనీవిషయంలో ఆచార్య నరేంద్రదేవ్, అశోక్ మెహతాలకైప్రత్యేకంగా హామీఇవ్వవలసిన అవసరం లేదని భావిస్తున్నాను.

శ్రీమతి అసఫాలీ

లండన్, జూలై 14: ఇండియాలోని ఫ్రెంచి భూభాగాలను ఇండియాలోనే లీనమై పోనివ్వాలని ఫ్రెంచి సోషలిస్టుపార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారనీ, ఫ్రెంచిప్రభుత్వంలో సోషలిస్టులు ఇప్పుడు పాల్గొంటున్నారు గనుక తమవైపుకు ప్రభుత్వాన్ని తిప్పుకోటానికి వారిక గట్టి ప్రయత్నం చేయగలరనీ, అరుణ అసఫాలీ ఈ వేళ ఇక్కడ యు. పి. ఐ. విలేఖరితో ప్రసంగిస్తూ చెప్పింది.

సోషలిస్టుపార్టీకి తనకూ ఉన్న సంబంధం గురించి ప్రస్తావిస్తూ జయప్రకాశ్ నారాయణ్ గారు తనగురించి మహాసభలో చెప్పిన మాటలు తాను చదివాననీ, ఈవిషయం గురించి బహిరంగంగా వాదోపవాదాలకు దిగటం తనకు ఇష్టంకాదనీ, ఒక వ్యక్తి రాజీనామావల్ల సంఘము సంస్థ పాడైపోతుందనే భయం అక్కరలేదని జయప్రకాశ్ గారు చెప్పిన మాటలతో తాను ఏకీభవిస్తున్నానీ అన్నది.

అరుణ అసఫాలీగారు ఇక్కడికి డిసెంబర్‌లో వచ్చింది. త్వరలో తూర్పుయూరప్ రాజ్యాలలో పర్యటనకు బయలుదేరాలని ఆమె కోరిక.

రాష్ట్రంలో వివిధరకాల కవుళ్లు: రైతులకు జిరాయితీ హక్కుల సమస్య

భూసంస్కరణల సంఘ పరిశీలన: తిరిగి 26-వ తేదీన సమావేశం

మదరాసు, జులై 15: నాలుగు రోజులనుండి జరుగుతున్న భూమి సంస్కరణల సంఘ సమావేశము నేటితో ముగిసెను. మరల 26 వ తేదీన సమావేశ మయ్యెదరు.

ఈ నాలుగు రోజుల సమావేశములో సంఘము వారు భూస్వామికవులు విధానము వ్యవసాయము చేయని పట్టాదార్లస్థాయి, భూమి కవులుకు ఇచ్చుటను నిరుత్సాహపరచుట గురించి చర్చించిరి. కమిటీవారు రాష్ట్రములో ప్రచారములో యున్న కవుళ్ల రకములు గురించి కవులు, కూలీల చేతి వ్యవసాయము చేయించుటకు గలతేడా గురించి కూడ పరిశీలించిరి.

రైతులకు జిరాయితీ హక్కు ఇవ్వవలెనా లేదా బొంబాయి కౌలు చట్టము, వ్యవసాయ భూముల చట్టములలో వలె రక్షితి కౌలు దార్లను సృష్టించుట అవసరమా అనే విషయము గురించి కూడ ఆలోచించిరి.

సంఘము వారు ఈ విషయములు గురించి సాధారణ చర్చ చేసిరని వ్యక్తుల నుండి సంస్థలనుండి అభిప్రాయములు చేరిన తరువాతిగాని శిఫార్సు స్వరూపము దాల్చదనీ సంఘ కార్యదర్శి శ్రీ. యస్. ఆర్. కైవార్ నేడు విలేఖరులకు తెలిపిరి.

దత్తమండలాలలో గవర్నరు పర్యటన

మదరాసు గవర్నరు శ్రీ భావనగరు మహారాజాగారు సతీసమేతముగా యీ నెల 20 నుండి 31 వ తేదీవరకు అనంతపూరు బళ్లారి చిత్తూరు జిల్లాలందు పర్యటింతురు. వారు ఉదకమండలంనుండి బెంగ్లూరు మీదుగా జూలై 20 వ తేదీని బయలుదేరి జూలై 22 హిందూపూరు జూలై 23 అనంతపురం చేరెదరు. వారు 24 వ తేదీని బళ్లారి 25 వ తేదీని బళ్లారి, 26 వ తేదీ హోస్పేట 27 వ తేదీ సాండూరు 28 వ తేదీ మదనపల్లి, 29 వ తేదీ చిత్తూరు, 30 వ తేదీ తిరుమలై తిరుపతి వల్లి కాళహస్తి మీదుగా 31 వ తేదీని మదరాసు చేరతారు.

హిందూపూరునుండిగవర్నరుగారు లేపాక్షి గ్రామాన్ని పేటకుంటలో జనపఫాక్టరీని దర్శిస్తారు. హిందూపూరునందు గవర్నరుగారు సహకారగిడంగి స్థానిక ఆసుపత్రి ఎక్సరే మందిరములకు పునాదులు వేసి సేవామందిర్ వార్షికసభకు హాజరవుతారు. అనంతపూరులో 23 వ తేదీ ఉదయం గ్రామీణ ప్రాంతాలను దర్శించి తిరిగి వచ్చేటప్పుడు ఇంజనీరింగ్ కాలేజి చూస్తారు. మధ్యాహ్నమున సెంట్రల్ సిల్కు ఫార్మ్ స్కూలు మదరాసు టెక్నికల్ ట్రేయినింగ్ కేంద్రములకు వెళ్లెదరు.

బళ్లారిలో గవర్నరుగారు జూనియర్ సర్టిఫికేట్ స్కూలు వీరశైవకాలేజి, రాయలసీమ పాలిటెక్నిక్, బళ్లారి కేంద్ర సహకార స్టోర్సులను చూస్తారు. స్థానిక ఆసుపత్రిలో ప్రసూతివార్డు నిమిత్తం శ్రీ లక్ష్మీనారాయణ శెట్టి ఫర్నిచరుగా కట్టదలచిన సత్రము పునాది వేయుదురు. 25 వ తేదీ ఉదయమున వారు మోటారులో ఆదోనివల్లి మార్గంలో ఎమ్మిగనూరునందు సేతిగాండ్ల కాలనీ తెరుస్తారు. సాయంత్రం రాయలసీమ మిల్లు జుమ్మామసీదులను చూస్తారు. అక్కడ గుజరాతిపిల్లల పాఠశాల శంఖుస్థాపనముచేసి బళ్లారికి మరలి వచ్చెదరు. జూలై 26 వ తేదీని వారు హోస్పేటనుండి హంపి శిథిలములను తుంగభద్రప్రాజెక్టు చూచి జూలై 27 సాండూరు వెళ్తారు.

28 వ తేదీ ఋషివాలి స్కూలు ఆరోగ్యవరం దర్శిస్తారు. చిత్తూరులో హిందీ విద్యాలయము దర్శించి దుంపనూసెఫాక్టరీ ప్రారంభోత్సవము జరిపెదరు. 30 వ తేదీని తిరుమలై నల్లెదరు. మార్గంలో చంద్రగిరి మహాలు చూచెదరు. జూలై 31 వ తేదీ తిరుచానూరు కాళహస్తిమీదుగా చెన్నపురికి వస్తారు. గవర్నరు సతీగారు సంఘసేవాసంస్థలను బాలికా పాఠశాలలు ఆసుపత్రులు దర్శిస్తారు.

తెనాలిలో కాలేజీ స్థాపనకు సన్నాహాలు

పెద్ద భూస్వాముల వితరణ: త్వరలో కార్యవర్గం ఏర్పాటు

తెనాలి, జులై 14: ఈ వూళ్ళో కాలేజీ స్థాపనకై ప్రయత్నములు చురుకుగా జరుగుతున్నవి. యల్లంరాజు సూర్యనారాయణ, లక్కరాజు సుబ్బారావు పి. వి. సుబ్బారావు మొదలగు న్యాయవాదులు త్వరలో ఒక కార్యవర్గాన్ని ఏర్పరచుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ తాలూకాలోని ధనిక భూస్వాములు తుమ్మల భుజంగయ్య చౌదరిగారు కాలేజీకి ఒక లక్షరూపాయాలు యిస్తామని వాగ్దానము చేసినట్లు తెలిసింది.

ఈ వూరి చైర్మన్ నన్నపనేని వెంకటరావు, గుంటూరు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు ఆలపాటి వెంకటరామయ్యగారు గూడ తగు సహాయము చేస్తారని తెలుస్తున్నది. స్వ. వి.

ఆగస్టు 15 వరకు వన మహోత్సవానికి గడువు

చెన్నపట్నం, జూలై 15: ఇండియా ప్రభుత్వంవారు వనమహోత్సవానికి ఆగస్టు 15 వ తేదీవరకు గడువును పెంచియున్నారు. పై తేదీలోగా నాటే చెట్లన్నీ బహుమతుల పోటీకి అర్హమగును.

ఉద్యోగవార్తలు

చెన్నపట్నం, జూలై 15: కీ॥ శే॥ నిడుమోలు కనకసుందరంగారి స్థానే గుంటూరు కలెక్టరుగా డెప్టీకలెక్టరు ఏ. ఆర్. రాజరత్నంగారు తాత్కాలికంగా గుంటూరుజిల్లా కలెక్టరుగా నియమించబడిరి.

వాణిజ్యపన్నుల సెక్రటరీ జనాబ్ సుల్తాన్ మెహిద్దీన్ హుసేన్‌గార్కి ఆగస్టు 1 వ తేదీ నుంచి విదేశాలు వెళ్లుటకు మూడు నెలల 15 రోజులు సెలవొసంగబడినది. సెలవు అనంతరం వారు రిటైరయ్యెదరు.

జి. శాఖా రామారావు, డి. విశ్వనాథ రెడ్డిగారలు వ్యవసాయశాఖ ప్రాంతము డెప్టీ డైరక్టర్లుగా తాత్కాలికంగా నియమింపబడిరి.

డెప్టీ డైరెక్టరు (వ్యవసాయం) ఎం. కాంతిరాజ్ గారికి జూలై 12 నుంచి రెండు మాసాలు సెలవు పొడిగించబడినది.

బి. సంతానకృష్ణనాయుడు, ఎం. ముకుందన్, కె. సంతానంగారలు శాశ్వతంగా జిల్లా వ్యవసాయాధికారులుగా నియమింపబడిరి.

రిటైరు అయిన పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకటాచారిని జూలై 21 నుండి మరొక సంవత్సరము చీఫ్ ఇంజనీరుగ నియమించిరి.

శ్రీ సుకుమార పన్నికర్ స్థానే జె. జయరామరావు హోండిపార్టుమెంట్‌లో అడిషనల్ అసిస్టెంట్ కార్యదర్శిగా నియమించబడిరి.

ట్రాన్సు పోర్టు భవన నిర్మాణం

"బాడిగార్డు లైన్సులో ట్రాన్సు పోర్టు హౌసు" సుబ్సిడిరీస్ కార్యాలయం కొరకు రూ 6 లేక 7 లక్షల ఖర్చుతో కట్ట వలెననిలాడను కమిటీ వారి శిఫార్సును ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారు.

సినిమా ప్రదర్శనాలపై పన్ను బిల్లు

చెన్నపట్నం, జూలై 14: సినిమా ప్రదర్శనాలపై మద్రాసు ప్రభుత్వం విధించిన పన్ను శాసనం జులై 31 తేదీతో అంతమగుచున్నందున మద్రాసు ప్రభుత్వం వారు దానిని మరి కొంతకాలం అమలుజరుపుటకు అవసరమైతే ఆర్డినెన్సు జారీచేయవచ్చును. లేనిచో ఆగస్టు శాసనసభ సమావేశం లో పనుకకు వర్తింపచేయుచూ ఒక అత్యవసర బిల్లును ప్రవేశపెట్టవచ్చును.

శ్రీ గోపాలరెడ్డిగారి పర్యటన

ఆర్థికమంత్రి బెజవాడ గోపాల రెడ్డి గారు 18 తేమద్రాసులో బయలుదేరి 19 కి తెనాలి వెళ్లెదరు. అటనుండి గుంటూరు వెళ్ళెదరు. 20 తే బెజవాడమీదుగా మద్రాసు రాత్రికి చేరెదరు.

పత్రిక ధరావతు

"అరుణ" అను కన్నడ వారపత్రిక (మైసూరు) మదరాసు ప్రభుత్వం వారు రూ 1000/- ధరావతు కోరిరి. అది అక్రమమని, తనవృత్తి స్వాతంత్ర్యాన్ని అరికట్టునని, సదరు ఉత్తరువు రద్దుచేయగోరుచు, కేసువిచారించువరకు ధరావతు కట్టనవసరంలేకుండా ఉత్తరువు చేయమని మదరాసు హైకోర్టులో దావాచేయగా, ప్రధాన న్యాయమూర్తిగారు, న్యా॥ సోమసుందరంగార్లు తాత్కాలిక ఉత్తరువు జారీచేసి, వాల్గు వారాలవరకు కేసువాయిదా వేసి, సంజాయిషీకై ప్రభుత్వంవారికి నోటీసు యిచ్చిరి.

కలెక్టరు మరణానికి గుంటూరు పౌరుల సంతాపం

జిల్లా కోర్టులో కనకసుందరంగారి సేవా ప్రశంస

గుంటూరు, జులై 14: ఈ జిల్లా కలెక్టరు గావుండి నిన్న సాయంకాలం మరణించిన నిడుమోలు కనకసుందరంగారి పట్ల గౌరవసూచకంగానూ, వారి మరణంపట్ల సంతాపసూచకంగానూ నేడు ఈ పట్టణంలో దుకాణములు, విద్యాలయాలు, వ్యాపారసంస్థలూ అన్నీ మూసివేశారు. పురపాలక సంఘంవారు యీ ఉదయం ప్రత్యేక సమావేశం జరిపి, సంతాప సూచకంగా సమావేశము వాయిదా వేశారు. పురపాలక సంఘ ఆఫీసు, ప్రాథమిక విద్యాలయాలన్నీ మూసివేయటానికి తీర్మానించారు. జిల్లాకోర్టులో కనకసుందరంగారి సేవా ప్రశంసజరిగాక, వారి మృతికి సంతాప సూచకంగా మధ్యాహ్నం విశ్రాంతి సమయం వరకు కార్యక్రమమునిలిపి వేశారు. జోత్స్న సమితివారు ప్రత్యేక సమావేశం జరిపి సంతాప తీర్మానంచేశారు. ప్రభుత్వ భవనములపై జాతీయజెండా విచారసూచకంగా సగం క్రిందికి దింపారు.

నేటి ఉదయంనుంచీ జిల్లాలోని వివిధ ఉద్యోగస్థులు, పురప్రముఖులు, విద్యార్థులు అనేకులు తండోపతండాలుగా కలెక్టరుగారింటికిపోయి, వారి భౌతికశేషాన్ని కడసారి చూశారు. ముఖ్యులు వారి అన్నగారిని పరామర్శించారు. గుంటూరు సుబ్రహ్మణ్యం, తాడేపల్లి శంకరశాస్త్రి, అక్కనపర్తి కడప లక్ష్మీనారాయణ, మంత్రి ప్రగడ పాంబళివరావు, వినపాముల సీతారామయ్య, ఉప్పుటూరి వెంకట పున్నయ్య, నల్లూరి రాజయ్య, అబ్దుల్ సలాం, పేడూరి నాగేశ్వరరావు ప్రభృతులు, గుంటూరు, తెనాలి, నర్సరావుపేట, ఆర్. డి. ఓలు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, జిల్లాజడ్జి, జిల్లా విద్యాధికారి, విద్యాశాఖ డివిజనల్ యిన్‌స్పెక్టరు, ఇంపీరియల్ బ్యాంకు ఏజంటు మొదలగు అధికారులు వచ్చి వారి గౌరవము వెలిబుచ్చారు.

తరువాత వినపాముల సీతారామయ్యగారి స్థలంలో దహనక్రియలు ప్రారంభిమయేముందు పురజనుల తరపున పురపాలక సంఘాధ్యక్షుడు వెంకటపున్నయ్యగారు కలెక్టరుగారి నిరాడంబర జీవితమును, వారి విజ్ఞానవిశేషమును, నిష్కళంకమైన ప్రవర్తనగురించి ప్రశంసించారు. గుంటూరుజిల్లా కాంగ్రెసుతరపున చావలి సూర్యనారాయణగారు, కనకసుందరంగారి జ్ఞాపకచిహ్నంగా ఏదైనా కృషిచేయమని అధికారులకు, పౌరులకు విజ్ఞప్తిచేశారు.

కనకసుందరంగారు ఈ జిల్లా కలెక్టరుగా 1949 డిసెంబరులో ఛార్జి తీసుకున్నారు. చాల తెలివికలవారనీ, సమర్థుడైన పాలకుడనీ, నిష్కళంకమయిన జీవితము గడుపువారనీ పేరుపొందారు.

వీరు గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలోని రాజోలు గ్రామంలో జనన మొందారు. విద్యాభ్యాసం బందరులో జరిగింది. అచ్చట బి. ఎ. డిగ్రీపొంది యం. ఎ. చదువుకు మద్రాసు వెళ్లారు. కలెక్టరుగా వచ్చుటకు ముందు మద్రాసులో ఖాదీ ఆఫీసరుగా పని చేశారు.

చాలకాలమునుండి జలోదరపు జబ్